ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 95 పేజీలు: 10+4 వెల: 8.00



కాంగో శరణార్థి శిబిరంపై బాంబుదాడి, 12 మంది మృతి 3లో

ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేత 7లో




## అమిత్‌షా రాక నేడే

# నిజామాబాద్, కాగజ్‌నగర్‌లో ప్రచారం

**హైదరాబాద్,మే 4 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం రాష్ట్రానికి వస్తున్నారు. బిజెపి ఆదిలాబాద్ లోకసభ అభ్యర్థి గోడం నగేశ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటలకు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సిర్పూర్‌కాగజ్‌నగర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభల్లో ముఖ్యఅతిథిగా ప్రాల్గొని ప్రసంగించనున్నారు. అనంతరం నిజామాబాద్ లోక్‌సభ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు మద్దతుగా మధ్యాహ్నం నిజామాబాద్ పరిధిలోని జరగనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. అనంతరం మల్కాజిరిగి లోకసభ అభ్యర్థి ఈటల రాజేందర్ మద్దతుగా సాయంత్రం >>2



## నేడు రాహుల్ రాక

# గద్వాల, నిర్మల్‌లో ప్రచారం

**హైదరాబాద్, మే4,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు వారంరోజులు మాత్రమే గడువు వుండటంతో కాంగ్రెస్ నేతల ప్రచార వేగం పెంచడానికి అగ్రనేత రాహల్‌గాంధీ ఆదివారం తెలంగాణకు వచ్చి గద్వాల, నిర్మల్ బహిరంగసభల్లో పాల్గొనబోతున్నారు. నిర్మల్ పట్టణం క్రషర్ గ్రౌండ్‌లో ఉదయం 11గంటలకు జరిగే సభకు ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించడానికి రాష్ట్ర పంచాయతీ రాజ్‌గ్రామీణభివృద్ధి మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ అలియాస్ సీతక్క తన భుజస్కందాలపై ఎత్తుకొని ప్రత్యక్ష పర్యవేక్షణ >>2



శనివారం కొత్తగూడెం బహిరంగసభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

# 9 లోగా 'రైతు బంధు'

- పంద్రాగస్టులోగా రుణమాఫీ కచ్చితం
- బిఆర్ఎస్ కాకులను కాంగ్రెస్‌లోకి రానివ్వం
- ఖమ్మం ప్రజలు చైతన్యంతో తీర్పు ఇస్తారు
- మోడీ తెలంగాణకిచ్చింది గాడిదగుడ్డు మాత్రమే
- కొత్తగూడెం బహిరంగ సభలో సిఎం రేవంత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 4 - ప్రభాతవార్త:** మేం ఇచ్చిన మాటను తప్పబోమని, శ్రీ సీతారాములవారి సాక్షిగా ఈ నెల 9వ తేదీన మిగిలిన రైతులందరికీ రైతుభరోసాను అందజేస్తామని తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో మోడీ... రాష్ట్రంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో ప్రజలను నట్టేటముంచారని, అందిన కాడికి దోచుకొని ఈసారి ఎన్నికల్లో ఓట్లు అడగటానికి ఎలా వస్తారని, ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే కర్రకాల్చి వాత పెట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో 2014, 2018, 2023 ఎన్నికలను నిశితంగా పరిశీలిస్తే ఈ ప్రాంత ప్రజలు ఎంత చైతన్యవంతులో, విలక్షణమైన తీర్పు ఇస్తారో అది స్పష్టమైందన్నారు. అందరికంటే ముందే ఈ నియోజకవర్గ ప్రజలు గుర్తించి ఓట్ల ద్వారా మంచి తీర్పు ఇస్తున్నారన్నారు. నయవంచన,నక్కజిత్తుల మాటలకు ఈ జిల్లా ప్రజలు లొంగలేదని, కెసిఆర్ కుట్రలను పసిగట్టి ఆయన దుర్మార్గాన్ని పాతిపెట్టింది ఖమ్మం జిల్లాయే అన్నారు.

మీ చైతన్యం, మీ పోరాటం, మీ పట్టుదల తెలంగాణ ప్రాంతానికి ఆదర్శం అన్నారు. దేశ రాజకీయాలకు దిక్సూచి ఖమ్మం జిల్లా. 2014 నుంచి 2023 వరకు తొమ్మిదిన్నర సంవత్సరాలు రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వచ్చినప్పుడు, జిఎస్‌టి బిల్లు చేసినప్పుడు, ప్రతీ సందర్భంలో ఇక్కడ కారు గుర్తుపై ఓట్లు వేయించి ఢిల్లీలో కమలం గుర్తుకు తాకట్టు పెట్టిన చరిత్ర కెసిఆర్‌దే. తెలంగాణలో గూడు పుఠాణి జరుగుతోందని, బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు >>2



శనివారం కొత్తగూడెం బహిరంగసభకు భారీగా హాజరైన జనసందోహం



# ప్రచారానికి 'వడ'దెబ్బ

## ఉదయం, సాయంత్రం పర్యటనలకే నేతలు పరిమితం!

## సభలకు ప్రజలు తగ్గడంతో రోడ్‌షోలు జరుపుతున్న వైనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే4:** తెలంగాణలో ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలు పాల్గొనే సభలకు ప్రజలను తీసుకురావడం ఇప్పుడు చాలా పార్టీలకు కష్టమైపోయింది. దీంతో అనేక సభలను,రోడ్ షోలను తగ్గించుకుంటున్నారు. పొద్దున, సాయంత్రం పూట ప్రచారాలకే మొగ్గ చూపుతున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా వారం రోజుల సమయమే ఉంది. ఎండలు ఇటు తెలంగాణలోనూ, అటు ఎపిలోనూ రాజకీయ పార్టీల ప్రచారానికి పెద్ద అడ్డంకిగా తయారయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోనైతే అత్యధిక ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెల్సియస్ కూడా దాటుతోంది. వడ దెబ్బకు ఇరు రాష్ట్రాలలో అనేక మంది చనిపోయారు.వచ్చే వారం కూడా ఎండలు మరింత తీవ్రం కానున్నాయి. మధ్నాహ్నం 11 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు ప్రజలు బయట తిరగొద్దని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 9 తర్వాత నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితమవుతున్నారు.

నంద్యాల జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రత 47.7 డిగ్రీల సెల్సియస్ దాటింది. వడ దెబ్బతో వివిధ జిల్లాల్లో ముగ్గురు వృద్ధులు మృతి చెందారు. 63 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 208 మండలాల్లో వడగాలలు వీచాయి. అనంతపురం, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, ఎన్టీఆర్,పల్నాడు, పార్వతీపురం, మన్యం, నెల్లూరు, తిరుపతి, విజయనగరం,వెఎస్సార్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఏపీలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. తెలంగాణలో వరుసగా నాలుగోరోజు గరిష్ట ఉష్ణోగ్రత 46 డిగ్రీలు దాటింది. మండుటెండల వల్ల ఏర్పడిన వడ దెబ్బకు ఆరుగురు మృతి చెందారు. శుక్రవారం 10 జిల్లాల్లో 20 మండలాల్లో 46.3 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యాయి. అత్య >>2

## మహిళ కిడ్నాప్ కేసు

## దేవెగౌడ కుమారుడు

# రేవణ్ణ అరెస్టు



### అతడి కుమారుడు ప్రజ్వల్‌కు సిబిఐ లుకౌట్ నోటీసులు

**బెంగళూరు, మే 4:** సీనియర్ జనతాదళ్ ఎస్ నాయిలుకుడు, ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణను ఆయన తండ్రి మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ నివాసంలోనే సిట్ అధికారులు అరెస్టుచేసారు. ఒకమహిళను కిడ్నాప్‌చేసారన్న అభియోగా లపై రేవణ్ణను పోలీసులు అరెస్టుచేసారు. స్థానిక కోర్టులో ఆయనకు ముందస్తు బెయిల్ నిరాకరించిన తర్వాత వెంటనే అప్రమత్తం అయిన పోలీసులు వెంటనే ఆయన్ను అదుపు లోకి తీసుకున్నారు.

ఒక మహిళను ఆయన సహచరుడితో కలిసి కిడ్నాప్‌చేసారని ఆమె కుమారుడు 20 ఏళ్లయువకుడు హెచ్‌డి రాజు తెలి పారు. ఆతని తల్లితోపాటే రేవణ్ణ వ్యవసాయ క్షేత్రంలో ఇంటిపనివాడిగా పనిచేసినట్లు ఫిర్యాదులో వెల్లడించారు. గతనెల 29వ తేదీ తన ఇంటినుంచే మహిళను కిడ్నాప్‌చేసి తీసుకెళ్లారని, రేవణ్ణ బంధువు సతీష్ బాబన్న ఆమెను తీసుకెళ్లి రేవణ్ణ సహాయకుడు రాజశేఖర్‌కు కాలెనహళ్లిలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో నిర్బంధించారని ఫిర్యాదులో తేలింది. తర్వాత >>2

## 48°కి చేరువలో సూర్యతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే4:** తెలంగాణ మండిపోయింది. రాష్ట్రంలో సూర్యుడు నిప్పులు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు, వడగాలులకు జనం అల్లాడిపోయారు. శనివారం వరకు 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 4 రోజుల్లో 48 డిగ్రీలు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం 7 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత కూడా ఎక్కువవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎపి, తెలంగాణలోని పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్‌లు కొనసాగుతున్నాయి. శనివారం అత్యధికంగా జగిత్యాల జిల్లా అల్లిపూర్‌లో 46.8 డిగ్రీలు,కరీంనగర్ జిల్లా వీణవంకలో 46.8 డిగ్రీలు నమోదు కావడంతో ఉష్ణోగ్రతలో తెలంగాణ రాష్ట్రం రికార్డులు బద్దలుకొట్టింది. అందుకు ఏమాత్రం తీసుపోకుండా నల్లగొండ జిల్లా తెల్దేవారపల్లెలో 46.7,నారాయనప జిల్లా ఉట్కూర్‌లో 46.4, నిజామా బాద్‌జిల్లా జకోరాలో 46.4, డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యాయి.

# చర్చిద్దాం.. రండి!

## తెలంగాణకు కేంద్రం ఎంతిచ్చిందో లెక్కలు చెబుతా

## యుపిఎలో నిధులు ఎంతవచ్చాయో, ఎన్డీయేలో ఎంత వచ్చాయో వివరిస్తా

### సిఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



**హైదరాబాద్,మే 4 ప్రభాతవార్త:** తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు రావాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం సాయంత్రం బహిరంగ లేఖ రాశారు. 2014 ముందు వరకు కాంగ్రెస్ ఎన్నో పర్యాయాలు కేంద్రంలో అధికారంలో ఉందని, పిసిసి అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రిగా ఆ కాలంలో ఘనతలు, విజయాలు, సానుకూల ఫలితాలను ప్రచారం చేసుకోవచ్చు. కావాలంటే 2014 తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ పాలన వైఫల్యాలను, ప్రతికూలాంశాలను విమర్శించవచ్చు. కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా మీరు, మీమంత్రులు, మీ అభ్యర్థులు, మీ నాయకులు ప్రచారంలో అబద్ధాలతో ఆశ్రయించడం దురదృష్టకరం అని లేఖలో పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుందన్నారు.

2014-24 కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని మోడి ప్రభుత్వం ఇచ్చింది గాడిదగుడ్డ అంటూ వ్యాఖ్యానించడం తీవ్ర అభ్యంతరకం అని తప్పుపట్టారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా, నరేంద్రమోడి ప్రభుత్వంలో భాగస్వామిని అయిన కేంద్రమంత్రిగా నేను వ్యక్తిగతంగా తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మోడి ప్రభుత్వంలో గత 10 సంవత్సరాలలో తెలంగాణాకు 9లక్షల కోట్లకు పైగా నిధులను ఇచ్చిందన్నారు. కేవలం కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, జిఎస్‌టి కింద రూ.2లక్షల కోట్లు తెలంగాణాకు విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాలలో తెలంగాణలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే, మోడి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 10 సంత్సరాల కాలంలో రూ.1.09లక్షల కోట్లుకుపైగా వెచ్చింది కొత్తగా మరో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారన్నారు.

రూ.6338 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణతో రైతుల ఎరువుల కొరతను తీర్చడమే కాకుండా అనేక ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించిందన్నారు. 1600 మెగా వాట్ల ఎన్‌టిపిసి పవర్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలంగాణాకు ఎయిమ్స్ కావాలని కోరితే నాటి మన్మోహన్ ప్రభుత్వం తిరస్కరించిందన్నారు కానీ మోడి ప్రభుత్వం >>2

## మద్దతు ధరకే జొన్నపంట కొనుగోలు

### రైతులకు శుభవార్త

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే4:** జొన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో జొన్నల కొనుగోలుకు సర్కార్ సిద్ధమైంది. పైగా కొనుగోలు పరిమితిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే పెంచిన ఈ పరిమితి ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల్లోని రైతులకు మాత్రమే ఈ దఫా వర్తించనుంది. ఆదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల్లో జొన్న పండించిన రైతుల విజ్ఞప్తి మేరకు సంబంధిత జిల్లా అధికారుల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రెండు జిల్లాల్లో ఎకరాకు ఇంతకు ముందు ఉన్న 8.85 క్వింటాళ్ల పరిమితిని 12 క్వింటాళ్లకు పెంచింది. ఈ మేరకు కొనుగోలు ఏజెన్సీ మార్క్‌ఫెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ >>2

# ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడు

- నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేసిన పోలీసులు
- మరో వ్యక్తి కూడా ఉన్నట్లు వెల్లడి
- ఫోన్ ట్యాపింగ్ కేసు మరో మలుపు



**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడుగా తేల్చిన పోలీసులు ఈ మేరకు శనివారం నాడు నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు మరో ప్రైవేటు వ్యక్తి కూడా ఈ గోల్‌మాల్ వ్యవహారంలో కీలక నిందితుడుగా పోలీసులు తేల్చి ఇదే విషయాన్ని కోర్టుకు వెల్లడించారు. ప్రభాకర్ రావుతో పాటు సదరు ప్రై వేటు వ్యక్తి పరారీలో వున్నారని ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు కోర్టుకు వెల్లడించారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు మొదటి నిందితుడుగా వున్న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రభాకర్ రావు రెండవ నిందితుడుగా మారగా ఇతర నిందితులు ముగ్గురు ఆయన తరువాతి ముద్దాయిలుగా మారారు.

రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపి, పోలీసు శాఖలో పెను దుమారం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రెండు నెలల తరువాత అనూహ్య మలుపు తిరిగింది. గత మార్చి నెల మొదటి వారంలో వెలుగు చూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి నాటి డిఎస్‌పి ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్‌ను మొదటి ము ద్దాయిగా తేల్చిన పోలీసులు మొదట అతన్ని సస్పెండ్ చేయడంతో పాటు వెను వెంటనే అరెస్టు చేయడం తెలిసిందే.

అనంతరం ప్రణీత్‌రావు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నలను రెండవ, మూడవ ముద్దాయిలుగా చూపుతూ వారినికూడా అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత వీరిద్దరిని విచారించగా వెలుగు చూసిన సమాచారం >>2

## కాంగ్రెస్, బిజెపివి

# కల్లబొల్లి మాటలు

### మాజీ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్ (కంటోన్మెంట్),మే 4 ప్రభాతవార్త:** కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తునన్న బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి కంటోనె్మంట్ నియోజకవర్గం అన్నా నగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 2014లో ప్రధాని మోడీ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, బుల్లెట్ రైళ్లను ఏర్పాటు చేస్తామని,రైతు బంధు రెండింతలు చేస్తామన్నారు. అందులో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరించేందుకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ నుంచి శామీర్‌పేట్‌కు, ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి మీదుగా మేడ్చల్ వరకు స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములను ఇవ్వలేదన్నారు. కంటోనె్మంట్ ప్రజలకు 30 యేండ్లు సేవలు అందించిన దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబంలో ఒకే సంవత్సరంలో తండ్రి,చెల్లిని కోల్పోయిన నివేదితను ఈ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



శనివారం పలమూ జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని మోడీని సత్కరిస్తున్న బిజెపి నేతలు

# ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడు

>>ఆధారంగా హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును నాలుగవ నిందితుడుగా చేర్చి ఆయనను కూడా అరెస్టు చేశారు. ఇదే సమయంలో ఈ గోల్‌మాల్ వ్యవహారం అంతా నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని, ఆయన ఆదేశాల మేరకే తాము పనిచేశామని అరెస్టయిన నలుగురు నిందితులు వెల్లడించారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావును సూత్రధారిగా పేర్కొన్న పోలీసులు ఆయనను నిందితుడుగా చెబుతున్నా ఎఫ్ఐఆర్‌లో ఏ స్థానంలో వుంచాలనే దానిపై ఒక నిర్ణయానికి రాలేక పోయారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగు చూడగానే అమెరి కాకు ఉడాయించిన ప్రభాకర్ రావు కోసం పోలీసు శాఖ లుకవుట్ నోటీసులు జారీ చేసినా ఆయన ఆచూకీ తెలియరాలేదు.

ఆయనను భారత్‌కు రప్పించేందుకు మధ్యవ ర్తుల ద్వారా, కుటుంబ సభ్యుల ద్వారా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ప్రభాకర్ రావుపై రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చేందుకు పోలీసు శాఖ సమాయత్తమయ్యి ంది. అయితే ప్రభాకర్ రావుపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలంటే ఆయన అరెస్టుకు కోర్టు నుంచి వారెంట్ పొందాల్సి వుంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమ మండల పోలీసులు శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేస్తూ ఫోన్ ట్యాపింగ్ కేసులో పరారీలో వున్న ప్రభాకర్ రావును అరెస్టు చేసేందుకు వారెంట్ ఇవ్వాలని కోరారు. పోలీసుల పిటిషన్‌ను నాంపల్లి కోర్టు విచారణకు స్వీకరించింది. ఓవైపు ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు రెడీ అవుతూ ఆయన అరెస్టుకు వారెంట్ కోసం కోర్టును ఆశ్రయించిన పోలీసులు శనివారం నాడు మరో అడుగు ముందుకు వేసి, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడని కోర్టులో మెమో దాఖలు చేశారు. ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడుగా అవడంతో పాటు ఈ కేసు వెలుగు చూశాక ఎస్ఐబి హార్డ్ డిస్క్‌ల విధ్వంసం వెనుక కూడా ఆయన హస్తం వుందని పోలీసులు కోర్టుకు తెలిపారు. ప్రభాకర్ రావు చెప్పిన నంబర్లను ప్రణీత్‌రావు ట్యాపింగ్ చేసేవాడని తమ విచారణలో వెలుగు చూసిందని పోలీసులు కోర్టుకు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించేందుకు పోలీసు శాఖ భారీగానే కసరత్తు లు చేయసాగింది. అయితే అమెరికాతో భారత్‌కు నేరగాళ్ల అప్పగింత ఒప్పందం లేక పోవడంతో ఆయనను నేరుగా ఇక్కడకు రప్పించడం సులభం కాదని న్యాయ నిపు ణులు చెబుతున్నారు.

ఈ విషయంలో ఇంటర్‌పోల్ సహాయం తీసుకు నేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేయసాగింది. అయితే ఈ కేసులో ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడుగా పోలీసులు పేర్కొనడం వరకు సరిగ్గానే వున్నా ప్రైవేటు వ్యక్తి కీలక నిందితుడుగా చెప్పడం మిస్టరీగా మారింది. పోలీసులు చెబుతున్న ప్రైవేటు వ్యక్తి ఓ టి వి ఛానల్ అధిపతి లేదా ఒక పార్టీకి చెందిన ఎంఎల్‌సిగా ప్రచారం అవుతుండడం గమనార్హం.

# 9 లోగా 'రైతు బంధు'

>>చేస్తున్నారని, దానిని తిప్పికొట్టాల్సిన బాధ్యత ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల కార్యకర్తలపై ఉందన్నారు. కారు పాత సామాన్లకు తూకం కింద కిలోల కింద అమ్మాల్సిందే. మరలా కారు రావడం కష్టమని, కెసిఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నమ్మించి మోసం చేయడంలో కెసిఆర్‌ను మించినవారే లేరని దుయ్యబట్టారు. కెసిఆర్ కథ అయిపోయిందని అన్నారు. డిసెంబర్ 3న వచ్చిన ఫలితాలు సెమీ ఫైనల్స్ మాత్రమేనని, మే 13న జరిగే ఎన్నికలు ఫైనల్స్ అని, ఈ ఫైనల్స్‌లో తెలంగాణ వర్సెస్ గుజరాత్ టీమ్‌లు పోటీ పడుతున్నాయని, గుజరాత్‌ను ఓడించాలని, రాహుల్‌ని గెలిపించుకుందామని అన్నారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి భుజాలు కాయలు కాసేలా జెండాలు మోసి మీరంతా కదన రంగంలో దిగి కార్యోన్ముఖులై ముందుకు రావాలని, హస్తం గుర్తు అభ్యర్థులు లక్షలాది మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తెలంగాణకు తీవ్రంగా అన్యాయం చేసిన బిజెపి పార్టీకి ఓటు అని అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా నరేంద్రమోడీ తెలంగాణను అవమానించారని అన్నారు. తెలంగాణకు బిజెపి గాడిద గుడ్డు ఇచ్చింది... ఇవాళ్ల బిజెపికి మనం ఓటు వేద్దామా... కర్రుకాల్చి వాత పెడదామా... అని అడిగారు. 7 లక్షల కోట్ల అప్పుతో దివాళా తీసిన సంసారం. మాపై 7 లక్షల కోట్ల అప్పు వేశారు. ప్రతీ నెలా మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తున్నాం. నువ్వు చేసిన అప్పులు కడుతున్నాం. నువ్వు తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం దోచుకున్నవ్. రైతు భరోసా పథకంలో వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగిలిన రైతులకు కూడా రైతుబంధు ఇస్తాం. 69 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇవ్వాం. మిగతా 4 లక్షల మందికి ఈ నెల 8వ తేదీ లోపు ప్రతీ చివరి రైతులందరికీ రైతుభరోసా పథకానికి మిగిలిన బకాయిలను చెల్లించుకుంటామన్నారు. కెసిఆర్ పెట్టిన అప్పుల కుంపటిని దించేందుకు నానా కష్టాలు పడుతున్నాం. సోయిలేకుండా, సన్నాసి మాటలు మాట్లాడుతున్నారు కెసిఆర్. మే 9వ తేదీన అమరవీరుల స్థూపం సాక్షిగా చర్చ పెడదాం కెసిఆర్ వస్తవా... ఏ రైతుకు అయినా ఈ నెల 9వ తేదీలోపు రైతుబంధు పడకుండా బకాయి ఉంటే అమరవీరుల స్థూపం సాక్షిగా ముక్కు నేలన రాసుకోని క్షమాపణ చెప్తానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆలాంటి వ్యక్తి రాష్ట్రంలో ప్రధానప్రతిపక్ష పార్టీగా ఉండటం మన దురదృష్టకరమని అన్నారు. పంద్రాగస్టు లోపలా భద్రాచలం రాములవారి సాక్షిగా రైతులకు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఈ రాష్ట్రానికి పట్టిన బీదపీడ, శనీశ్వరరావులను సిద్దిపేటలోనే పాతిపెట్టేలా రైతు రుణమాఫీ చేసి చూపిస్తామన్నారు. దూలం లెక్క పెరిగిందని కానీ దూడకున్న బుద్ధికూడా హరీష్‌రావుకు కూడా లేదని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మాట ఇస్తున్నామన్నారు. ఆందరికీ ఆసరా పెన్షన్లు ఈ నెల 9వ తేదీలోపు ఇస్తామన్నారు. ఒక్క కేసీఆర్ ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పి ఒక్క కోసం కల్లబొల్లి మాటలు చెప్తున్న కెసిఆర్‌కు దింపుడుకల్లం సిద్ధమైందన్నారు. బిజెపి... 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఇవ్వరని అన్నారు. దుష్యంత్‌కుమార్ గౌతమ్ అనే వ్యక్తి బిజెపి ప్రధాన కార్యదర్శి జాతీయ స్థాయిలో ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజ్యాంగాన్ని మారుస్తామని ఇంటర్వ్యూలో చెప్పారని అన్నారు. మేం చెప్పింది తప్పు అయితే అందరూ పరిశీలించుకోవాలన్నారు. దళితులు, గిరిజనులు, ఎస్సీ,ఎస్టీ,బీసీలకు రిజర్వేషన్లు మార్చాలని కుట్రలు జరుగుతోందని, బిజెపిని తరిమికొట్టాలని అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయి. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్లపై పోటుగా మారుతుందన్నారు. మూడు లక్షలకుపైగా మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రేణుకా చౌదరి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# చర్చిద్దాం..రండి!

>>ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన కింద తెలంగాణాకు ఎయిమ్స్ మంజూరి చేసి నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చింద న్నారు. హార్టికల్చర్ యూనివర్సిటీ, సమ్మక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, ఎన్‌టిపిసి ఫ్లోటింగ్ సోలార్, పవర్ ప్లాంట్ తదితర కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలలో రూపుదిద్దుకుని ప్రజలకు సేవలందిస్తున్నా యన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్కు, ఖాజీపేట రైలు మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరుద్దరణ పసుపుబోర్డు వంటి కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు ఎన్నో నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే ముఖ్య మంత్రి స్థాయిలో ఉన్న మీరు తెలంగాణాకు మోడి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గాడిదగుడ్డు అని అనడం పూర్తిగా అబద్దాలను వ్యాప్తి చేయడమే ఇలా దుష్ప్రచారంచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మీ స్థాయికే కాదు, సిఎం పదవికే దిగజారుతుందన్నారు. 2014-24 కాంలో కేంద్రంలోని మోడి ప్రభుత్వం తెలంగాణాకు ఏమిచ్చిందనే అంశంపై నేను, 2004-2014 కాలంలో కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపిలోని తెలంగాణాకు ఏమిచ్చిందనే దానిపై మీరు, ఆధారాలు, అంకెలు, డేటా సహాకారంతో నిర్ధారిత వాస్తవాలతో ప్రజల ముందు అర్థవం తంగా చర్చిద్దామన్నారు. ప్రజల ముందు వాస్తవాలను ఉంచేందుకు తాను ప్రతిపాది స్తున్న ఈ అరధవంతమైన చర్చలో పాల్గొనేందుకు మీరు సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కోరారు.



శనివారం పశ్చిమబెంగాల్ నడియా జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న సిఎం మమతా బెనర్జీ

# రేవణ్ణ అరెస్టు

>> ఆమహిళను కర్ణాటక పోలీసులు సురక్షితంగా విడిపించి బెంగళూరుకు తీసుకువచ్చి ఆమె వాంగ్మూలం రికార్డుచేసారు. ఎమ్మెల్యేపై ఐపిసిలోని సెక్షన్ 364ఎ, 365 బలవంతంగా తీసుకెళ్లడం వంటి నాన్‌బెయిలబుల్ సెక్షన్లకింద కేసులునమోదు చేసారు. అరెస్టుకుముందు బెయిల్‌కుప్రయత్నించిన రేవణ్ణకు కోర్టు తిరస్కరించింది. కేవలం ఈ బాధితురాలిపైనే జరిగిందా మరెంతమంది ఉన్నారన్న అంశంపై దర్యాప్తుసాగాలని, ఇలాంటి బాధితులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నదని సీనియర్ పబ్లిక్‌ప్రాసిక్యూటర్ కోర్టులో వాదించారు. ప్రస్తుత ఎమ్మెల్యే రేవణ్ణతోపాటు ఆయనకుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణకూడా లైంగిక హింసకు పాల్పడినట్లు తీవ్రస్థాయి అభియోగాలు ఎదుర్కొంటున్నారు. లైంగిక హింసకు పాల్పడటంతోపాటు వారి అకృత్యాలన్నింటినీ విడియోతీస్తున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. ప్రజ్వల్‌రేవణ్ణవద్ద సుమారు రెండువేలకు పైగా ఇలాంటి నీలిచిత్రాల విడియోక్లిప్‌లున్నట్లు పోలీసులు గుర్తించి వాటిని కూడా స్వాధీనంచేసుకున్నారు. అలాగే ప్రజ్వల్ ఇంటికి సైతం సిట్‌బృందం వెళ్లి సమగ్ర సోదాలునిర్వహించింది. అంతేకాకుండా ప్రజ్వల్‌కోసం సిబిఐ లుక్‌ఔట్ నోటీసులు కూడా జారీచేసింది. మొదటి విడత ఎన్నికలు ముగిసిన వెంటనేప్రజ్వల్‌రేవణ్ణ దేశం వీడివెళ్లిపోయారు. అంతేకాకుండా సిట్‌ముందు హాజరయ్యేందుకు ఏడురోజులు గడువుకోరారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం ప్రజ్వల్‌రేవణ్ణ ఆచూకీ వెలికితీయాలని సిబిఐని కోరింది. అనేకమంది మహిళలను బ్లాక్‌మెయిల్‌చేసి విడియోలుతీసి బెదిరించి లైంగికంగా లొంగదీసుకున్నట్లుఆరోపణలున్నాయి. దేవెగౌడ పెద్దకుమారుడు హెచ్‌డి రేవణ్ణ కుమారుడే ప్రజ్వల్ రేవణ్ణ. ఇందుకు సంబంధించి సిఐడి కేసులుకూడా నమోదుచేసింది. కాగా రేవణ్ణ సహచరుడు రాజశేఖర్ ఫామ్‌హౌస్‌నుంచి మహిళను రక్షించడంతో ఇపుడు రాజశేఖర్‌కోసం కూడా గాలిస్తున్నారు. ప్రస్తుతం ఆతడు పరారీలో ఉన్నట్లు తేలింది.

# పంట కొనుగోలు

>> నేపథ్యంలో జొన్న రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు పంటను అమ్ముకోవద్దని, పెంచిన దిగుబడి పరిమితి,కొనుగోలు పరిమితి ప్రకారం జొన్న రైతుల వద్ద మద్దతు ధరకు తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు సర్కార్ విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కు రూ,3180 చెల్లించి జొన్న పంటను రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తోంది. అయితే గత ఐదు సంవత్సరాల దిగుబడి ఆధారంగా ఎకరానికి 8.85 క్వింటాళ్ల పరిమితిని విధించింది.

అయితే ఈ యాసంగిలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో జొన్న దిగుబడులు గణనీయంగా పెరగడంతో రైతుల విజ్ఞప్తిమేరకు జొన్న కొనుగోలు పరిమితిని పెంచుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయం తీసుకున్నారు.

# కాగజ్‌నగర్‌లో ప్రచారం

>> 5గంటలకు హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలలో అమిత్ షా పాల్గొని ప్రసంగించనున్నారు.

మే 6వ తేదిన బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా తెలంగాణలో పర్యటించనున్నారు. బిజెపి పెద్దపల్లి లోకసభ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, భువనగిరి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, నల్గొండ లోకసభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 10గంటలకు పెద్దపల్లిలో మధ్యాహ్నం 1గంటలకు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని చౌటప్పల్‌లో, అనంతరం 3గంటలకు నల్గొండలో జరగనున్న బహిరంగ సభలలో పాల్గొని ప్రసంగించనున్నారు.

# ప్రచారానికి 'వడ' దెబ్బ!

>> ధికంగా పెద్దపల్లి జిల్లా మంథని,సూర్యపేట జిల్లా మునగాల,జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల,ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మిలలో 46.7 డిగ్రీలు నమోదైంది. శనివారం జగిత్యాల జిల్లా అల్లీపూర్,కరీంనగర్ జిల్లా వీణవంకలో అత్యధికంగా 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మొత్తం 26 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా టెంపరేచర్ నమోదైందని వాతా వరణ శాఖ తెలిపింది. 2013 నుంచి అందు బాటులో ఉన్న వాతావరణ రికార్డుల ప్రకారం తాజాగా నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికం. 46 పైన డిగ్రీల సెల్సియస్ ఎండలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజుకు 3 నుంచి 4 పబ్లిక్ మీటింగ్‌లలో ప్రసంగిస్తున్నారు. ఆయన తన ఆరోగ్యం గురించి కూడా పట్టించకోవడం లేదనే చెప్పాలి. ఆయన హెలికాప్టర్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు సమయానికి చేరుకుంటున్నారు. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అయితే చాలా వరకు సాయంత్రం దాటాకే ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆయన బస్సు యాత్ర ద్వారా రోజుకు ఒకటి లేక రెండు పబ్లిక్ మీటింగ్‌లలో ప్రసంగిస్తున్నారు. బిజెపి చెవేళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అయితే ఇటీవల తాండూర్ సెగ్మెంట్‌లో ప్రచారం చేస్తూ డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. ఇప్పుడాయన ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను తాగునీటిలో కలుపుని తాగుతూ ప్రచారం చేస్తున్నాడు. అసదుద్దీన్,అక్బరుద్దీన్, మాధవీలత అయితే పొద్దున,సాయంత్రం అన్న తేడా లేకుండా ప్రచారం చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అయితే రోజుకు రెండు,మూడు జిల్లాల్లో బస్సు యాత్ర కొనసాగిస్తూ... విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయన రోడ్ షోకు జనం కూడా బాగానే వస్తున్నారు. ఇక మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అయితే హెలికాప్టర్‌లో తిరుగుతూ రోజుకు రెండు,మూడు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.

# గద్వాల్, నిర్మల్‌లో ప్రచారం

>> చేస్తున్నారు.రాహుల్ తోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ప్రచారసభలో పాల్గొనబోతు న్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ సెగ్మంట్ల నుంచి అధిక సంఖ్యలో జనాలను తరలించడానికి ఏర్పాటు చేశారు. సీతక్కతో పాటు పార్టీ ఇంచార్జీ శ్రావణ్‌రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావులతో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాంగ్రెస్ అగ్రనేతల ప్రచారం ఆదివారం నుంచి మళ్లీ మొదలు కానుంది. రాహుల్‌గాంధీ ఆదివారం నిర్మల్ గద్వాల్ ఎన్నికల ప్రచారసభలలో పాల్గొన బోతున్నారు. మలివిడత ఈనెల 9న కరీంనగర్, సరూర్‌నగర్‌లోకూడా ఆయన ప్రచారం చేయను న్నారు. ప్రియాంకగాంధీ సోమవారం మంగళవారం తెలంగాణలో ప్రచారం చేస్తారు. సోమవారం ఎల్లారెడ్డి తాండూర్ సికింద్రాబాద్ సభల్లో ఆమె పాల్గొంటారు. మే7న నర్సాపూర్ కూకట్‌పల్లిలో ప్రచారం చేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యయంలో ఏప్రిల్6న, తుక్కుగూడలో 'జనజాతర' పేరుతో బహిరంగసభ నిర్వహించి ఎన్నికల శంఖారావం మ్రోగించారు. ఆనాటి నుంచి టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల ప్రచారం ఒకే ఒక్కడుగా చేస్తూ ప్రజల్లోకి వెళుతున్నారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్ రాయబరేలీలో రాహుల్ నామినేషన్ ప్రక్రియలో పాల్గొని రాష్ట్రానికి వచ్చి ధర్మపురి సిరిసిల్లలో కూడా ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఎన్నికల సభల్లో పాల్గొ న్నారు. వేసవి ఎండలో రేవంత్ చమటోడ్చుతూ పార్టీ శ్రేణులను ఎన్నికలకదనరంగంలో సమరో త్సాహంతో నడిపించడానికి చేయని ఎత్తులు లేవు. రేవంత్ నాయకత్వంపై అత్యంత విశ్వాసం ఉండటంతో ఏప్రిల్14న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ హైదరాబాద్‌కు వచ్చి ఎన్నికల వ్యూహంపై దిశను నిర్దేశించారంటే ఇక జాతీయ నాయకులు ఎవ్వరు కూడా తెలంగాణ వైపు రాలేదు.

వచ్చే ఆరు రోజుల్లో ప్రచారం ముగిసిపోనుం డటంతో ఇక జాతీయనాయకత్వం తెలంగాణపై దృష్టిసారించింది. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పెద్దఎత్తున ప్రచారం ప్రారంభించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మల్కాజ్‌గిరిలో రోడ్‌షో నిర్వహించారు. సంగారెడ్డి బహిరంగ సభల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హైదరాబాద్ పాత బస్తీలో బుధవారం రోడ్‌షో చేశారు. నడ్డా కూడా వచ్చినారు. మరోవైపు బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు కూడా బస్సుయాత్రతో బయలు దేరడంతో తెలంగాణలో ఎన్నికలవేడి వేసవి ఎండను తలపించేలా వేడెక్కింది. అభ్యర్థులు,కీలక నాయకుల ప్రసంగాలు విమర్శలు, ప్రతివిమర్శలతో పోలీసు కేసులు, ప్రచారాలపై ఆంక్షల సంకెళ్లు కూడా పడుతున్నాయి. మే11వతేదిన ఎన్నికల ప్రచారం ముగిసిపోతుండటంతో ఇక వచ్చే ఆరు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల ప్రచార వేగం మరింత పెంచేందుకు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పర్యటనలు ఖరారు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 05-05-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
ద్వాదశి రా.5.43, ఉత్తరాభాద్ర సా.7.57
వర్జ్యం ఉ.6.50-8.17
దు.సా.4.50-5.41
శుభసమయం ఉ.8.20-10.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది.మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూస్తాయి.

**వృషభం :** సన్నిహితుల ద్వారా సహాయ సహకారాలను అందుకుంటారు. వృత్తి, ఉద్యోగాలకు ప్రాధాన్యతనిస్తారు.

**మిథునం:** రహస్య ఋణాలను చేస్తారు. ఆప్తులతో జరిపే సంభాషణలో కొత్త విషయాలను తెలుసుకుంటారు.

**కర్కాటకం :** సంగీత సాహిత్యాపై ఆసక్తిని కనబరుస్తారు. ఇచ్చిన మాటను వాయిదా వేస్తారు.

**సింహం :** కుటుంబ వ్యవహారాల పైన ప్రత్యేక దృష్టిని సారిస్తారు. తనకోపమే తన శత్రువన్న సూక్తిని మరువకండి.

**కన్య :** సాహస కృత్యాలకు దూరంగా ఉండండి. విదేశీ ద్రవ్యం కొంత వరకు చేతికంది వస్తుంది.

**తుల :** ముఖ్యమైన విషయాలలో నిష్ణాతుల సలహాలను సూచనలను పరిగణలోనికి తీసుకుని లాభపడతారు.

**వృశ్చికం:**మీలోని వ్యక్తిగత లోపాలను విశ్లేషించుకుంటారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు బదిలీల సూచన. కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టవలసి వస్తుంది.

**మకరం :** మీ ఆలోచనలు కార్య రూపం సంతరించుకుంటాయి. కుటుంబ పరిస్థితులపై దీర్ఘాలోచనలు సాగిస్తారు.

**కుంభం :** మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మికతే మేలైన మార్గమని భావిస్తారు. సోదరులతో అభిప్రాయ విభేదాలు.

**మీనం :** కుటుంబంలో స్పర్థలు తీరి ప్రశాంతతను పొందుతారు. నూతన గృహ నిర్మాణయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 228947
2nd Prize Rs.7000/- 08043
3rd Prize Rs.3500/-
01058 16324 19915 21324 42233
60809 64547 65929 88650 93976
4th Prize Rs.200/-
1885 2084 2644 3010 4014 4204 6611
8676 8711 9492
5th Prize Rs.100/-
0185 1783 3157 3672 5331 5672 6598
7005 8339 9078
6th Prize Rs.50/-
0159 1593 2802 4221 5566 7235 8398
0206 1689 2878 4229 5666 7266 8606
0484 1875 3074 4577 6108 7283 8827
0527 2030 3101 4612 6180 7304 8874
0602 2053 3115 4635 6309 7319 9088
0745 2169 3223 4685 6332 7572 9192
0775 2181 3464 4720 6386 7681 9518
0866 2193 3614 4804 6734 7814 9564
0889 2225 3633 4921 6776 7857 9592
1041 2372 3682 4937 6777 7877 9679
1200 2447 3743 5062 6845 8007
1302 2474 3814 5146 6985 8182
1413 2490 4099 5147 7027 8230
1511 2506 4142 5199 7047 8257
1528 2662 4205 5419 7091 8272

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 193854
2nd Prize Rs.7000/- 58145
3rd Prize Rs.3500/-
10406 19490 26858 28383 29162
72508 72543 76681 79126 82065
4th Prize Rs.200/-
2949 3378 4664 4986 6263 6652 6882
6916 8533 9999
5th Prize Rs.100/-
2085 2723 3470 4717 4760 6447 6968
6988 8998 9143
6th Prize Rs.50/-
0001 1666 3566 4754 6208 7327 9119
0074 1848 3682 5333 6230 7481 9142
0183 2104 3771 5464 6412 7573 9195
0420 2131 3781 5488 6458 7611 9244
0455 2381 3888 5493 6507 7686 9454
0476 2392 3981 5512 6570 7689 9492
0490 2490 4053 5550 6771 7717 9542
0625 2513 4100 5561 6796 7736 9677
0714 2544 4118 5751 6837 7880 9836
0720 2584 4168 5756 6880 8080 9852
0900 2802 4214 5908 6890 8193
1092 2826 4215 5930 6898 8217
1197 3062 4263 5966 6929 8225
1322 3423 4331 6086 7054 8473
1538 3482 4736 6188 7165 8837

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 477627
2nd Prize Rs.7000/- 82163
3rd Prize Rs.3500/-
04431 15074 15937 17714 21628
26623 46882 55037 63715 71256
4th Prize Rs.200/-
2062 2363 4630 6288 7069 7356 7568
8051 9023 9424
5th Prize Rs.100/-
3529 3864 5168 5764 6427 6829 7213
8450 9596 9991
6th Prize Rs.50/-
0057 1467 3047 4271 5746 8105 9141
0287 1563 3195 4276 6024 8141 9195
0289 1643 3413 4613 6136 8343 9202
0336 1803 3448 4732 6161 8359 9330
0425 1824 3501 4766 6273 8369 9477
0448 1849 3611 4878 6440 8557 9556
0482 1867 3665 4883 6678 8641 9563
0485 1927 3668 4926 7215 8740 9578
0506 2412 3724 5032 7363 8755 9724
0741 2439 3888 5086 7559 8758 9826
0845 2503 3961 5212 7578 8761
0957 2649 3975 5303 7873 8898
1041 2818 4047 5668 7924 8968
1091 2901 4098 5682 8029 9059
1268 2985 4234 5741 8057 9091

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 875329
2nd Prize Rs.7000/- 25261
3rd Prize Rs.3500/-
18739 20228 42831 43004 44813
47801 73507 74282 74597 84084
4th Prize Rs.200/-
0377 1506 2731 4598 6196 6627 6766
6828 7299 9035
5th Prize Rs.100/-
0944 1260 1350 3212 3720 4753 4934
4956 7904 9411
6th Prize Rs.50/-
0231 1420 2421 3851 5448 7445 9127
0246 1477 2568 4016 5546 7505 9183
0333 1661 2670 4042 5593 7536 9237
0551 1693 2674 4503 5689 7645 9270
0746 1715 2824 4547 5778 7665 9307
0823 1744 3033 4732 6090 7687 9336
0956 1814 3075 4788 6114 7707 9343
0971 1859 3092 4845 6312 7723 9359
1006 1955 3221 4871 6364 7950 9981
1053 2048 3329 4923 6556 8050 9998
1055 2152 3366 4948 6602 8222
1084 2250 3400 5183 7075 8238
1268 2356 3424 5194 7164 8284
1338 2383 3678 5197 7320 8337
1341 2388 3741 5273 7377 8630

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 324816
2nd Prize Rs.7000/- 14441
3rd Prize Rs.3500/-
03677 05828 12772 12898 29029
48115 78894 79670 96656 96902
4th Prize Rs.200/-
0943 1847 2338 2621 5293 5490 5711
8091 8309 9243
5th Prize Rs.100/-
2034 2251 3759 4549 4583 5849 6195
6367 7970 9599
6th Prize Rs.50/-
0004 1330 2883 4487 6499 7528 9280
0039 1338 2956 4693 6566 7786 9282
0148 1566 3044 5002 6644 7930 9362
0320 1651 3256 5166 6694 7947 9493
0392 1665 3262 5440 6707 7951 9514
0393 1811 3416 5658 6715 7976 9547
0514 1819 3515 5812 6723 7978 9571
0636 1940 3595 5974 6724 7986 9626
0640 2029 3599 6041 6893 8352 9826
0677 2125 3617 6068 6925 8561 9974
0690 2261 3694 6078 7001 8597
0776 2311 4095 6184 7158 8815
0997 2574 4128 6228 7395 8861
1007 2834 4140 6298 7405 9014
1188 2861 4144 6398 7442 9137

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 742556
2nd Prize Rs.7000/- 94393
3rd Prize Rs.3500/-
05962 10791 12757 23897 27299
59403 62021 76262 78579 93404
4th Prize Rs.200/-
2522 2768 2800 3205 4583 5768 6005
8595 9644 9680
5th Prize Rs.100/-
1534 2887 3346 4306 4880 6288 7109
7214 8969 9726
6th Prize Rs.50/-
0001 1644 3310 5218 5959 7132 9295
0103 1668 3380 5345 6322 7351 9308
0160 1686 3384 5352 6326 7455 9345
0367 1700 3674 5382 6385 7526 9405
0448 1702 3847 5395 6471 8352 9459
0463 1774 3866 5533 6525 8484 9480
0654 1948 4000 5542 6570 8545 9736
0659 2216 4391 5548 6579 8713 9762
0743 2505 4396 5569 6581 8748 9836
1135 2897 4399 5588 6722 8888 9848
1217 2940 4567 5664 6746 9051
1240 3050 4586 5781 6767 9082
1358 3201 4605 5826 6943 9120
1469 3213 5043 5859 7009 9246
1496 3233 5059 5865 7082 9288

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 964512
2nd Prize Rs.7000/- 62990
3rd Prize Rs.3500/-
02351 12030 21439 24720 59862
72192 76286 81087 92959 94344
4th Prize Rs.200/-
0165 0168 1594 3429 4453 4642 5388
6661 9310 9943
5th Prize Rs.100/-
0730 1725 2260 2531 3131 5013 5782
5825 7853 9864
6th Prize Rs.50/-
0102 1088 2645 3887 5119 6917 8603
0148 1182 2817 3959 5142 6963 8619
0202 1268 2902 3983 5315 7151 8667
0403 1298 2931 4027 5350 7240 9101
0472 1609 3022 4054 5397 7392 9113
0500 1613 3134 4336 5414 7558 9161
0537 1872 3213 4359 5421 7669 9193
0556 2070 3321 4469 5485 7839 9294
0583 2079 3336 4578 5509 8100 9617
0600 2124 3570 4643 5510 8286 9649
0664 2177 3589 4746 5901 8297
0841 2370 3718 4747 5982 8416
0849 2603 3743 4759 6040 8440
0868 2619 3836 4852 6210 8447
0948 2637 3849 5054 6817 8476

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 697285
2nd Prize Rs.7000/- 11079
3rd Prize Rs.3500/-
03568 10299 12014 22274 25421
25762 31313 40329 65414 90776
4th Prize Rs.200/-
3836 4215 4854 5323 6535 8033 8503
9352 9663 9830
5th Prize Rs.100/-
0849 2123 2614 2733 2753 3127 6964
7090 9551 9632
6th Prize Rs.50/-
0069 1246 2723 4138 5936 7362 9340
0250 1353 3024 4272 5944 7455 9355
0322 1505 3076 4304 6137 7717 9442
0435 1571 3316 4351 6152 7888 9593
0554 1702 3337 4568 6297 8241 9653
0582 1874 3338 4769 6363 8256 9780
0626 1917 3420 4797 6498 8274 9788
0676 2295 3526 4989 6572 8388 9888
0699 2365 3598 5060 6752 8408 9936
0719 2372 3612 5156 6891 8526 9941
0840 2449 3664 5303 6930 8823
0866 2510 3669 5316 6968 9155
0994 2526 3936 5363 7058 9255
1014 2527 4036 5638 7101 9322
1076 2574 4134 5651 7188 9323

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 534136
2nd Prize Rs.7000/- 98659
3rd Prize Rs.3500/-
18229 19167 23379 49415 52157
65106 74384 86973 89548 92698
4th Prize Rs.200/-
0649 0890 1935 2792 6210 7287 7339
7877 9157 9465
5th Prize Rs.100/-
0618 0860 1406 2267 6178 7630 7809
9252 9527 9921
6th Prize Rs.50/-
0070 2162 3725 5477 6669 7659 9284
0145 2211 3825 5692 6682 7688 9404
0189 2485 3844 5821 6717 7726 9405
0321 2519 4042 5976 6724 7756 9562
0402 2713 4106 6002 6743 7879 9608
0640 2781 4237 6035 6753 8031 9631
0802 2854 4437 6039 6760 8085 9659
1213 2997 4547 6042 6771 8130 9750
1304 3120 4710 6197 6822 8261 9831
1405 3395 4750 6225 6896 8303 9885
1631 3424 4770 6247 7055 8320
1687 3636 4870 6338 7057 8695
1839 3656 5104 6380 7230 8803
1915 3658 5315 6457 7472 8973
1958 3720 5320 6638 7652 9056

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 465645
2nd Prize Rs.7000/- 73442
3rd Prize Rs.3500/-
12506 21605 39530 45870 52541
54580 65733 70804 87055 93632
4th Prize Rs.200/-
0174 0319 1216 1691 4608 4955 6829
7668 8591 8690
5th Prize Rs.100/-
0057 0842 2891 4240 6522 6558 8695
8802 9573 9733
6th Prize Rs.50/-
0028 0996 2194 3777 5700 7821 9170
0051 1065 2327 3918 5710 7961 9406
0067 1183 2376 4147 5758 8063 9422
0150 1277 2381 4246 5770 8083 9425
0199 1283 2386 4415 5803 8116 9437
0338 1326 2405 4461 5854 8146 9475
0389 1532 2497 4621 5990 8211 9501
0427 1562 2617 4739 6035 8246 9895
0457 1672 2961 4754 6245 8256 9925
0609 1714 2986 4837 6622 8262 9956
0777 1740 3153 5019 7023 8383
0924 1760 3170 5042 7037 8410
0936 1925 3268 5352 7552 8463
0948 1941 3377 5425 7605 8719
0978 1988 3740 5453 7633 8901

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 187629
2nd Prize Rs.7000/- 84723
3rd Prize Rs.3500/-
19697 24761 35475 45650 56680
58934 69932 78433 94629 95303
4th Prize Rs.200/-
1946 2822 3504 4932 5335 5844 6556
7157 7776 7908
5th Prize Rs.100/-
0083 1329 1696 2398 4845 4928 5293
7082 9015 9400
6th Prize Rs.50/-
0067 1270 3209 5117 6818 8010 9442
0212 1600 3315 5227 6873 8077 9470
0240 1614 3452 5321 6902 8401 9487
0353 1715 3543 5426 6915 8467 9514
0441 2252 3697 5430 7042 8570 9749
0458 2361 3702 5660 7198 8678 9759
0558 2368 3803 5824 7250 8750 9786
0576 2381 4093 5960 7257 8806 9809
0756 2414 4121 5999 7410 8914 9817
0885 2490 4513 6024 7449 9014 9993
0936 2679 4737 6293 7461 9170
0985 2803 4762 6522 7462 9197
1036 2951 4926 6561 7596 9227
1044 2968 4993 6645 7609 9284
1077 3016 5002 6751 7802 9287

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 386969
2nd Prize Rs.7000/- 37659
3rd Prize Rs.3500/-
14658 24586 27674 39367 44504
57659 64123 81345 94604 99664
4th Prize Rs.200/-
0296 0976 2654 3180 3860 5601 5967
7630 8792 9848
5th Prize Rs.100/-
0415 1119 1317 1353 2691 3116 6740
8027 9103 9378
6th Prize Rs.50/-
0040 1503 3060 4785 6058 7848 8799
0054 1519 3405 4875 6279 7863 8802
0202 1674 3540 4896 6352 7873 8880
0235 1683 3627 4995 6497 7957 8977
0463 1764 3691 5073 6688 8056 9041
0625 1840 3804 5136 6726 8228 9199
0630 1945 3915 5203 6765 8234 9241
0662 2046 4056 5398 6832 8337 9632
0770 2064 4093 5413 7002 8408 9641
0791 2176 4148 5439 7027 8452 9959
1159 2340 4227 5542 7105 8551
1220 2494 4306 5590 7158 8572
1229 2591 4375 5835 7427 8577
1235 2677 4394 6008 7439 8621
1475 2943 4559 6038 7567 8652




సివిల్ సర్వీస్ ర్యాంకర్లతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

# భరతమాతకు సేవచేసే అరుదైన అవకాశం

## కుల, మత, లింగభేదాలు లేకుండా పనిచేయాలి

## సివిల్‌ర్యాంకర్లకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** భరతమాతకు సేవచేసే అరుదైన అవకాశం సివిల్ సర్వీస్ ర్యాంకర్లకు మాత్రమే లభిస్తుందని.. దాన్ని వాళ్లు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు సూచించారు. ఈ మేరకు శనివారం జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేట్‌ల హోటల్‌లో కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీశిక్షణతో సివిల్స్‌లో ర్యాంకులు సాధించిన 35మందిని వెంకయ్య నాయుడు చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ 'మీ పయనం మీ జీవితాల్నే కాదు.. ఈ దేశాన్ని మారుస్తుంది. సమాజం, ప్రజలు, దేశం అన్నింటిలో పరివర్తనం తీసుకువస్తుంది. 1947లో మొదటి కేంద్రమంత్రి సర్దార్ వల్లభాయ్‌పేటల్ ఒక మాట చెప్పారు. సివిల్ సర్వీస్ అధికారులు స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా అన్నారు. హామీలు ఇవ్వడం మంచితే.. కాని వాటిని ప్రజలకు అందించడం అత్యద్భుతం. సమాజానికి సేవ చేయడమే అత్యున్నతం. కుల, మత, లింగపరమైన విభేదాలు లేకుండా పనిచేయాలి. మీ నిబద్ధతే మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. మీకు బోలెడు ఒత్తిళ్లు ఉంటాయి. రాజకీయ బాస్‌లు ఉంటారు. కానీ మీకు అసలైన బాస్‌లు ప్రజలే.. మీరు నిజాయితీపరులైతే అపారగౌరవం లభిస్తుంది. నాయుక్తవయస్సు నుంచి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాను. నేను బిజెపిలో కార్యకర్తస్థాయి నుంచి ఆపార్టీ జాతీయ అధ్యక్షుడిగా అవుతానని ఊహించలేదు. అలాగ అవకాశాలు అనేవి ఎప్పుడూ చెప్పిరావు..వచ్చినప్పుడు వాటిని అందిపుచ్చుకుని వాటిసాయంతో వీలైనంత సేవ చేయాలి' అని వెంకయ్యానాయుడు సూచించారు. దూరదర్శన్ అదనపు డీజీ ఆర్.ఏ పద్మనాభరావు మాట్లాడుతూ యూపీఎస్సీ,పరీక్షలల్లో ప్రిలిమ్స్,మెయిన్స్,ఇంటర్వ్యూ అనే మూడు దశలు దేనికదే పూర్తి ప్రత్యేకమని వీటన్నింటిలో వరుసగా విజయాలు సాధించి సివిల్స్‌ర్యాంకులు పొందడం అంటే చిన్నవిషయం కాదని చెప్పారు. ర్యాంకులు సాధించి దేశసేవకు సంసిద్ధులైన యువను తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాన్నారు.

# నేడు నీట్-2024 పరీక్ష

## 557 నగరాల్లో పరీక్షా కేంద్రాలు

## మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహణ

## 24 లక్షల మందికిపైగా దరఖాస్తు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మెడికల్ ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)-2024 నేడు(ఆదివారం) జరగనుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఈ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేశంతోపాటు ఇతర దేశాల్లో నీట్ పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షను మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. నీట్ పరీక్ష కోసం 24 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నట్టు ఎన్‌టీఏ వెల్లడించింది. దేశంలో 557 నగరాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఇండియా కాకుండా ఇతర దేశాల్లో 14 నగరాల్లోనూ నీట్ పరీక్షను నిర్వహించనున్నారు. రెండు తెలుగురాష్ట్రాల నుంచి విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరుకానున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1.10 లక్షల మంది వరకు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రం లోనికి అనుమతించరు. రెండు గంటల ముందు నుంచే పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తారు. సాధారణ దుస్తులతోనే పరీక్షలకు అనుమతిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రాలోనికి అనుమతించారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

# ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశం సురక్షితం

## మాజీ గవర్నర్, బిజెపి నాయకురాలు తమిళిసై సౌందరరాజన్

**సంగారెడ్డి బ్యూరో, మే 4, ప్రభాతవార్త:** 70 సంవత్సరాల్లో జరగని అభివృద్ధిని ప్రధాని మోడీ పది సంవత్సరాల్లో చేశారని మాజీ గవర్నర్, బిజెపి నాయకు రాలు తమిళిసై సౌందరరాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డి, మెదక్‌లలో నిర్వహించిన విశిష్ట సంపర్క అభియాన్ కార్యాక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలోనే దేశం భద్రంగా ఉంటుందని గుర్తుచేశారు. 25 కోట్లమందిని ప్రజలను బిపిఎల్ నుండి బయటకు తెచ్చారని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు అవసరమైన వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించారని అన్నారు. ప్రపంచదేశాలను సరఫరా చేశారని అన్నారు.రాబోయె పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ నుండి అత్యతికంగా బిజెపి ఎంపిలు పార్లమెంట్‌కు వెళ్ళాలని, వారికి మంత్రి పదవులు రావాలని కోరుకుంటున్నానని అన్నారు.తాను ఇప్పుడు గవర్నర్‌ను కాదని,ఒక సామన్య కార్యాకర్తనని అన్నారు.తెలంగాణ ప్రజల తనను సోదరిగా ఆదరించారని,ఇక్కడి ప్రజల ఆప్యాయత పరువలేనిదని అన్నారు. ప్రజల కోసం పని చేయడానికి, ప్రజల మద్య ఉండటానికి గవర్నర్ పదవిని సైతం వదిలేశానని అన్నారు. గవర్నర్ పదివికాలంలో, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం తనకు, ప్రజలకు మధ్య దూరంను పెంచిందని అన్నారు. ప్రస్తుం జరుగన్ను పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్,బిజెపికి మద్యనే పోటీ ఉంటుందని, బిఆర్ఎస్ తమకు పోటీ కాదని అన్నారు. రాహుల్ గాంధీకి ఓటు ఆడిగే హక్కు లేదని, కాంగ్రేస్‌పార్టీలో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించి ఓటు ఆడగాలని అన్నారు. అమేథీలో ఓడిపోతనని తెలిసి, రాహుల్‌గాంధీ రాయ్ బరేలిలో పోటీచేస్తూన్నారని ఆరోపించారు. కాంగ్రేస్ కుటుంబ పార్టీ అని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు ఓటువేసినా, బిజెపికి ఓటు వేసినా మోడీయే ప్రదాని అని అవుతారని అన్నారు. సమావేశంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు రాజు గౌడ్, కసినివాసు,మెదక్‌జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బార్ అసోసియోషన్ అధ్యక్షులు పి.సుభాష్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘా ల నాయకులు సంగమేశ్వర్, మెహన్‌రెడ్డి, విజయ్ కుమార్, కనకయ్య, నాయిని్రపసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, కె.పరిణితి, వీణ తదితరులు పాల్గొన్నారు.

# పిసి ఘోష్ ఫిర్యాదుల పెట్టెలో రెండు సీల్డుకవర్లు

## 6న హైదరాబాద్‌కు జస్టిస్ రాక

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** జస్టిస్ పిసి ఘోష్ కమీషనర్ ఆఫ్ ఎంక్వైరీ కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఫిర్యాదుల కోసం బిఆర్‌కెభవన్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుపెట్టెలో శనివారం సాయంత్రంవరకు కేవలం రెండు సీల్డుకవర్లు మాత్రమే దాఖలైనాయి. మేడిగడ్డ ఏడవబ్లాక్‌లో పియర్స్ శిథిలం అవడంతో బ్యారేజి కుంగిపోయింది. దీనితో తెలంగాణ ప్రభుత్వం కమీషనర్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952 సెక్షన్3 ద్వారా జస్టిస్ పిసి ఘోష్ అధ్యక్షతన విచారణ కమిటీ ఏర్పాటు చేసింది,. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిలలో నిర్మాణాల పరమైన లోపాలు నాణ్యతాలోపాలు నిర్వహణలోపాలు తదితర కారణాలను వెలికితీసేందుకు ,వాటిబాధ్యులనుగురించడం,కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పద్ధతుల వలన నిర్మాణంలో జరిగిన నిధుల దుర్వినియోగం తదితర అంశాలపై కమీషన్ విచారణచేపట్టింది. ఈవిషయంపై ఫిర్యాదులు స్వీకరించేందుకు సాగునీరు ఆయకట్టు అభివృద్ధిశాఖ సెక్రటరీ రాహుల్‌బొజ్జ మే 31లోగా ఫిర్యాదుల పంపాలని లేదా బాక్సులో వేయాలని ప్రకటించారు. పిర్యాదు చేసేవారు నోటరీద్వారా ప్రమాణ పూర్వకంగా అఫిడవిట్లు దాఖలు చేయాలని కోరారు .బిఆర్‌కె భవన్ ఎనిమిదవ అంతస్తులో ఏప్రిల్ 28 నుంచి ఉదయం 11నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు బాక్సులో వేయడానికి అవకాశం ఇచ్చారు. మే4శనివారంనాటికి రెండు సీల్డుకవర్‌లు మాత్రమే దాఖలుచేయబడ్డాయి. ఇదిఇలా వుంటే సోమవారం జస్టిస్ పిసిఘోష్ బిఆర్‌కెభవన్‌లో కార్యాలయంలో తన విధులకు హాజరుకాబోతున్నారు. ఆయన ఆదివారం ఉదయం ఢిల్లీ నుంచి వస్తున్నారు. ఏప్రిల్ 25న జస్టిస్ పిసిఘోష్ హైదరాబాద్‌లో కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు. ఆయన తొలిరోజు కార్యాలయంకు రాగా సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమర్‌రెడ్డి లాంఛనంగా కలిసినారు. అదే విధంగా ఘోష్ సాగునీటి పారుదల కార్యదర్శి,ఇఎన్‌సిలతో కూడా సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. ఆయన ఇప్పటి వరకు మూడు నిపుణుల బృందాలను విచారణకోసం ఏర్పాటు చేసకున్నారు.

# ఎలక్ట్రిక్‌బైక్‌ల తయారీ పేరిట సర్కారుకు టోకరా

## జిఎస్‌టిలో వెలుగుచూసిన భారీ మోసం

## రూ. 45.81 కోట్ల గోల్‌మాల్

## ఆరుగురు కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులతోపాటు ఏడుగురు ఇతర వ్యక్తులు అరెస్టు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** కేంద్రం కొన్నేళ్ల క్రితం ప్రవేశపెట్టిన జిఎస్‌టి (గూడ్స్ సేల్స్ ట్యాక్స్)లో జరిగిన భారీ మోసాన్ని సిసిఎస్ పోలీసులు రట్టు చేశారు. ఎలక్ట్రిక్ బైకల తయారీకి కేంద్రం జిఎస్‌టిలో ఇస్తున్న రాయితీని సొమ్ము చేసుకునేందుకు ఏడుగురు వ్యక్తులు, నలుగురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారు లతో కుమ్మక్కై జిఎస్‌టి విభాగం నుంచి రూ. 45.81 కోట్లను మోసపూరితంగా క్లెయిం చేసినట్లు సిసిఎస్ పోలీసులు తేల్చారు. ఏడుగురు నేరగాళ్లతోపాటు వీరికి సహకరించిన నలుగురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను అరెస్టు చేశారు. సిసిఎస్ డిసిపి శ్వేతరెడ్డి వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. జిఎస్టీ చెల్లించిన వారిలో కొందరికి పలు కేటగిరీల కింద రాయితీలు ఇస్తుండటంతో ఈ నిఘా పక్కాగా వుంటోంది. ఇటీవల జరిగిన తనిఖీలో తెలంగాణలో భారీస్కాం వెలుగుచూసింది. ఎలక్ట్రిక్‌బైకల తయారీకి కేంద్రం జిఎస్‌టిలో రాయితీలు ఇస్తున్న విషయాన్ని కొందరు నేరగాళ్లు గమనించి దానిని తమకు అనుకూలంగా మార్చుకుని సర్కారు ఖజానాకు కన్నం వేశారు. ఏడుగురు నిందితులు ఈ మోసానికి తెరలేపారు.

మొదటగా విరర్ధ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట వేమిరెడ్డి రాజారమేష్ ఓ బోగస్ సంస్థను స్థాపించాడు. అంతేకాకుండా కేంద్రం నుంచి రూ. 23,78,57,435లను రాయితీగా పొందాడు. అలాగే నీరజ్ సాఖూజా యోకో ఎలక్ట్రిక్ బైక్స్ కంపెనీ పేరిట కేంద్రం నుంచి ఎనిమిది కోట్ల 46 లక్షల 81 వేల 674 రూపాయలను రిఫండ్‌గా పొందాడు. క్రాక్స్ ఎలక్రిక్ బైక్స్ పేరిట మరో బోగస్ కంపెనీని ఇందర్‌కుమార్ స్థాపించి 63 లక్షల ఐదు వేల 674 రూపాయలను కాజేశాడు. గ్రౌమోర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ పేరిట ఎం గిరిధర్‌రెడ్డి, వినీల్‌చౌదరి మరో గోల్‌మాల్ కంపెనీని స్థాపించి రెండు కోట్ల 86 క్షల 81 వేల 400 రూపాయలను కాజేశారు.

వీరి తరువాత ఎం గిరిధర్‌రెడ్డి, వినీల్‌చౌదరి అపెక్స్ ఎలక్ట్రిక్‌బైక్స్ పేరిట ఇంకో గోల్‌మాల్ కంపెనీని స్థాపించి మూడు కోట్ల తొమ్మిది లక్షల 8,304 రూపాయలను సర్కారు నుంచి కాజేశారు. సుప్రియా ఎలక్రిక్ బైక్స్ సంస్థ పేరిట సుప్రియా పాండే మరో చీటింగ్ సంస్థను నెలకొల్పి రెండుకోట్ల ఒక లక్షల 98,236 రూపాయలను, మాగ్నమ్ ఎలక్రిక్‌బైక్స్ పేరిట గౌరవ్ మరో సంస్థను ఏర్పాటుచేసి నాలుగు కోట్ల 95 లక్షల 73,048 రూపాయలను కాజేశాడు. ఈ ఏడుగురు వ్యక్తులు కలిసి జిఎస్‌టి విభాగానికి రూ.45,81,95,771 రూపాయల మేరకు నష్టం కలిగించారు. ఇందుకోసం వీరంతా నకిలీ రిజిస్ట్రేషన్‌పత్రాలు సృష్టించారు.

అంతేకాకుండా నగరంలోని కొందరు వ్యక్తుల నుంచి విద్యుత్ బిల్లులు సేకరించారు. తర్వాత జిఎస్టీ పోర్టల్‌లో ఈ బోగస్, మోసపూరిత నకిలీ అద్దె ఒప్పందాల పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారు. చెలామణిలోనే లేని సంస్థలను ప్రస్తుతం కొనసాగుతున్న సంస్థలుగా చూపిస్తూ జీఎస్టీ రీఫండ్‌లను క్లెయించేసేందుకు దరఖాస్తుచేశారు. అనంతరం నల్లగొండ జిఎస్‌టి డిప్యూటీ కమిషనర్ పీతల స్వర్ణ కుమార్, నగరంలోని అబిడ్స్ సర్కిల్ రాష్ట్ర విభాగం వాణిజ్య పన్నుల ఎసిపి కీలం వేణుగోపాల్, మాదాపూర్ సర్కిల్ 1 వాణిజ్య పన్నుల శాఖ ఎసిపి పొడ్ల విశ్వ కిరణ్, మాదాపూర్ సర్కిల్ 2 ఎసిపి వేమవరపు వెంకట రమణ, సర్కిల్ 3 ఎసిపి మర్రి మహితలకు దండిగా లంచాలు ఎరవేసి జీఎస్టీ రిఫండ్‌లు పొందారు. ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండి కూడా జీఎస్టీ అధికారులు కూడా ఈ బోగస్ సంస్థల యజమానులతో కుమ్మక్కయ్యారు.

మొత్తం అందరినీ అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సిసిఎస్ అధికారులు తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన చిరాగ్‌శర్మ, ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు చెందిన వేమిరెడ్డిరాజా రమేష్‌రెడ్డి, అదేజిల్లాకు చెందిన ముమ్మగారి గిరిధర్‌రెడ్డి అలియాస్ గిరి,ఎపిలోని పల్నాడు జిల్లాకు చెందిన కొండ్రగుంట వినీల్‌చౌదరిలను అరెస్టుచేసారు.

అలాగే జీఎస్టీ అధికారులపరంగా నల్లగొండ డివిజన్ డిప్యూటి కమిషనర్ పీతల స్వర్ణకుమార్,అబిడ్స్ సర్కిల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ కేలం వేణుగోపాల్‌లను కూడా అరెస్టు చేసారు.

# ఢిల్లీ పోలీసుల కస్టడీకి పిసిసి సోషల్ మీడియా ప్రతినిధి అరుణ్‌రెడ్డి

## అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు

## హైదరాబాద్‌లో కొనసాగుతున్న ఢిల్లీ పోలీసుల మకాం

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటనలో వున్న సమయంలో చేసిన వ్యాఖ్యలను మారుస్తూ నకిలీ వీడియో తయారుచేయడంతోపాటు వాటిని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేసిన కేసులో ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన పిసిసి సోషల్ మీడియా ప్రతినిధి స్పిరిట్ ఆఫ్ తెలంగాణ అనే సంస్థ అధ్యక్షుడు అరుణ్‌రెడ్డిని ఢిల్లీలోని పాటియాల కోర్టు మూడు రోజుల పాటు ఢిల్లీ పోలీసుల కస్టడీకి ఇచ్చింది. అరుణ్ రెడ్డిని శుక్రవారం ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం అతన్ని ఢిల్లీ పోలీసులు శుక్రవారం సాయం త్రం విమానంలో ఢిల్లీకి తరలించారు. దీని తరువాత అతన్ని శుక్రవారం రాత్రి పాటియాల కోర్టు న్యాయమూర్తి ఇంటి వద్ద హాజరు పరిచి కేసు పూర్వపరాలను వివరించారు. అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో మరింతగా విచారించేందు కు అరుణ్ రెడ్డిని ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఢిల్లీ పోలీసులు న్యాయమూర్తిని కోరగా అందుకు ఆయన స్పందించి నిందితుడికి మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అరుణ్ రెడ్డిని ఢిల్లీ పోలీసులు వైద్య పరీక్షలు నిర్వహించి తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం తిరిగి అరుణ్ రెడ్డిని ఢిల్లీ పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరు పరచాల్సి వుంటుంది. కాగా అరుణ్ రెడ్డిని ఢిల్లీ పోలీసులు శుక్రవారం నాడు హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సమయంలో అతని వద్ద నుంచి సెల్‌ఫోన్‌తో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. కాగా అరుణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో జాతీయ సమన్వయక ర్తగా వున్నారు. స్పిరిట్ ఆఫ్ తెలంగాణ పేరిట అరుణ్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టింగులు పెడుతుంటారు.

### హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన ఐదుగురి కోసం ఢిల్లీ పోలీసుల వాకబు

ఇదిలా వుండగా అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసులో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు గురువారం నాడు అరెస్టు చేసిన పిసిసి సోషల్ మీడియా ప్రతినిధులు మ న్నె సతీష్, అస్మా తస్లీం, పెట్టం నవీన్, పెంద్యాల వంశీకృష్ణ, కోయ గీతలను అదుపులోకి తీసుకునేందుకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోనే మకాం వేశారు. ఈ ఐదు గురితో పాటు అంబాల శివకుమార్ అనే మరో కాంగ్రెస్ కార్యకర్తపైనా కేసు నమోదయినా అతను అందుబాటులోకి లేక పోవడంతో అరెస్టు చేయలేదు. మిగతా ఐదుగు రిని అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు వారిని నాంపల్లి కోర్టులో హాజరు పరచగా వీరికి న్యాయమూర్తి షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ఇదే సమయంలో వీరు హైకోర్టును ఆశ్రయించి తమ విషయంలో ఢిల్లీ పోలీసుల వైఖరిపై పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు అమిత్‌షా వీడియో మార్ఫింగ్ వీడియో కేసులో నింది తులపై కఠినచర్యలు వద్దని ఢిల్లీ పోలీసులను ఆదేశించడం తెలిసిందే. ఈ ఆదేశాల దరిమిలా శుక్రవారం కొంత వెనక్కుతగ్గిన ఢిల్లీ పోలీసులు శనివారం ఉదయం నుంచి హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసిన ఐదుగురి కోసం వాకబు చేయసాగారు. అయితే వీరు ఎక్కడున్నదీ తెలియరావడం లేదు.



పిసిసి సోషల్ మీడియా ప్రతినిధి అరుణ్‌రెడ్డి



సెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ప్రొ.లింబాద్రి, విసి ప్రొ.రవీందర్‌యాదవ్ తదితరులు

# స్టేట్ ఎలిజబిలిటీ టెస్ట్ (సెట్) నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్ (తార్నాక), మే 4, ప్రభాతవార్త :** అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ అర్హత పరీక్ష తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సెట్ పరీక్ష నోటిఫికేషన్‌ను శనివారం ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి, ఒయు వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొ.గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ప్రొ.మల్లేశ్, సెట్ సభ్యకార్యదర్శి ప్రొ.జి.నరేష్‌రెడ్డి విడు దల చేశారు. ఆగస్టు 28, 29, 30, 31 తేదీల్లో సెట్ పరీక్షలు నిర్వ హించ నున్నట్లు సభ్య కార్యదర్శి ప్రొ.నరేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 14 తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లు స్వీకకరించనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు జూలై 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అపరాధ రుసుముతో జూలై 26 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చుని, ఆగస్టు 20వ తేదీ నుంచి వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్ని ఆయన తెలిపారు.

# కాంగో శరణార్థి శిబిరంపై బాంబుదాడి

## 12 మఆది మృతి, 20 మఆదిఖేయాలు



**కిన్సాసా(కాంగో), మే 4:** దేశంలోని ఉత్తర కివు ప్రావిన్స్‌లోని రెండు శరణార్థి శిబిరాలపై జరిగిన బాంబు దాడిలో చిన్నారులతోసహా 12 మంది చనిపోయారు. ఇందుకు సంబంధించి ఐక్యరాజ్య సమితి మా నవ హక్కుల విభాగం కూడా తీవ్రంగా ఖండించింది. లాక్‌వర్ట్, ముగుంగాల వద్ద ఏర్పాటు చేసిన శిబిరాలపై ఈ దాడులు జరిగినట్లు ఐక్యరాజ్యసమితి కూడా ధ్రువీక రించింది. మానవహక్కుల ఉల్లంఘన జరిగిందని, అంతర్జాతీయ మానవతాధకృథ చట్టాపరిధిలో యుద్ధనేరం కింద విచారణచేయాల్సి ఉంటుందని వెల్లడించింది. కాంగో ఆర్మీ ప్రతినిధి ఈ దాడులు రువాండాతో లింకులు ఉన్న ఎం23 రెబెల్‌గ్రూపులవనే అని వెల్లడించారు. అయితే ఎం23 రెబెల్‌గ్రూప్‌మాత్రం బాంబుదాడిలో తమ ప్రమేయం లేదని చెపుతూ ప్రభుత్వ ఆర్మీ అధికారుల ప్రకటనను తీవ్రంగా వనయతిరేకించింది. ఈదాడిలో 12 మందివరకూ మృతిచెందగా మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తమ వాహనానికి సమీపంలోనే బిజీ మార్కెట్ ప్రాంతానికి సమీపంలోనే బాంబుదాడి జరిగిందని సేవ్‌ది చిల్డ్రన్ సహాయక సంస్థ ప్రకటించింది. డజన్లకొద్దీ పౌరులు గాయపడ్డారని వారిలో ఎక్కువమంది మహిళలు, చిన్నారులు ఉన్నారని వృ ుతఁలనఁఖ్య వఁరిఁత ెపరిగే అవకాశం ఉందని వెల్లడించింది. కాంగో అధ్యక్షుడు ఫెలిక్స్ త్షిసిస్‌కేడి తన యూరోప్ పర్యటన రద్దుచేసుకుని తిరిగి వచ్చారు. రువాండా కాంగోను నిర్వీర్యం చేయాలని ఎం23 రెబెల్స్‌కు మద్దతిస్తోందని కాంగో అధ్యక్షుడు వాదించారు.


आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in

ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company

आज़ादी का अमृत महोत्सव

IREL, OSCOM ఈ క్రింద పేర్కొన్న ఐటమ్‌లు/ఉద్యోగ వివరణల కొరకు ప్రతిపాదనను అభ్యర్థన కోరుతోంది

Ref: ADVT.NO. 24-25/01 — టెండర్ ప్రకటన — తేది: 05/05/2024

| బిడ్ నం. | ఉద్యోగ / ఐటమ్ వివరణ |
| --- | --- |
| GEM/2024/B/4883205 | కాస్టిక్ లై సరఫరా |
| GEM/2024/B/4865961 | 11kV/433V ఏకీకృత సబ్‌స్టేషన్ రూపకల్పన, ఫ్యాబ్రికేషన్, సరఫరా మరియు కమిషనింగ్ |
| GEM/2024/B/4886853 | ఇంటిగ్రేటెడ్ కార్గో మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయడం కోసం EPCM (ఇంజనీరింగ్, సేకరణ మరియు నిర్మాణం) నియామకం |
| GEM/2024/B/4890244 | బాయిలర్ కోసం ఎలెక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్ (ESP) రూపకల్పన, ఫ్యాబ్రికేషన్, సరఫరా, ఎరక్షన్ మరియు కమిషనింగ్ |
| GEM/2024/B/4889638 | ఎక్స్‌ట్రాక్షన్ వెంటిలేషన్ సిస్టమ్ యొక్క డిజైన్, ఫ్యాబ్రికేషన్, సప్లై, ఎరక్షన్ అండ్ కమిషనింగ్ |

బిడ్డర్ టెండర్ డాక్యుమెంట్‌ను, http://irel.co.in, http://gem.gov.in లేదా https://eprocure.gov.in/eprocure/app. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై టెండర్‌లకు సంబంధించిన ఏ సవరణ/పొడిగింపు పై వెబ్‌సైట్‌లో మాత్రమే ఉంచబడును.

CBC 48146/12/0001/2425 — సం/- GM & HEAD, MMD, OSCOM



CSB Bank — Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 14th May 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-05-2024 | Weight (grams) |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | HYDERABAD | DAWOOD BAIG | 3397822 | 2 | 138184.41 | 46.3 |
| 2 | HYDERABAD | JANI BASHA SHAIK | 7643437 | 1 | 17214.97 | 5.1 |
| 3 | HYDERABAD | K ASHWIN KUMAR | 7729494 | 3 | 641060.35 | 161.1 |
| 4 | HYDERABAD | SURESH KUMAR JAIN | 3493231 | 38 | 19329446.94 | 4025 |
| 5 | SECUNDERABAD | AKULA SHANTANU | 4241764 | 1 | 481223.39 | 97 |
| 6 | SECUNDERABAD | AKULA SREENATH | 7052906 | 9 | 2520752.55 | 589 |
| 7 | SECUNDERABAD | CHEANA RAM | 4060620 | 6 | 239581.73 | 63.3 |
| 8 | SECUNDERABAD | CHERIPELLI BENSON | 7812197 | 1 | 759921.67 | 159.7 |
| 9 | SECUNDERABAD | CHITTIMALLA BHARANI | 7695295 | 1 | 332703.37 | 68.4 |
| 10 | SECUNDERABAD | CHITTIMALLA RAJ KUMAR | 7321209 | 3 | 1472766.97 | 301 |
| 11 | SECUNDERABAD | GARIPALLY UDAYA LAXMI | 7783723 | 3 | 819660.24 | 170.6 |
| 12 | SECUNDERABAD | HANUMANLAL SIRVI | 3395020 | 147 | 9925095.38 | 2454.44 |
| 13 | SECUNDERABAD | LEELADEVI SIRVI | 3507689 | 7 | 1303659.33 | 333.93 |
| 14 | SECUNDERABAD | MAHENDER PAWAR | 3912947 | 1 | 60336.97 | 33.6 |
| 15 | SECUNDERABAD | MANGILIPALLI AVINASH | 4153129 | 1 | 209114.7 | 42.3 |
| 16 | SECUNDERABAD | MERUGU ANNAMANI | 2874122 | 2 | 314630.16 | 64.6 |
| 17 | SECUNDERABAD | MOHAMMED SHAREEF | 7396435 | 1 | 848622.88 | 173.7 |
| 18 | SECUNDERABAD | SHAIK NADEEM | 7396067 | 1 | 845014.44 | 172.9 |
| 19 | SECUNDERABAD | SHOBHADEVI VYAS | 7779024 | 2 | 609532.63 | 123.72 |
| 20 | SECUNDERABAD | SHREENIVAS UPADHYAY | 4077795 | 2 | 993578.25 | 203.1 |
| 21 | SECUNDERABAD | SONIYA VYAS | 7310670 | 2 | 152576.71 | 35.46 |
| 22 | SECUNDERABAD | SURNAR HEMALATHA | 7643757 | 2 | 341005.28 | 87.4 |
| 23 | SECUNDERABAD | THONNGGARR SSHANNKAR | 4018648 | 12 | 682904.3 | 166.83 |
| 24 | KUKATPALLY | A KHIVA RAM | 3411839 | 145 | 13385159.15 | 3180.5 |
| 25 | KUKATPALLY | ANUKALI MAHESHWAR | 4114199 | 1 | 131956.83 | 34.6 |
| 26 | KUKATPALLY | BABULAL GEHLOTH | 7204713 | 340 | 18684503.76 | 4489.6 |
| 27 | KUKATPALLY | BALUSU SUNITHA | 2927104 | 8 | 2866180.36 | 713.6 |
| 28 | KUKATPALLY | BONDADA YESU | 124162 | 3 | 173748.48 | 51.9 |
| 29 | KUKATPALLY | CHAVA RAVI | 3830634 | 2 | 900817.33 | 231.4 |
| 30 | KUKATPALLY | ESWARAIAH CHUNDURI | 3185933 | 3 | 675889.35 | 179 |
| 31 | KUKATPALLY | GOURAV KOTHARI | 4046973 | 11 | 3040034.79 | 695.2 |
| 32 | KUKATPALLY | GURRAM HIMAVANI | 2965743 | 6 | 2198535.11 | 579.2 |
| 33 | KUKATPALLY | JEEVARAM KUMAR | 3306766 | 168 | 10033819.85 | 2236.93 |
| 34 | KUKATPALLY | KAMMELA NAGARAJU | 3340023 | 5 | 1237518.49 | 313 |
| 35 | KUKATPALLY | KUKARAM CHOWDHARY | 3008702 | 92 | 7075280.2 | 1678 |
| 36 | KUKATPALLY | KUKARAM SENCHA | 3410977 | 52 | 5660867.75 | 1387.5 |
| 37 | KUKATPALLY | KURELLI KARTHEEK REDDY | 4323110 | 1 | 100877.24 | 39 |
| 38 | KUKATPALLY | LAXMANRAM SEERVI | 3385581 | 170 | 11088019.67 | 2644.3 |
| 39 | KUKATPALLY | MISRILAL SHANSHA | 3433194 | 148 | 12636064.55 | 3018 |
| 40 | KUKATPALLY | MUKESH PRAJAPATH | 3976518 | 255 | 14943193.76 | 3490.7 |
| 41 | KUKATPALLY | Mulukanoor Devender | 4655222 | 2 | 384740.81 | 96.1 |
| 42 | KUKATPALLY | ONTIPULI AJAY | 1386086 | 2 | 447059.67 | 118.5 |
| 43 | KUKATPALLY | PHANI DEVI | 7193198 | 419 | 26927866.05 | 6466.3 |
| 44 | KUKATPALLY | RAJA RAM PRAJAPAT | 3785761 | 247 | 15267169.13 | 3536.7 |
| 45 | KUKATPALLY | REKHENDER SWETHA RAO | 3914506 | 6 | 2034312.63 | 460.1 |
| 46 | KUKATPALLY | S SURENDER CHOUDARY | 2744392 | 321 | 22641633.21 | 5333.6 |
| 47 | KUKATPALLY | SENCHA BHURARAM | 3951796 | 29 | 2702348.03 | 636.3 |
| 48 | KUKATPALLY | SENCHA VENARAM | 2755580 | 103 | 11975788 | 2859.13 |
| 49 | KUKATPALLY | TEKULA VENU | 4599273 | 1 | 74505.38 | 19 |
| 50 | KUKATPALLY | VANAPARTHI SHALINI | 3957688 | 3 | 375264.17 | 99.3 |
| 51 | KUKATPALLY | VENKATA RAJESH TANGUTURI | 2875143 | 3 | 3247810.1 | 785.7 |
| 52 | AS RAO NAGAR | DHARMARAM | 7325839 | 314 | 10065253.48 | 2311.13 |
| 53 | AS RAO NAGAR | G PRAMOD KUMAR | 4292269 | 3 | 168233.85 | 37.7 |
| 54 | AS RAO NAGAR | KAZA PHALGUNA BALADEV | 4330048 | 1 | 129990.55 | 29.2 |
| 55 | AS RAO NAGAR | RAMESH CHOUDHARY | 7313741 | 87 | 2792500.77 | 675.69 |
| 56 | AS RAO NAGAR | RUPA RAM SIRVI | 7329503 | 287 | 14355322.78 | 3342.86 |
| 57 | AS RAO NAGAR | TEJAVATH VINODNAYAK | 7803457 | 1 | 345222.82 | 90.2 |
| 58 | AS RAO NAGAR | THAMBU SUSHEELA | 7660273 | 3 | 598779.36 | 128.62 |
| 59 | UPPAL | GUDUR HEMALATHA | 7630644 | 2 | 840778.49 | 171.8 |
| 60 | UPPAL | INJA BALARAJU | 7820192 | 2 | 138422.86 | 37.6 |
| 61 | UPPAL | KATEPALLY MANOJ KUMAR | 7708055 | 1 | 208672.55 | 42 |
| 62 | UPPAL | NEDUNOORI SRINIVAS | 7724155 | 1 | 643189.74 | 131.8 |
| 63 | UPPAL | PALARAPU AMARENDER | 4257700 | 3 | 1480415.53 | 354.8 |
| 64 | UPPAL | S DANIEL | 7638653 | 2 | 382197.14 | 83.1 |
| 65 | UPPAL | YAMAGANI YADAGIRI | 7303772 | 1 | 93507.86 | 19 |
| 66 | SR NAGAR | CHIDIPOTHU SUBBARAO | 7340373 | 1 | 104488.91 | 26.5 |
| 67 | SR NAGAR | KASETTI GANGA RAMA LAKSHMI | 7760543 | 3 | 792192.61 | 200.8 |
| 68 | SR NAGAR | KHATHIB SYED SAIDA | 7635461 | 2 | 966503.58 | 204.8 |
| 69 | SR NAGAR | NURUKURTI VENKATESH | 7677999 | 1 | 161921.37 | 33 |
| 70 | SR NAGAR | PADALA SARALA DEVI | 7647529 | 3 | 2182637.78 | 445 |
| 71 | SR NAGAR | PERIGISETTI SIDDARTHA | 7793035 | 2 | 746646.69 | 151.2 |
| 72 | SR NAGAR | S SURENDER CHOUDARY | 2744392 | 11 | 1014692.88 | 237 |
| 73 | SR NAGAR | THOTA PRASHANTHI | 7321408 | 4 | 2390051.53 | 485 |
| 74 | SR NAGAR | YERRABALA AMOSH VARMA | 7575458 | 1 | 640173 | 132.81 |
| 75 | PRAGATHI NAGAR - HYDERABAD | KASUGANTI KIRTHANA | 7826001 | 2 | 2512309.21 | 630.7 |
| 76 | PRAGATHI NAGAR - HYDERABAD | MOTUPALLI SUBRAHMANYAM | 7477266 | 2 | 174739.96 | 43.8 |
| 77 | PRAGATHI NAGAR - HYDERABAD | PAVULURI BIPIN CHANDRA | 7638171 | 1 | 461403.88 | 95.7 |
| 78 | PRAGATHI NAGAR - HYDERABAD | PRASANTHI MANNE | 4268694 | 2 | 88840.33 | 26.4 |
| 79 | PRAGATHI NAGAR - HYDERABAD | YEDDULA SIVA PRASAD | 7432705 | 1 | 377928.83 | 97 |
| 80 | SHAMSHABAD | DEVARAI RAJU | 7809639 | 2 | 392345.7 | 84 |
| 81 | SHAMSHABAD | NIRATI HARISH | 7736889 | 2 | 584374.46 | 141.8 |
| 82 | SHAMSHABAD | PASHAM DHAN RAJ | 7720626 | 3 | 462910.02 | 93.9 |
| 83 | SHAMSHABAD | RAGULAPALLY SHANKAR | 4695580 | 3 | 286443.65 | 71.2 |
| 84 | SHAMSHABAD | YADAGIRI NARSIMHA | 4627816 | 2 | 256665.24 | 63.89 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank


HYDERABAD | 05 MAY 2024

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా రికార్డవుతున్నాయి. మండే ఎండలతో ఊటీ కూడా ఉడుకుతోంది. 38ఏళ్ల తర్వాత ఇక్కడ గరిష్ట ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. అదే సమయంలో వేడిగాలులతో పలువురు వడదెబ్బకుగురై ప్రాణాలుకోల్పోతున్నారు. బంగాళాఖాతం నుండి తేమతోకూడిన సముద్రపుగాలిని నిరోధించే, ఇతర సంవత్సరాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పటిన యాంటిసైక్లోన్ అని పిలవబడే ఎల్‌నినో, వాతావరణ వ్యవస్థ మిశ్రమ ప్రభావం కారణంగా దేశ వ్యాప్తంగా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తూర్పు, ఈశాన్య భారత్‌లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. 1901 నుండి దక్షిణ భారత్‌లో రెండవ అత్యధికమని భారత వాతావరణ శాఖవెల్లడించింది. గత నెల సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దాదాపు 3డిగ్రీలు అధికంగానమోదయ్యాయి. పంజాబ్, హర్యానా,రాజస్థాన్, ఢిల్లీల్లో సాధారణం కన్నా అధికరోజులు వడగాల్పులు కొనసాగుతున్నాయి. తూర్పు, ఈశాన్య భారతదేశంలో సగటు ఉష్ణోగ్రతలు 28.1 డిగ్రీలు కాగా,గరిష్ట ఉష్ణోగ్రతలు 34డిగ్రీలు కాగా, రెండూ సాధారణం కంటే దాదాపునాలుగు డిగ్రీలు అధికంగా ఉన్నాయి. కొన్నిచోట్ల అసాధారణ పెరుగుదల నమోదవుతోంది. పశ్చిమబెంగాల్‌లోని కలైకుండ్‌ల్ 47.2 డిగ్రీలు కాగా, సాధారణం కన్నా 10.4 డిగ్రీలు ఎక్కువ ఉష్ణోగ్రత నమోదైంది.ఇక దక్షిణ భారత దేశంలో సగటుఉష్ణోగ్రతలు 37.25డిగ్రీల లేదా సాధారణంకంటే దాదాపు4నుండి 5డిగ్రీల వరకూ ఎక్కువగా ఉన్నాయి.ఇది1901లో ఆల్‌టైమ్ రికార్డు స్థాయి తర్వాత 2016లో నమోదైన 37.57డిగ్రీల కంటేఎక్కువ. ఒడిశాలో అత్యధికంగా 18వడగాడ్పుల రోజులుండగా,పశ్చిమ బెంగాల్ లో 16రోజులు, కర్ణాటక,తమిళనాడు, కేరళలో వరుసగా 8,7,5వడగాల్పుల రోజులు రికార్డయ్యాయి. భారత్‌లోని 36 వాతావరణ ఉప విభాగాలలో ఏప్రిల్ నెలలో సగటున 71 వడగాల్పుల రోజులతో 2010 నుండి మూడవ అత్యధికంగా నమోదైంది.

# నిప్పుల కొలిమిలో తెలుగు రాష్ట్రాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశ వ్యాప్తంగా భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. హైదరాబాద్‌లో కూడా ఎన్నడూ లేనట్టుగా ఉష్ణోగ్రతలు సరికొద్ద రికార్డు దిశగా పరుగులు తీస్తున్నాయి. ఎండ వేడిమికి రెండు రాష్ట్రాల్లోనూ జనం పిట్టల్లా రాలిపోతున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఆల్‌టైమ్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు జిల్లాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఇప్పటికే 47 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, తెలంగాణలోని ఖమ్మం, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో అత్యధికంగా 46.7 డిగ్రీలు నమోదయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. నంద్యాలజిల్లాలో అత్యధికంగా 47.7 డిగ్రీలు, ప్రకాశం జిల్లా ఎంద్రపల్లిలో 47.1 డిగ్రీల ఆల్ టైమ్ రికార్డు క్రియేట్ చేసింది. దాదాపు 10ఏళ్లకు పైగా అందుబాటులో ఉన్న వాతావరణ రికార్డుల ప్రకారం మే 3న నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇవే అత్యధికం. ఇవి వచ్చే నాలుగు రోజుల్లో 49 డిగ్రీలకు చేరవచ్చని వాతావరణశాఖ అధికారులఅంచనాలు. ఈ నెలాఖరు వరకూ వడగాల్పుల తీవ్రత కొనసాగనుంది.దీంతో ఎండలు దంచి కొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా భానుడు ఉగ్రరూపం దాల్చుతుండటంతో వడగాల్పుల తీవ్రతకు జనం పిట్టల్లా రాలిపోతున్నారు. వడగాల్పుల కారణంగా దినదినానికి మృతుల సంఖ్య పెరిగిపోతోంది. వడదెబ్బతో రెండు రాష్ట్రాల్లోనూ దాదాపు 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. తెలంగాణలో 31 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 18 మంది వడదెబ్బకు ఇప్పటివరకూ మృతి చెందినట్లు అంచనా. అయితే తెలుగు రాష్ట్రాల్లో వడదెబ్బ మృతుల విషయంలో పరిహారం అందించేందుకు ఏర్పాటు చేయాలి. త్రిసభ్య కమిటీలు ఎక్కడా పనిచేయకపోవడంతో ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందే పరిస్థితి లేకుండా పోయింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది నిరుపేదలు, కూలీలు, వ్యవసాయదారులు ఎండ బారినపడి వడదెబ్బతో మరణిస్తుంటే వారి వివరాలు సేకరించే నాథుడే కరువయ్యారు. దీంతో గ్రామీణ నిరుపేదలు ఈ విషయాన్ని ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతున్నారు. వడదెబ్బకు మరణిస్తే ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందుతుందన్న విషయం కూడా తెలియని వారు ఎక్కువ మందిఉన్నారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు నుండి వడదెబ్బ మృతుల పరిహారం అందించేందుకు ప్రత్యేకంగా త్రిసభ్య కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సి ఉంది. ఎక్కడైనా వడదెబ్బతో మరణిస్తే ఈ కమిటీ పరిశీలించి విచారించి వాటి వివరాలను ఉన్నతాధికారులకు నివేదికలు ఇవ్వాల్సి ఉంది. ముఖ్యంగా ఈ త్రిసభ్యకమిటీలో తహశీల్దార్, ఎస్సై, వైద్యాధి




కారి ఉంటారు. ఈ కమిటీ వాస్తవంగా వడదెబ్బతో మరణించారా లేక వేరే కారణాలతో ప్రాణాలు కోల్పోయారా అనేదానిపై నివేదిక ఇవ్వాల్సి ఉంది.తద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం అందుతుంది.కాగా తెలంగాణలో భానుడి భగభగలు రోజురోజుకూ మరింతగా పెరిగిపోతున్నాయి. మునుపటి కంటే ఎక్కువగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక వేడి దినంగా శుక్రవారం రికార్డయింది. గరిష్టంగా సూర్యాపేట్ జిల్లా మునగాల, ఖమ్మం జిల్లా పమ్మి, జగిత్యాల జిల్లా నేరెళ్ల, పెద్దపల్లి జిల్లా మంధనిలో 46.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. మరి కొన్ని జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ పది, పదకొండు జిల్లాల్లోనే 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఇప్పుడు ఏకంగా 18 జిల్లాల్లో ఆస్థాయి టెంపరేచర్లు రికార్డయ్యాయి. 40 కు పైగా మండలాల్లో 46 డిగ్రీల మేరకు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. మరో 11జిల్లాల్లో 45 నుండి 45.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44 నుండి 44.9 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు చోటు చేసుకున్నాయి. 46 డిగ్రీలకు పైగా నమోదవుతున్న జిల్లాల్లో కరీంనగర్, మహబూబాబాద్, నారాయణ్‌పేట్, భూపాలపల్లి, వరంగల్, జనగామ, ములుగు, వనపర్తి, హన్మకొండ, గద్వాల జిల్లాలు ఉన్నాయి. ఇదే సమ యంలో రాష్ట్రంలో వడదెబ్బ మృతులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ అనధికారికంగా 31మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క శుక్రవారం రోజునే రాష్ట్రవ్యాప్తంగా 6 గురు మృతి చెందారు. రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా, వరంగల్, భువనగిరి, పెద్దపల్లి, నల్లగొండ జిల్లాల్లో వడదెబ్బతో మృతి చెదారు. జగిత్యాల జిల్లా చొప్పదండిలో మండల విద్యాశాఖ అధికారి వడదెబ్బ తగలడంతో ప్రాణాలు వదిలారు. అలాగే వరంగల్ జిల్లాలో వడదెబ్బతో ముగ్గురు మృతి చెందారు. గురువారం నాడు రాష్ట్రంలో 8 గురు మృతి చెందారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో ఒకరు, ఇదే జిల్లా తిమ్మాపూర్ మండలంలో మరొకరు, హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో ఒకరు, జనగామలో ఒకరు, ఆదిలాబాద్ జిల్లా పొన్నాల మండలంలో ఒకరు, మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఒకరు, వికారాబాద్ జిల్లా తాండూరులో ఉపాధ్యాయురాలు మెదక్ జిల్లా మండల కేంద్రం కొల్చారంలో ఒకరు వడదెబ్బకు ప్రాణాలు వదిలారు. నాలుగు రోజుల క్రితం రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్‌లో ఒకరు, మంచిర్యాల జిల్లా అన్నారంలో మరొకరు చనిపోయారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మధ్యాహ్నం బయటకు రావాలంటే జంకుతున్నారు. రాయలసీమ, దక్షిణ కోస్తాల్లోని అనేక ప్రాంతాలు, ఉత్తర కోస్తాలోని పలుచోట్ల ఎండ తీవ్రతతో ప్రజలు ఉడికిపోతున్నారు. వడగాలితో ఆవిర్లు వచ్చి, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు. మధ్యాహ్న సమయంలో కొన్ని ప్రాంతాలు నిప్పుల కొలిమిలా మారిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుండి 6 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 47 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాడిపోయాయి. 14 జిల్లాల్లో 43 డిగ్రీల కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రకాశం జిల్లా ఎంద్రపల్లిలో 47.1 డిగ్రీలు, మార్కాపురంలో 47 డిగ్రీలు, నంద్యాల జిల్లా బనగానపల్లెలో 46.7 డిగ్రీలు, నెల్లూరు జిల్లా అక్కమాంబాపురంలో 46.6 డిగ్రీలు, చిత్తూరు జిల్లాతవణంపల్లె, కడప జిల్లా జమ్మల మడుగులో 46.4 డిగ్రీలు, అనంతపురం జిల్లా తెరన్నల్లి, కర్నూలు జిల్లా గూడూరు, పల్నాడు జిల్లా విజయపురిలో 45.3 డిగ్రీలు, ఏలూరు జిల్లా వైఎస్సార్ కాలనీలో 44డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.దీంతో వడగాడ్పులు ఉధృతమయ్యాయి. రాష్ట్రంలో వడదెబ్బకు 18 మంది ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం ఒక్క రోజునే పింఛన్ల కోసం వెళ్లిన 7 గురు వివిధ ప్రాంతాల్లో వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ సత్యసాయి జిల్లాలో ఒకే రోజు ఇద్దరు మృతి చెందారు. జిల్లాలోని ముదిగుబ్బ మండలంలో ఒకరు,బత్తులపల్లి మండలంలో మరొకరు చనిపోయారు. అలాగే తిరుపతి జిల్లా కెవిబిపురం, శ్రీకాకుళం జిల్ల టెక్కలి, పలాస మండలం, వైఎస్సార్ జిల్లా ఖాజీపేట్ మండలం, చిత్తూరు జిల్లా పుత్తూరు మండలం, కర్నూలు జిల్లా పగిడ్యాల మండలంలో ఒకొక్కరు చొప్పున మృతి చెందారు. మరోపక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రానున్న మరికొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు 3 నుండి 5 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉందని అంచనా. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. ●

**కర్ణాటక**

మాజీ ప్రధాని మనవడైతే మాత్రం ఎంతకైనా బరితెగించవచ్చునా? ఒక్క కర్ణాటకలోనేగాక దేశం యావత్తు ఇప్పుడు ఇదే ప్రశ్న వేసుకుంటోంది. ప్రజ్వల్ రేవణ్ణ ఉదంతం అంతటి సంచలనం సృష్టిస్తోంది.దేవెగౌడకు అతడు మానవడేకాదు, స్వయంగా అత్యున్నత ప్రజాప్రతినిధి అయిన ఎంపి కూడా. తన నియోజకవర్గం ప్రజలకేగాక, సమాజం అంతటికి ఆదర్శనప్రాయంగా ఉండవలసిన ప్రజాప్రతినిధేనా? ఇన్ని దుర్మార్గాలకుపాల్పడుతున్నది! అని అంతా ముక్కున వేలు వేసుకుంటున్నారంటే అతడు ఎంతటి పెడదారి పట్టాడో అర్థమవుతుంది. అతడి తండ్రి హెచ్‌డి రేవణ్ణ మాజీమంత్రి. ఆయన తండ్రి దేవెగౌడ ఈ దేశానికి ఒకప్పుడు ప్రధాన మంత్రి. వారం దరు నడుపుతున్న పార్టీ జెడి(ఎస్). వైభవం తగ్గినా ఇంకా ఉనికిని ప్రదర్శిస్తున్న పార్టీయే. ఇటీవలే బిజెపితో పొత్తు పెట్టుకొని బరిలోకి దిగింది.ఏప్రిల్ 26న జరిగిన రెండో విడత పోలింగ్‌లో దక్షిణ కర్ణాటకలోని నియోజకవర్గాలకు ఎన్నిక జరిగింది. దానిలోనే ఉంది ప్రజ్వల్ పోటీచేసిన హసన్ నియోజకవర్గం. గత ఎన్నికలలో కూడా అదే నియోజకవర్గం నుండి పోటీచేసి ఎన్నికైన ప్రజ్వల్ ఈసారి కూడా అక్కడి నుండే తన భవిష్యత్తును పరీక్షించుకొంటున్నాడు. అయితే అదే సమయంలో అతడి 'మరో వికృత రూపం' కూడా బహిర్గతం కావడంతో ఇటువంటి నేరచరితునికా మనం ఓట్లువేసిందని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు. ప్రజ్వల్ వయసుఇంకా 33 దాటకపోయినా, నీచకృత్యాలలో మాత్రం అతడు పండిపోయినట్లుగా ఇటీవల వెలుగులోకి వచ్చిన విడియోలు, ఇతర సాక్ష్యాలు రుజువుచేస్తున్నాయి. వాస్తవాలు నిర్ధారించుకొనడానికి కర్ణాటక ప్రభుత్వం వేసిన 'సిట్' చివరికి ఏం చెబుతుందో తెలియదు గానీ, ప్రజలు మాత్రం ఇప్పటికే అతడి గురించి చాలా చాలా తెలుసుకున్నారు. ఒకటి,రెండు కాదు. దాదాపు మూడువేల విడియోలు ఒక్కసారిగా బయటకు వచ్చాయి. ఏప్రిల్ 26న పోలింగ్ పూర్తవగానే మర్నాడు ప్రజ్వల్ విదేశాలకు పారిపోయాడు.విడియోల వివాదం బయటకు వచ్చిన సమయంలో అతడు రాష్ట్రం దాటి వెళ్లిపోతుండగా ఇంటెలిజెన్స్‌గాని, ప్రభుత్వం గాని, కేంద్ర అధికారులుగాని ఎందుకు వదిలేశారో, ఎలావది

# పతనం అంచుకు..

**ఎ.వి.వి ప్రసాద్**

లేశారో అర్థంకాని విషయం. ఆ విడియోల నుంచి బహిర్గతమైన విషయాలను సుప్రీంకోర్టు ధర్మాసనం తక్షణమే విని, తక్షణమే చర్యతీసుకొంటే అతడికి అత్యంత కఠినమైన శిక్షేపడుతుంది. కానీ సిట్ దర్యాప్తు జరిపి, దానిపై నివేదిక ఇచ్చి,దానిపై వాయిదాల మీద వాయిదాలతో విచారణ జరిగి తీర్పు వచ్చేసరికి అసలు కేసు గురించి ప్రజలు మరచిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు ఆ విడియోలు బయటకు రావడానికి కూడా ఓ బాధితురాలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం.ప్రజ్వల్ వికృత చర్యలకు బలైన మహిళలు అనేక మంది ఉన్నట్లుగా ఆమె చేసిన ఆరోపణ ద్వారా గమనించవలసిన అంశం. కొన్నివందల మంది మహిళలు అతడి అకృత్యాలకు బలైనట్లుగా వినిపిస్తోంది.అతడి



ప్రజ్వల్ రేవణ్ణ

కబంధ కీచకహస్తాలలో నలిగిపోయిన వారిలో పలువురు ప్రభుత్వ ఉద్యోగినులు కూడాఉన్నారనే ఆరోపణ వింటే అతడికి పడవలసిన శిక్ష దొరుకుతుందా? అనిపిస్తుంది.దర్యాప్తులో అతడి మన్మథ లీలలు ఇంకా బయట పడవచ్చు.వాటిలో కొన్ని విడియోలు గత డిసెంబర్ నుంచే వైరల్ అయ్యాయనీ, విషయం తెలిసిన వారి గొంతును అతను నొక్కివేయడంతో బయటకు అంతగా పొక్కలేదనీ అనుకుంటున్నారు. ఎన్నికలు జరుగుతుండగా ఒక్కసారి అన్నీవెలుగులోకి రావడం వెనుక రాజకీయ కారణాలు ఉంటేఉండవచ్చు. కానీ విడియోలలోనిఅంశాలు అవాస్తవమని చెప్పలేరు కదా! ఆ బుకాయింపునకు కూడా ప్రజ్వల్ ప్రయత్నించాడు కానీ, దొరికిపోయాడు. అవన్నీ మార్ఫింగ్ విడియోలన్నాడు కానీ బాధితుల నుంచి తప్పించుకోలేకపోయాడు. ప్రజ్వల్ స్త్రీలోలుడనీ, సైకో అనీ ఆరోపించేవారి సంఖ్య ఎక్కువవడంతో భరించలేక విదేశాలకు పారిపోయాడు కానీ ఎంతకాలం తప్పించుకు తిరుగుతాడు? అతడి రాసలీలలపై దర్యాప్తు జరుపుతున్న సిట్ అతడిపై లుకవుట్ నోటీసు జారీచేయడంతో,ఎక్కడున్నా వచ్చి లొంగిపోవలసిన సమయం సమీపించింది. అతడు దౌత్యపాస్‌పోర్టుతో రాత్రికిరాత్రి ఎలాదేశం విడిచి వెళ్లాడన్నది కూడా చిదంబర రహస్యమే.అంతటి అవినీతిపరుడికి ఎవరు సాయంచేశారనే విషయంపై కూడా దర్యాప్తు జరగవలసి ఉంది. ప్రజ్వల్ విడియోలను లీక్‌చేసిన ఆయన మాజీ డ్రైవర్ కార్తీక్ కూడా అదృశ్యమైనట్లు తెలుస్తోంది. దీనిని బట్టి ముందు ముందు మరికొన్ని 'అదృశ్యాలు' ఉన్నా ఆశ్చర్యపోనక్కరలేదు. సాధారణంగా ఎవరి గుట్టయినా డ్రైవర్ల ద్వారానే బయటకువస్తుంది గనుకవారు మాయంకావడంలో కూడా ఆశ్చర్యం లేదు.అన్ని అకృత్యాలు నిర్భయంగా చేసినవారికి డ్రైవర్లను, పనివారిని మాయం చేయడం చేత కాదని అనుకోలేం కదా! 'మీ నాన్నకు, తాతకు కూడా అన్నంపెట్టాను' అన్న వృద్ధురాలైన మహిళపై కూడా ప్రజ్వల్ అకృత్యాలకు పాల్పడ్డాడనే విడియో తాజాగా ఎక్కువ సంచలనం సృష్టిస్తోంది.దీనితో దర్యాప్తు పరిధివిస్తరించాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది.ప్రజ్వల్ తండ్రి రేవణ్ణ కూడా తక్కువ వాడేమీ కాదనీ, అతడు కూడా మహిళలను వేధించేవాడనీ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేగా ఉన్న రేవణ్ణకు కూడా సిట్ అధికారులు నోటీసులు జారీచేశారు గానీ ఆయన కూడా జారిపోయేప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.మొత్తానికి దేవెగౌడ కుటుంబం ఈ ఉదంతంతో ఒక్కసారిగా తీవ్ర అప్రతిష్టకు గురైందనే చెప్పాలి.ప్రజ్వల్ నియోజకవర్గంలో ఎన్నిక పూర్తయింది గనుక, ఒకవేళ నెగ్గినా అతడికి ఆ అర్హత లేకుండా చేస్తేమంచిది. విచారణ పూర్తయ్యేదాకా అతడిని రాజకీయ పదవులకు దూరంగా ఉంచాలి.ప్రజ్వల్ తండ్రిపైకూడా ఆరోపణలు వస్తున్నాయి గనుక అతడిపై కూడా పూర్తి దర్యాప్తు జరపాలి.ఈ మొత్తం వ్యవహారాన్నిచూస్తున్నా, దేవెగౌడ ఎలాంటి వ్యాఖ్యచేయకపోవడంకొసమెరుపు. దర్యాప్తులో అందరి నిగ్గుతేల్చవలసి ఉంది. ●

**బ్రిటన్**

ఐరోపా కూటమి నుంచి వేరు పడిన తర్వాత బ్రిటన్ రాజకీయంగా ఇప్పటికీ అనిశ్చితిలోనే కొనసాగుతోంది. ఆనాటి ప్రధాని డేవిడ్ కేమరూన్ దగ్గర్నుంచి లిజ్‌ట్రస్,బోరిస్ జాన్సన్, థెరిస్సా మే ఇలా ప్రధానులు చకచకా గద్దెదిగిపోయారు. ఆర్థికవేత్తగా పేరున్న భారత సంతతికి చెందిన బ్రిటన్ జాతీయుడు రిషిసునక్ ప్రధాని పగ్గాలు చేపట్టిన తర్వాత కొంతమేర ఆర్థిక వృద్ధిపరంగాను, పాలనా పరంగాను సుస్థిరత చేకూరుతుందని అందరూ భావించారు. అనుకున్నట్లుగానే కరోనా కాలంలోని ప్యాకేజి కానీ, సంపన్నులపై పన్నులపరంగా కానీ కొంతమేర సునక్ బ్రిటన్‌కు ఆర్థిక సుస్థిరత చేకూర్చేందుకు కృషిచేసారు. అయితే రాజకీయంగా ఆయనకు ఎదురీత తప్పడంలేదు. ప్రధానిగా కొనసాగేందుకు అంతగా అనుభవ సామర్థ్యం లేదని బ్రిటన్ విధివిధానాల పట్ల సంపూర్ణ అవగాహన, అనుభవం మరింతగా ఉండాలని సొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది దీనికితోడు పార్ల మెంటు ఎన్నికలకు వెళుతున్న తరుణంలో ప్రస్తుతం దేశంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కన్సర్వేటివ్ పార్టీకి ఎదురీత తప్పలేదు. అత్యధిక స్థానాల్లో ప్రధాన ప్రతిపక్షం లేబర్ పార్టీ ముందంజలో ఉంది. ఇదే పరిస్థితి కొన సాగితే 14 ఏళ్ల తర్వాత మళ్లీ లేబర్‌పార్టీ దూకు డు పెంచుకున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా రిషి సునక్‌కు భవిష్యత్తు మొత్తం ఎదురుగాలి తప్పదని సంకేతాలు అందుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో జయకేతనం ఎగురవేస్తుండటంతో సార్వత్రిక ఎన్నికలంటూ జరిగితే ఈసారి లేబర్ పార్టీకి అధికారం తప్పదన్న వాదనలు కూడా బలంగా పెరిగిపోయాయి. అలాగే పార్లమెంటు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పైచేయి సాధించింది. ముస్లిం జనాభా ఉన్న ప్రాంతాల్లో మాత్రమే కొంత వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. వాయవ్య ఇంగ్లండ్ ప్రాంతంలోని ఓల్డ్‌హామ్‌లో మాత్రం తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. వివాదాస్పద గాజా ప్రాంతంపై లేబర్‌పార్టీ నేత కీర్ స్టార్మర్ ఇజ్రాయిల్ సానుకూల భావన వ్యక్తం చేయడంతోనే ఆయనకు తీవ్ర వ్యతిరేకత వచ్చింది. గత పార్లమెంటు ఎన్నికల్లో చిరకాలంగా లేబర్‌పార్టీకి

# రిషిసునక్‌కు ఎదురుగాలి?

**గన్ని మోహన్**

పట్టు ఉన్న బ్లాక్‌పూల్ సౌత్ స్థానం కన్సర్వేటివ్స్‌కు దక్కింది. అయితే ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ లేబర్‌పార్టీ చేజిక్కించుకుంది. హార్ట్‌లీ పూల్, థర్రోక్, రష్మూర్ వంటి ప్రాంతాల్లో స్థానిక ఎన్నికల పరంగా భారీ మెజార్టీని సాధిం చిన లేబర్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కన్సర్వేటివ్స్‌కు చెక్‌పెట్టాలనే వ్యూహంతోనే ఉంది. అంతేకాకుండా రాజధాని లండన్ మేయ ర్‌గా మళ్లీ సాదిక్‌ఖాన్ మూడోసారి ఎన్నికవుతారన్న అంచనాలు ఉన్నాయి. అయితే కన్సర్వేటివ్ అభ్యర్థి సుసాన్ కూడా గట్టిపోటీ ఇస్తున్నాడు. టీస్‌వ్యాలీ మేయర్‌పదవి టోరీలు సొంతం చేసుకు న్నారు.



రిషిసునక్

నార్త్‌ఈస్ట్, నార్త్ యార్క్ షైర్ నగర మేయర్ ఎన్నికల్లో అయితే లేబర్ పార్టీ విజయం సాధించింది. లిబరల్ డెమొక్రాట్లు, గ్రీన్‌పార్టీ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో ముందంజలో ఉన్నారు. మొత్తంగా చూస్తే 500కిపైగ ఆ స్థానాల్లో కన్సర్వేటివ్‌పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని ఊహిస్తోంది. బకింగ్‌హామ్‌షైర్, ఎస్సెక్స్, హాంప్‌షైర్, సస్సెక్స్ వంటి దక్షిణ ఇంగ్లండ్ ప్రాంతంలోని కీలక టోరీ స్థానాలన్నింటినీ లేబర్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం వెయ్యి స్థానాల వరకూ లేబర్‌పార్టీ చేజిక్కించుకుంటుందన్న అంచనాలు ఉన్నాయి. లిబరల్ డెమొక్రాట్లు 90స్థానాలు గెలిచి 500కి చేరుకోగలుగుతున్నాయి. ఇక కన్సర్వేటివ్స్ 370 స్థానాలకుపైగా నష్టపోయిందని పరిశీలకుల అంచనా. కొంతలో కొంత వరకూ లేబర్‌పార్టీ గాజాపై అనుసరిస్తున్న వైఖరి బ్రిటన్ పౌరులకు రుచించడంలేదు. ఇజ్రాయిల్ సానుకూల వైఖరికి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. అందువల్లనే కన్సర్వేటివ్‌లకు కొంతలో కొంత కలిసొస్తోంది. బ్రిస్టల్ ప్రాంతంపై పూర్తిస్థాయి పట్టు సాధించలేకపోయినా ప్రధాన పార్టీలకు సవాల్ విసురుతూ గ్రీన్‌పార్టీ 150 స్థానాలకుపైగా సాధించడం లేబర్, కన్సర్వేటివ్‌లను కలవరపరుస్తోంది. వర్కర్స్‌పార్టీ నాలుగు స్థానాలు, రెసిడెంట్ అసోసియేషన్స్ 48 స్థానాలు గెలిస్తే మహిళా సమానత్వ పార్టీ ఒక కౌన్సిలర్ స్థానం కూడా గెలుచుకుంది. అంతర్జాతీయ సర్వేల ఆధారంగా చూస్తే లేబర్ పార్టీకి 34శాతం ఓట్లు పోల్ అయితే కన్సర్వేటివ్స్‌కు 25శాతం, లిబరల్ డెమొక్రాట్లకు 17శాతం, ఇతరులు 24శాతం ఓట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఈపోలింగ్ శాతం పరిశీలించినా లేబర్ పార్టీ కంటే ప్రస్తుత అధికార కన్సర్వేటివ్‌లు వెనుకంజలో ఉన్నారు. వచ్చే ఏడాది జనవరిలో హౌస్‌ఆఫ్ కామన్స్‌కు ఎన్నికలు జరుగుతాయని అందరూ అంచనాలు వేస్తున్న తరుణంలో లేబర్ పార్టీకి అవకాశం ఇవ్వకుండా కన్సర్వేటివ్‌లు వ్యూహరచన ఇప్పటి నుంచే ప్రారంభించాలని పట్టుబడుతున్నారు. ఇందుకుగాను ప్రధాని రిషిసునక్‌పై ఒత్తిడి కూడా పెరుగుతోంది. ఒకపక్క ఆర్థిక సమన్వయంతో పాటు రాజకీయ సమతుల్యతను కూడా పాటిస్తూ పట్టు బిగించేందుకు ముందుకెళుతున్న రిషిసునక్‌కు ఈ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కొంత ప్రతికూలతను తెచ్చిపెట్టాయనే చెప్పాలి. సునక్ పాలనా తీరుపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నదని భావించాలి. ఈ వ్యతిరేకతను అధిగమించేందుకు టోరీలు ఇప్పటినుంచే జాగ్రత్తలు తీసుకునేందుకు ఇప్పటి నుంచే వ్యూహాలు ప్రారంభించారు. స్థానిక సంస్థల్లోనే భారీ ప్రతికూల పవనాలు వచ్చాయంటే పునాదుల నుంచే మళ్లీ పుంజుకోవాల్సిన అవసరం కన్సర్వేటివ్‌లకు ఉంది. ఆ దిశగా ముందు పార్టీ ఎంపీలు, స్థానిక సంస్థల నాయకులు కృషిచేయకపోతే ప్రధాని రిషిసునక్‌కు బ్రిటన్‌లో ఎదురుగాలి తప్పదన్న వాదనతో ఏకీభవించాల్సి వస్తుంది. ●

# మాదక ద్రవ్యాల మత్తులో యువత



మోటె చిరంజీవి

మాదక ద్రవ్యాలు చాలా ప్రమాదకరం. ప్రపంచంలో 15 ఏళ్లనుండి 70 యేళ్ల వయస్సుగల వారిలో 30 కోట్ల మంది గత నాలుగేళ్ల నుంచి ఒక్కసారైనా ఏదో ఒక మాదకద్రవ్యాన్ని ఉపయోగించిన వారేనన్నది ఐక్యరాజ్యసమితి అంచనాలో వ్యక్తమైన అంశం. ఇప్పుడు యువతను పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్స్.డ్రగ్స్‌చెరలో యువత విపరీతంగా డ్రగ్స్‌తీసుకొని బానిసై తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఆరోగ్యానికి చేటు తెచ్చే ఈ పదార్థాలను రోజూ సేవించడం వలన అది అలవాటుగా మారుతుంది. నల్లమందు, కొకైన్, హెరాయిన్, డెమోరాల్, డార్వోన్, మార్ఫిన్, మేథాడోన్, వికోడిన్, ఆక్సీకోన్టిన్, చరస్, హ్యాష్ ఆయిల్, ఎల్.ఎస్.డి వంటి వాటితోపాటు డ్రగ్స్ అనేకరూపాల్లో ఉంటాయి.మనదేశంలోని చట్టం ప్రకారం గంజాయి కూడా మాదక ద్రవ్యంగానే పరిగణించబడుతుంది. మత్తుని తీసుకొనే ప్రారంభ దశలో దానికి బానిసఅయ్యే ఉద్దేశం ఎవరికీ ఉండదు. కౌమార దశలో ఉన్న పిల్లలు, యువత ప్రతి దానిని ధిక్కార ధోరణితోనే చూస్తారు. ఎదుగుతున్న వయసులో వారి మనస్తత్వం అలాగే ఉంటుంది. ఈక్రమం వాళ్ల డ్రగ్స్ తీసుకోవటం గొప్ప సాహసంగా భావిస్తారు. ముఖ్యంగా స్నేహితుల ద్వారా ఈ విష వలయంలోకి లాగబడతారు. ఆయాచితంగా వచ్చిపడే డబ్బు, వారాంతపు వేడుకలు, వ్యాపారంలో నష్టాలు, భార్యభర్తల మధ్య గొడవల వలన వచ్చే చికాకులు మొదలైన వాటితో పెద్దవారు ఈ కూపంలోకి దిగుతారు.ధూమపానం, మద్యపానం వంటివి కూడా డ్రగ్స్ ఉచ్చులోకి లాగుతాయి. ఏదో సరదాగానో, తాత్కాలికంగానో ప్రారంభం అయిన, ఈ దురలవాటు దీర్ఘకాలిక జాడ్యంగా మారుతుంది. ఒకసారి ఈ ఊబిలోకి దిగినవాళ్ల బయటపడటం కష్టసాధ్యమే. వ్యసనంగా మత్తుపదార్థాలను విరివిగా తీసుకోవడం వలన మెదడులో ఉత్పత్తి అయ్యే రసాయనిక ప్రభావాల వలన, అదే మత్తును మళ్లీ మళ్లీ కోరుకొంటారు. వీరి మెదడు ఆ మత్తుకి కండిషనింగ్ అయి బానిసగా మారిపోతుంది. ప్రపంచ జనాభాలో సుమారు పది శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలై ఉన్నారు. ప్రతియేటా రూ.200 నుంచి రూ.300కోట్ల మాదక ద్రవ్యాలవ్యాపారం జరుగుతుందని ఐరాసపేర్కొంది. మాదక ద్రవ్యాల వ్యాపారం వల్ల సంపాదిస్తున్న డబ్బు ఆసియా, ఆఫ్రికా దేశాలలో తిరుగుబాట్లకు, ఉగ్రవాద కార్యకలాపాలకు ఉపయోగించబడుతున్నదని, అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ వెల్లడించింది. అఫ్ఘానిస్థాన్‌లో 'పాపి' (నల్లమందు) బాగా పండిస్తారు. దీనివల్ల వచ్చే డబ్బుతో తాలీబాన్ మొదలైన ఉగ్రవాదులు బలపడుతున్నారు. పాక్ గూఢచార సంస్థపాకిస్థానీ సైన్యం,మాఫియా ఏకమై మాదకద్రవ్యాల అక్రమరవాణా చేస్తున్నాయి.మనదేశంలో సుమారు 15 కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలైనారు. కొకైన్ వ్యాపారం భారత్‌లోనూ బాగా సాగుతున్నది. కొకైన్ ఒక్క గ్రాము సుమారు ఇరవై వేల రూపాయల ధర ఉంటుందని సమాచారం. మనదేశంలో యేడాదికి 200 కిలోల కొకైన్ వినియోగిస్తున్నారని తెలుస్తున్నది. గతేడాది డ్రగ్స్ వినియోగం పెరిగినట్టు, నగరాలలో, పట్టణాలలో ముఠాలుగా ఏర్పడి కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరాచేస్తూ అనేక మంది పట్టుబడిన ఉదంతాలున్నాయి. ఈ డ్రగ్స్ రాకెట్‌లో పెద్దలహస్తం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మత్తులో ముంచేత్తే డ్రగ్స్ టీనేజ్ కుర్రకారును ఆగమాగం చేస్తున్నాయి. వీటిబారిన పడినవారు ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగానే గడుపుతూ,మృత్యువుకు చేరువ అవుతారు. డ్రగ్స్‌కి అలవాటు పడ్డవారు సామాజిక సంబంధాలను సైతం కోల్పోతుంటారని, సన్నిహితులకు దూరంగా గడుపుతారని, కోపం, సీరియస్‌గా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారని వైద్యులు చెబుతున్నారు.డ్రగ్స్‌లో కూడా అనేకరకాలుంటాయి. ముక్కు ద్వారా పీల్చేవి, నీటితో తీసుకునేవి, ఇంజక్షన్ రూపంలో



తీసుకునేవి, పొగ పీల్చేవి.గతంలో మన రాష్ట్రంలో గంజాయిని పండించిన వారు ఆర్థికంగాఎదిగారు.ఏజెన్సీ ప్రాంతాలు, గుట్టల ప్రదేశాలలో గంజాయిని అంతర పంటగా వేసేవారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో గంజాయి పంట రాష్ట్రం నుండి తుడిచిపెట్టుకుపోయింది. గుట్టల ప్రదేశాలలో గంజాయిని అంతర పంటగా వేసేవారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో గంజాయి పంట రాష్ట్రం నుండి తుడిచిపెట్టుకుపోయింది. అనేకమంది సిగరెట్లలో గంజాయిని పెట్టుకుని దమ్ముకొట్టేవారు. ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెబుతున్నా డ్రగ్స్ దందాలో యువత భాగస్వాములవుతున్నారని నిపుణ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలలో చాపకింద నీరులా డ్రగ్స్ వ్యాపారం విస్తరిస్తున్నది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించాలి. కాలేజీలలో, పాఠశాలల్లో వారి ప్రవర్తన ఎలా ఉంటుందో ఆరాతీయాలి. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా సిగరెట్లు, బీడీలు తాగే వారి సంఖ్య అధికంగా ఉన్నది. వీటి అమ్మకాల మాటున డ్రగ్స్,మత్తు పదార్థాల విక్రయాలుపెరుగుతున్నాయి. 1985 లో మన భారత ప్రభుత్వం నార్కోటిక్ డ్రగ్ అండ్ సైకో ట్రిపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టాన్నిచేసింది. దీని ప్రకారం మాదక ద్రవ్యాల ఉత్పత్తిదారులకు,వినియోగదారులకు కనీసం పదేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (న్యూఢిల్లీ)ను 1986 మార్చి 17న ఏర్పాటు చేశారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్‌డ్రగ్స్ అండ్ క్రైమ్ వెల్లడించిన వివరాల ప్రకారం 2000 సంవత్సరంలో డ్రగ్స్‌కారణంగా 1.05లక్షలమంది మరణిస్తే, 2015 నాటికి ఈ సంఖ్య 1.68 లక్షలకు చేరుకుంది. ఇప్పుడు రెండు లక్షలకుపైగా దాటింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 28.4 కోట్లమంది నిషిద్ధ మాదకద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారని 2020లోనే తెలిపారు. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఆందోళన, ఎవరో తరుముకొస్తున్నట్లు భయం, ఏదో కోల్పోయినట్లు లోటు ఫీల్ అవ్వటం, చదువు మీద ఆసక్తి తగ్గటం, తమలో తామే మాట్లాడుకోవడం,శూన్యంలోకి చూస్తూఉండడం, ఒంటరిగా ఉండటానికి ఇష్టపడటం, తనకు వచ్చిన ఫోను రహస్యంగా మాట్లాడటం, గుండెదడ పెరగడం, రక్తపోటు పెరగటం లేదా తగ్గడం, అనవసరమైన వాటికి అరవటం, అసహనం, నిద్రలేమి, బాంధవ్యాలకు విలువ ఇవ్వకపోవడం, కళ్లకింద చర్మం నలుపుగా మారటం, కాళ్ల చేతులలో వణుకు కనిపిస్తాయి. కేంద్ర నాడీవ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. తద్వారా శరీరంలోని అవయవాల పనితీరు దెబ్బతింటుంది. పిల్లల ప్రవర్తనలో మార్పు గమనించిన మీదట, మత్తు వినియోగం రూఢీచేసుకొన్న వెంటనే చికిత్స చేయించాలి. మొదటిగా మానసిక నిపుణునితో కౌన్సిలింగ్ ఇప్పించాలి. కొందరి విషయంలో కౌన్సిలింగ్ పలుమార్లు అవసరం పడొచ్చు. దీని వలన తాము కోల్పోయినదేమిటో తెలుసుకొంటారు.తన ప్రవర్తన వలన కన్న తల్లిదండ్రులు హతాశులై ఎంత తల్లడిల్లినారో,తన తోబుట్టువులకు ఎంత అవమానం జరిగిందో ఇరుగు పొరుగు వారు తమనెంత చిన్న చూపు చూస్తున్నారో, సమాజంలో తమ ప్రతిష్ట ఎంతగా దిగజారిందో, నావలన నా వాళ్లు ఇంత బాధ పడుతున్నారా? ఈ రోతను వదిలించుకొని మంచిగా బతకాలి అని ఆత్మపరిశీలన చేసుకొనే విధంగా కౌన్సిలింగ్ ఉంటుంది. ఆ పిమ్మట మెడికల్ ట్రీట్మెంట్ ఉంటుంది.ట్రీట్మెంట్ తీసుకోవడానికి వచ్చే వారిలో కేవలం 10 శాతం మాత్రమే మనసా, వాచా కర్మణా ఈ వ్యసనం నుండి బయటపడాలని దృఢమైన నిశ్చయంతో ఉంటారు. వీరికి శాస్త్రీయంగా వైద్యం అందిస్తే ఆ రొంపి నుండి బయటపడి కొత్త నాణెము వలే మెరుస్తూ నూతన జీవితానికి తెరతీస్తారు. ట్రీట్మెంట్‌కువచ్చే మిగిలిన తొంభైశాతం మంది మాత్రం మానసికంగా చికిత్సకు సంసిద్ధులు కారు. వారికి తల్లిదండ్రులు బలవంతంగా ట్రీట్మెంట్ ఇప్పిస్తారు. ఈ సందర్భాలలో ఎటువంటి ట్రీట్మెంట్ అయినా సత్ఫలితాలను ఇవ్వలేదు. ఎంతటి అధునాతనమైన కారు ఉన్నప్పటికీ,ఆ కారు పరుగులిడటానికి రహదారి కావల్సిందేగా.అలాగే వ్యసనంనుండి విముక్తికి ట్రీట్మెంట్ సజావుగా సాగాలంటే రోగి మానసికసన్నద్ధత అతిప్రధానమైన అంశం.ఇది అంతర్జాతీయ సమస్య. ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వీడియో, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా, మాదకద్రవ్యాల దురలవాట్లపై అవగాహన సదస్సులునిర్వహించాలి. చికిత్సకంటే నివారణ మేలు.దీన్ని అందరూ పాటించాలి. ●

# మా అన్న యువరాజైతే ఆయన చక్రవర్తి..

## మోడీకి ప్రియాంక కౌంటర్

**బనస్‌కాంత, మే 4:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన సోదరుడు రాహుల్‌గాంధీని యువరాజుగా సంబోధిస్తుండటంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం రాహుల్ 4,000 కిలోమీటర్లు పాద యాత్ర చేస్తే ప్రధాని మోడీ తన రాజభవనంలో కూర్చుని రైతుల దుస్థితిని పట్టించుకోవడం లేదని గుజరాత్‌లోని బనస్‌కాంతలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు. 'నా సోదరుడిని ఆయన షెహజాదా అని పిలుస్తారు. నా సోదరుడు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలను కలుసుకున్నారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మరోవైపు, మన చక్రవర్తి నరేంద్ర మోడీ రాజభవనాల్లో ఉంటారు. నిస్సహాయ



రైతులు, మహిళల అవస్థలు ఆయనకు ఏ విధంగా అర్థం అవుతాయి? అధికారం ఆయన చుట్టూ ఉంది. ఆయన చుట్టూ ఉంటే వాళ్ల ఆయనను చూసి భయపడి పోతుంటారు. ఎవరూ ఆయనకు ఒక్క మాట కూడా చెప్పలేరు. ఎవరైనా ఒకవేళ తన గొంతు వినిపించాలను కున్నా వారి గొంతు అణగదొక్కేస్తుంటారు' అని ప్రియాంకగాంధీ చెప్పారు. ప్రధానమంత్రి బడా వ్యక్తుల గురించే పట్టిం చుకుంటారు కానీ సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కరలేదని ప్రియాంక విమర్శిం చారు. గుజరాత్ ప్రజలు మోడీ గౌరవించిన ఆయనకు అధికారం కట్టబెట్టారని, కానీ ఆయన బడా వ్యక్తుల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. మోడీ కనీసం ఒక్క రైతునైనా కలుసుకోవడం మీరు ఎప్పుడైనా చూశారా? వారిని కలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఎన్నికలు ముంచుకొచ్చి, తమకు ఓట్లు రావని తెలుసుకున్న తరువాత ప్రధాని మోడీ చట్టాలను మార్చుస్తామంటున్నారని ఆక్షేపించారు.

**రాజ్యాంగాన్ని మార్చే యత్నం**

భారత రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కోరు కుంటోందని ప్రియాంక ఆరోపించారు. 'ప్రజలకు రాజ్యాంగం హక్కులు ప్రసాదించింది. అన్నింట కంటే పెద్ద హక్కు ఓటు హక్కు. రిజర్వేషన్ హక్కుతోపాటు ప్రశ్నించే హక్కు. అంబేద్కర్ చేసే హక్కు దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించింది. అందువల్లే రాజ్యాంగాన్ని మారుస్తామంటూ బిజెపి నేతలు చెబుతున్నారు. ఇది కచ్చితంగా ప్రజల హక్కులను ఊడలా కొట్టడమే అవుతుంది' అని ప్రియాంక విమర్శించారు. ప్రపంచంలోనే విలక్షణ వ్యక్తిత్వం కలిగిన మహాత్మాగాంధీ ఈ గుజరాత్ గడ్డపైనే పుట్టారని, సర్దార్ పటేల్, వీర్ రాంజీదన లక్షి కూడా ఇక్కడే జన్మించారని గుర్తు చేశారు. బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం కోసం ఎందరో గొప్ప వ్యక్తు లు పోరాటం చేశారని, దేశ విముక్తి తర్వాత రాజ్యాంగాన్ని ప్రసాదించారని, రాజ్యాంగం గొప్ప తనాన్ని అందరూ గుర్తించాలని కోరారు.

# 'పోల్' పదనిసలు




ప్రజలందరు ఓటింగ్‌లో పాల్గొనడం కోసం సూరత్‌లో చేపట్టిన 'ఓటరు చైతన్య కార్యక్రమం' దృశ్యం

## అఫ్ఘాన్ దౌత్యవేత్త బంగారం స్మగ్లింగ్

### ముంబయి ఎయిర్‌పోర్టులో డిఆర్‌ఐ పట్టివేత

**ముంబయి,మే 4:** అఫ్ఘాన్ దౌత్యవేత్త జకియా వార్దక్‌ను ఏప్రిల్ 25న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబయి విమానాశ్రయంలో కస్టడీలోకి తీసుకుంది.18.6కోట్ల విలువైన 25కిలోల బంగారాన్ని ఆమె దుబాయ్ నుంచి భారత్‌కు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నం చినట్టు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నివేదిక ప్రకారం ఏప్రిల్ 25న వార్దక్ బంగారాన్ని అక్రమంగా తరలి స్తున్నట్టు సమాచారం అందుకున్న అధికారులు విమానాశ్రయంలో సిబ్బందిని మోహరించారు. అఫ్ఘాన్ దౌత్యవేత్త సాయంత్రం 5.45గంటల సమయంలో కొడుకుతో కలిసి ఎమిరేట్స్ విమా నంలో దుబాయ్ నుంచి ముంబయికి చేరుకు న్నారు.కస్టమ్స్‌కు ప్రకటించాల్సిన అవసరం ఉన్న సామాన్లను తాము తీసుకువెళ్లట్లేదని పేర్కొంటూ వారు గ్రీన్ ఛానల్‌ను ఉపయో గించారు. అనంతరం తనిఖీలు నిర్వహిస్తుండగా ఆమె దుస్తుల్లో దాచిన బంగారు కడ్డీలు బయ టపడ్డాయి. వార్దక్ కుమారుడిని సైతం తనిఖీ చేశారు. అఫ్ఘాన్ దౌత్యవేత్త తీసుకెళ్తున్న బం గారానికి సంబంధించిన పత్రాలు సమర్పించ మని అధికారులు కోరారు. కాగా ఎటువంటి పత్రాలు సమర్పించకపోవడంతో వారు బంగా రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేశారు. అత్యున్నత పదవిలో ఉన్నందున అధికారులు జకియా వార్దక్‌ను అరెస్టు చేయలేదు.

# మీ ఓటు అవినీతి కాంగ్రెస్‌ను మట్టుబెట్టింది..

## జార్ఖండ్ వేదికగా మోడీ ఘాటు విమర్శలు!

**రాంచీ, మే 4:** లోక్‌సభ ఎన్నికల వేళ అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పరస్పర ఆరోపణలతో రాజకీయాల్ని హీటెక్కిస్తున్నాయి. ఎన్నికల ప్రచా రంలో భాగంగా శనివారం జార్ఖండ్ పాలము లోని ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్,జేఎంఎం నేతలపై విరుచుకు పడ్డారు. ఆయన మాట్లాడుతూ ఒక్క ఓటు అవినీతి మయమైన కాంగ్రెస్‌ని అధికారం ఉంచి తొలగించేలా చేసిందని విమర్శించారు.అదే ఓటు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిం చిందని, జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370రద్దుయ్యేల చేసిందని,శత్రువులదాన్ని తరిమిపెట్టిందని అన్నా రు. ఇది అమరవీరుడు నీలాంబర్ పీతాంబరుడి భూమి 2014లో మీ ఓటు ప్రజాస్వామ్యాన్ని



ప్రపంచానికి పరిచయం చేసింది. కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వాన్ని తొలగించింది. మీ ఓటు విలువ గుర్తించండి జార్ఖండ్,ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లలో నక్సలైట్లు విస్తరిస్తు న్నారు వారి దాడుల్లో చాలా మంది తల్లులు పిల్లలను కోల్పోయారు. మిగిలిన వారు ఆయుధాలు పట్టుకుని అడవి వైపు పరుగెత్తి నక్సలిజానికి ప్రభావిత మ య్యారు.మీ ఓటు అలాంటి వారందరినీ రక్షిం చింది. వారి తల్లుల ఆశలను నెరవేర్చింది. 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న నేను ముఖ్య మంత్రిగా, ప్రధానిగా పని చేశారు. ఇప్పటి వరకు నాపై ఎలాంటి అవినీతి మరకలేదు. నాకు సొంత ఇల్లులేదు సైకిల్ లేదు. అవినీతి జేఎంఎం, కాంగ్రెస్ నాయకులు అక్రమ ఆస్తులు తమ పిల్లలకోసం కూడబెట్టారు. అలాంటి వారికి రాన్నున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. జార్ఖండ్‌లో బిజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి అని మోడీ ప్రజలనుద్దేశించి కోరారు. జార్ఖండ్‌లో 14లోక్‌సభ స్థానాలు న్నాయి. రాజధాని రాంచీలో మే 25న పోలింగ్ జరగనుంది. మే 13, 20, 23,జూన్ 1తేదీలో ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెల్లడి కానున్నాయి.

## నాలుగు స్థానాల్లో 17 మంది కోటీశ్వరులు

### ఒడిశా నియోజకవర్గాల్లో బిలియనీర్ల బాహాబాహీ

**భువనేశ్వర్, మే 4:** ఒడిశా లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 17 మంది కోటీశ్వ రులున్నారు. మొత్తం 37 మంది అభ్యర్థుల్లో 17మంది సిరిసంపదలున్నవారే. బిజెపికి చెందిన మాళవికాదేవి అందరికంటే సంపన్న రాలిగా నమోదయ్యారు. 41.89 కోట్ల ఆస్తు లున్నట్లు చూపించిన ఆమె కలహండి స్థానం నుంచి పోటీచేస్తున్నారు. అతితక్కువ సంపద కలిగి అభ్యర్థిగా సూర్యోదయ(ఎస్) ఎస్‌యుసి అభ్యర్థి ప్రమీలా పూజారి 20,625 రూపాయలు న్నట్లు తెలిపారు. ఆమె కోరాపుట్‌స్థానంనుంచి పోటీలో ఉన్నారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఏడిఆర్ ఈ వివరాలను వెల్లడించింది. మొత్తం 37 మంది అభ్యర్థులు నబరంగ్‌పూర్, బెర్హంపూర్, కోరాపుట్, కలహండి లోక్‌సభ నియోజకవర్గాల్లో పోటీచేస్తున్నారని, వారిలో 17 మంది అంటే 46 శాతం ఒది అభ్య ర్థులు వారి ఆస్తులు సుమారు కోటిరూపా యలకు పైగానే ఉన్నట్లు వెల్లడించారు. బిజెపి, బిజెడి అభ్యర్థులు నాలుగు లోక్‌సభ స్థానాల్లో ఉన్నవారు కోటీశ్వరులే. కాంగ్రెస్ నామినీలు, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు, ఒకరు భారతీయ బికాస్ పరిషద్‌కు చెందిన వారుంటే మరొకరు నవభారత నిర్మాణ సేవా పార్టీనుంచి ఉన్నారు. వీరందరి ఆస్తులు కోటికి పైగానే ఉన్నాయి. మాళవికాదేవి తర్వాత బెర్హంపూర్ స్వతంత్ర అభ్యర్థి వి.చంద్రశేఖర్ ఆస్తులు 28.70 కోట్లు ఉన్నాయి. భారతీయ బికాస్ పరిషద్ నామినీ బెర్హంపూర్ అభ్యర్థి



దాలాబెహెరా కూడా 10.30 కోట్లఆస్తులతో మూడోస్థానంలో ఉన్నారు. కోరాపుట్ ఎస్‌యు సిఐ స్థానంలో ఉన్న ఎస్‌యుసిఐ(సి) అభ్యర్థిని ప్రమీలా పూజారి పేద అభ్యర్థిగా నిలిచారు. తన ఆస్తులు కేవలం 20,625 మాత్ర మేనన్నారు. ప్రదీప్‌కుమార్ పాణిగ్రాహి బిజెపి అభ్యర్థిగా బెర్హంపూర్‌లో ఉన్నారు. ఆయనకు ఎక్కువ అప్పులు అంటే 3.82 కోట్లవరకూ ఉన్నట్లు వెల్లడించారు. అలాగే 14 మంది అభ్యర్థులువారి విద్యార్హతలు ఐదునుంచి 12 తరగతులవరకూమాత్రమే చదువుకున్నట్లు తెలిపారు. 22 మంది అభ్యర్థులు పట్టభద్రులు గాను, ఒకఅభ్యర్థి కేవలం తాను అక్షరా స్యుడి ని మాత్రమేనని వెల్లడించారు. 37 మందిలో ఏడుగురు మహిళా అభ్యర్థులున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో పది మంది 25నుంచి 40 ఏళ్లమధ్య వయసు వారుంటే 23 మంది 41 నుంచి 60 ఏళ్లలోపు ఉన్నారు. నలుగురు అభ్యర్థులవయసు 61 నుంచి 70ఏళ్లమధ్యలో ఉంది. మొత్తం ఏడుగురు అభ్యర్థులుతమపై క్రిమినల్‌కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్ల డించినట్టు ఏడిఆర్ నివేదిక విడుదల చేసింది.

# వలసదారులకు భారత్ తలుపులు తెరిచే ఉన్నాయి

## బైడెన్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ కౌంటర్!



**న్యూఢిల్లీ, మే 4:** విదేశీ వలసదారులను తమ దేశంలోకి అనుమతించేందుకు భారత్ భయ పడుతుందని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఖండించారు. చైనా, రష్యా, జపాన్‌లది అదే పరిస్థితి అంటూ బైడెన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అయితే భిన్న సమాజాలకు చెందిన పౌరుల కోసం భారత్ తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉన్నాయని ఎస్. జైశంకర్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. ఆదేవిధంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడటం లేదని స్పష్టం చేశారు. 'భారత్ చాలా ప్రత్యేకమైన దేశం. వాస్తవానికి ప్రపంచ చరిత్రలోనే ఎటువంటి దాపరికం లేని సమాజం. వివిధ దేశాల నుంచి వ్యక్తులు ఇక్కడికి వస్తారు. వారి కోసం దేశం తలుపులు ఎల్లప్పు డూ తెరిచే ఉన్నాయి. వారికి సదా స్వాగతం పలుకుతున్నాయి' అని జైశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా 'పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ)' ప్రస్తావిస్తూ.. వేరే దేశాల్లో కష్టాల్లో ఉన్న ప్రజలు భారత్‌లోకి అడుగుపెట్టేందుకు ఈ చట్టం అవకాశం కల్పించిందని తెలిపారు. దేశ స్వాగతపూర్వక ధోరణిని ఇది చాటుతోందన్నారు. అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో కొనసాగు తున్న ఇజ్రాయెల్ వ్యతిరేక నిరసనల గురించి మాట్లాడుతూ పాశ్చాత్య మీడియాలోని ఓ వర్గం ఈ అంశంపైనేకేవలం పక్షపాతం ప్రదర్శి స్తోందని విమర్శించారు.ఇది సైద్ధాంతికపరమైన చర్యేనని, నిష్పాక్షిక రిపోర్టింగ్‌కాదన్నారు. ప్రపంచ పరిణా మాలను రూపొందించాలని ఈ వర్గం కోరుకు టోందని, ఈ క్రమంలోనే ఢిల్లీని కూడా లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. ఇదిలాఉండగా మిత్రదేశాలైన భారత్, జపాన్‌లను తక్కువ చేసే లా బైడెన్‌చేసిన వ్యాఖ్యలపై శ్వేతసౌధం ఇప్పటికే వివరణ ఇచ్చింది. ఆయనకు ఆయా దేశాలపై అమితమైన గౌరవం ఉందని, ఆ వ్యాఖ్యలు విశాల దృక్పథంతో చేసినవని పేర్కొంది.

## 2024 లోక్‌సభ ఎన్నికల్లో

# 9 లక్షల మందికి ఉపాధి



**న్యూఢిల్లీ, మే 4:** దేశంలో ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ రెండు దశల్లో పూర్తయింది. ఇంకా అయిదు దశల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఏప్రిల్ 19న మొదలైన ఎలక్షన్స్ జూన్1తో ముగియనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రానున్నాయి. 7 దశల్లో జరుగుతున్న ఎన్నికలు ఎంతో మందికి తాత్కాలికంగా ఉద్యోగాలు కల్పిస్తాయని నిపు ణులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సుమారు 9 లక్షల మంది తాత్కాలికంగా ఉపాధి పొందనున్నట్లు వర్క్ ఇండియా సిఇఒ, కో ఫౌండర్ నీలేష్ డంగార్కర్ పేర్కొ న్నారు. బూత్ లెవెల్ పోలింగ్ బూత్ అధికా రులు, డ్రైవర్లు, సెక్యూరిటీ సిబ్బంది, డేటా ఎంట్రీఆపరేటర్లు, ట్రాన్స్‌పోర్ట్ కో ఆర్డినేటర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ వంటి ఉద్యోగాలు ఉంటాయి. ఎలక్షన్ సమయంలో అందుబాటు లోకి వచ్చే ఈ తాత్కాలిక ఉద్యోగాలు జాబ్ మార్కెట్‌ను ఎప్పుడూ చేస్తాయా అనే ప్రశ్నకు టీమ్‌లీజ్ సర్వీసెస్ సిఇఒ. కార్తీక్ నారాయణ్ సమాధానమిచ్చారు. లాజిస్టిక్స్, ఈకామర్స్ రంగాలపై ఈ తాత్కాలిక ఉద్యో గాల ప్రభావం కొంత ఉంటుందని ఆయన అన్నారు. జీనియస్ కన్సల్టెంట్స్ యాదవ్ మాట్లాడుతూ 1,00,000 మందికి పైగా తా త్కాలిక కార్మికులు కూడా ఎలక్షన్స్ సమయం లో అవసరమని పేర్కొన్నారు. ఫుడ్ క్యాట రింగ్, వాహనాల నిర్వహణ, షెడ్యూల్లు, పోస్టర్లు, మైక్రోఫోన్‌ల వంటి ప్రచార సామగ్రి ని నిర్వహించడం సమావేశ నిర్వాహణలో సహాయంచేయడం వంటి వాటిలో వీరు కీలక పాత్ర పోషిస్తారు. ఎలక్ట్రీషియన్లు, క్లీనర్లు, సోషల్ మీడియా క్యాంపెయినర్లు, ఈవెంట్ మేనేజర్లు,కంటెంట్ రైటర్లు, కంటెంట్ క్రియే టర్లు వంటి ఉద్యోగాలకు 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో చాలా డిమాండ్ ఉందని కూడా యాదవ్ పేర్కొన్నారు. వీరి జీతాలు రూ.15000 నుంచి రూ.40000 వరకు ఉంటుందని స్పష్టం చేశారు.

# వారంలో అంగీకరిస్తే సరే.. లేకపోతే రఫాపై దండయాత్రే

## కాల్పుల విరమణ ప్రతిపాదనపై హమాస్‌కు ఇజ్రాయెల్ అల్టిమేటం

**వాషింగ్టన్, మే 4:** గాజా కాల్పుల విరమణ అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఈజిప్టు, ఖతార్ తెర వెనుక ప్రయత్నాలు చేస్తుంటే విరమణకు అంగీకరించాల్సిన హమాస్, ఇజ్రాయెల్ పరస్పరం హెచ్చరికలు జారీ చేసుకుంటున్నాయి. శాశ్వత కాల్పుల విరమణను హమాస్ కోరుతుంటే ఇజ్రాయెల్ అందుకు ససేమిరా అంటోంది. 40 రోజుల కాల్పుల విరమణ, 33 మంది బందీల విడుదల ప్రతిపాదనే తమకు అంగీకారయోగ్యమని చెబుతోంది. దాన్నే హమాస్ ముందు ఉంచింది. ఇప్పుడు ఈ ప్రతిపాదనపై ఇజ్రాయెల్ తాజాగా హమాస్‌కు అల్టిమేటం జారీ చేసింది. ఈ విషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక పేర్కొంది. వారం రోజుల్లో తాము చేసిన ప్రతిపాదనను అంగీకరించాలని, లేకపోతే గాజాలోని రఫా నగరంపై దండయాత్ర ఖాయమని హమాస్‌కు టెల్ అవీవ్ స్పష్టం చేసినట్లు ఆ పత్రిక తన కథనంలో తెలిపింది. ఈజిప్టు సరిహద్దుల్లో ఉన్న



రఫా ప్రస్తుతం 12 నుంచి 13 లక్షల మంది వరకు పాలస్తీనియన్లు ఉన్నారు. వీరిలో చాలా మంది ఇజ్రాయెల్ దాడులతో ఉత్తర గాజా నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చిన వారే. రఫాలోని హమాస్ ఉగ్రవాదులు దాక్కొన్నారని టెల్ అవీవ్ భావిస్తోంది. వీరిని మట్టుబెడితే గతేడాది అక్టోబరు 7న తమ పౌరులపై హమాస్ చేసిన దాడికి ప్రతీకారం పూర్తవుతుందన్న భావనలో ఉంది. రఫాపై దాడి జరిగితే భారీ సంఖ్యలో పాలస్తీనియన్ పౌరులు చనిపోయే అవకాశం ఉందని అమెరికా సహా అంతర్జాతీయ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. అందుకే కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలని ఇరుపక్షాలను ఒత్తిడి చేస్తున్నాయి. ఇప్పటికే ఇజ్రాయెల్ ప్రతీకార దాడుల్లో 34 వేల మందికిపైగా పౌరులు చనిపోయారని గాజా ఆరో గ్యమంత్రిత్వశాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ తాజా హెచ్చరిక కాల్పుల విరమణ చర్చలను ఏ దిశకు తీసుకెళుతుందోనన్న భయం ఇప్పుడు అందరినీ వెంటాడుతోంది. ఇజ్రాయెల్ ప్రతిపాదనలు ఇప్పటికే వీదేశాల్లో ఉన్న హమాస్ నాయకత్వానికి అందాయి. దీనిపై ఆ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఒప్పంద వివరాలు స్పష్టంగా లేవని కొందరు అంటు న్నారు.

కాల్పుల విరమణ శాశ్వతంగా ఉండాలని కొందరు పట్టుబడుతున్నారు. గాజా సొరంగాల్లో తలదాచుకుంటున్న యాహ్యా సిన్వార్ లాంటి హమాస్ సీనియర్ నేతలు ఇంకా ఇజ్రాయెల్ ప్రతిపాదనపై స్పందించలేదు. రాన్నున్న రోజుల్లో కైరోలో ఈ ప్రతిపాదనపై చర్చలు జరిగే అవకాశం ఉంది.

## 17 మంది రోగులను హత్య చేసిన నర్సుకు 700 యేళ్ల జైలుశిక్ష

**వాషింగ్టన్, మే 4:** తాను పనిచేసే ఆసుపత్రిలో చేరిన రోగులకు అధిక మోతాదులో ఇన్సులిన్ ఇస్తున్న అమెరికాలోని ఓ నర్సుకు అక్కడి కోర్టు శనివారం 700 ఏళ్ల జైలు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2020-23 మధ్యకాలంలో అమెరికాలోని పెన్సిల్వే నియాకు చెందిన నర్సు హీథర్ ప్రెస్‌డీ (41) వివిధ ఆరోగ్య కేంద్రాల్లో పని చేసింది. ఆ సమయంలో ఆమె ఆసుపత్రికి వచ్చే రోగులకు మోతాదుకు మించిన ఇన్సులిన్ ఇంజక్ట్ చేసేది. అలా ప్రెస్‌డీ 22 మందికి అధిక మొత్తంలో ఇన్సులిన్ ఇచ్చింది. దానివల్ల 17 మంది రోగులు మరణించారు. తాను మూడు హత్యలు, 19 హత్యాయత్నాలు చేసినట్లుగా నిందితురాలు నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. ఇద్దరు రోగులను చంపినందుకు ఆమెపై తొలుత గత ఏడాది మేలో అనుమతి వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. కేసు విచారణ సమయంలో భాగంగా నర్సు ఇదే విధంగా మరికొందరి మరణానికి కారణమయినట్టు తేలింది. గతంలో ఆమెతో కలిసి పనిచేసిన సహోద్యోగులను పోలీ సులు విచారించారు. ఆమె రోగులతో దురుసుగా ప్రవర్తించేదని తరచూ వారిని అవమానించేలా మాట్లాడేదని వారు పేర్కొన్నారు.

## రాయ్‌బరేలిలో గెలిస్తే వయనాడ్‌ను వదిలేస్తారా?


### వయనాడ్ ఓటర్ల సందేహం..

**తిరువనంతపురం, మే 4:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాయ్‌బరేలీ నుంచి నామి నేషన్ వేయడంపై వయనాడ్ ప్రజలు ఆస క్తికర కామెంట్స్ చేస్తున్నారు. తప్పేముంది రాహుల్ ఇండియా కూటమిలో అగ్రనేత అని ఒకరు అనగా రాయ్‌బరేలీలో గెలిస్తే వయనాడ్ సీటును రాహుల్ వదిలేస్తారని మరొకరన్నారు. అయితే రాహుల్ వయనాడ్ ను వదిలేయడం తమకు అంత మంచిది కాదని చెప్పారు. రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని రాహుల్‌గాంధీ తీసు కున్న నిర్ణయం ఇండియా కూటమికి మేలు



చేస్తుందని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేత కున్హలికుట్టి అన్నారు. ప్రధాని మోడీ కూడా గతంలో రెండు సీట్లలో పోటీచేశారని గుర్తు చేశారు.

## రాహుల్ గాంధీపై పోస్టు.. వివరణ ఇచ్చిన చెస్ లెజెండ్ కాస్పరోవ్!



**న్యూఢిల్లీ, మే 4:** ముందు రాయబరేలీ గెలుపు రాహుల్ గాంధీ ఉద్దేశించి తాను చేసిన పోస్టుపై గ్యారీ కాస్పరోవ్ వివరణ ఇచ్చారు.ఎన్నికల రాహుల్ గాంధీ తన పోస్‌లోను చదివి తెలిపారు. ఇటీవల రాహుల్ గాంధీ తన పోస్‌లోని ఆదారు.గ్యారీ కాస్పరోవ్ అన అభిమాన చెస్ క్రీడాకారుడని, అతనొక నాన్ లీనియర్ థింకర్ అని పేర్కొన్నారు. రాజకీయా లకు,వదరంగానికి దగ్గర సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. ఆటపై ఒక్కసారి దృష్టి సారిస్తే ప్రత్యర్థి పావులు సైతం మన సొంతమవుతాయన్నారు. ప్రస్తుతం రాజకీయ నాయకుల్లో తనే ఉత్తమ చెస్ ప్లేయర్ అని పేర్కొన్నారు. దీనిపై ఒక యూజర్ వ్యంగ్యంగా స్పందిస్తూ.. 'చెస్ దిగ్గజాలు కాస్పరోవ్, విశ్వనాథన్ ఆనంద్ చాలా తొందరగా ఆట నుంచి రిటైర్ అయ్యారు. వారి మన కాలంలో గొప్ప మేధావిని ఎదుర్కొనే అవకాశం రాలేదు' అని పోస్టు చేశారు. ఈ క్రమంలోనే 'ముందు రాయబరేలీలో గెలవాలి' అంటూ రష్యన్ లెజెండ్ సరదాగా వ్యాఖ్యానిం చారు. ఇప్పుడది కాస్త నెట్టింట్లో వైరల్‌ఎవ్వడంతో ఆయన వివరణ ఇచ్చారు.'నేను సరదాగా చేసిన పోస్టు ఇంత చర్చకు దారి తీస్తుందని అనుకోలేదు. నేను గతంలో చెప్పినట్లుగా నాకు అత్యంత ప్రియమైన చదరంగంలో రాజకీయాలు కన్పిస్తున్నాయని అర్థమవుతోంది' అని వ్యాఖ్యా నించారు. రాజకీయ నాయకుల్లో తానే ఉత్తమ చెస్ ప్లేయర్ అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్య లను ఎద్దేవా చేస్తూ నటుడు రణవీర్‌షోరే ఈ వీడియోను షేర్ చేశారు. దీనిని రిపోస్ట్ చేస్తూ గ్యారీ పై విధంగా స్పందించారు. రష్యాకు చెందిన 61 ఏళ్ల కాస్పరోవ్ చదరంగంలో ఎన్నో ఘనతలు సాధించారు. ఎన్నో సార్లు ఛాం పియన్‌గా నిలిచారు. 2005లో ఆటకు వీడ్కోలు పలికి ఆయన తరచూ అధ్యక్షుడు పుతిన్ నిర్ణయాలపై విమర్శలు గుప్పిస్తుంటారు ఆయన క్రెమ్లిన్‌ కారణంగా తన దేశం నుంచి పారిపోయి క్రొయే షియాలో ఉంటున్నారు. రష్యా అతనిని ఉగ్రవా దుల జాబితాలో చేర్చింది.

## ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ రాజీనామా, బిజెపిలో చేరిక



**న్యూఢిల్లీ, మే 4:** ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి పాకులమీద పాకులు తగులుతున్నాయి. గుజ రాత్‌లో అభ్యర్థి నామినేషన్ రద్దు, ఇప్పుడు తాజాగా దేశ్‌లో మరొక అభ్యర్థి విరమించుకోవడం తాజాగా ఒడిశాలో పూరీ అభ్యర్థి తనకు నిధుల కొరత ఉందని పోటీనుంచి తప్పుకోవడం వంటి సంఘటనలతో కాంగ్రెస్‌పార్టీ చిక్కుల్లో పడు తోంది. అప్పటికప్పుడు అభ్యర్థులను ఎంపిక చేయడం కూడా తలకుమించిన భారంగా మారుతోంది. తాజాగా ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అరవిందర్‌సింగ్ లవ్లీ మళ్లీ బిజెపిలోకే వెళ్లిపో యారు. బిజెపినుంచే కాంగ్రెస్‌లోకివచ్చిన ఆయన మళ్లీ బిజెపిలోకే వెళ్లారు. పైపైకి తాను బిజెపిలోకి వెళ్లడం లేదని చెబుతున్నప్పటికీ కేంద్రమంత్రి హర్‌దీప్‌సింగ్ పూరి సమక్షంలో ఆయన బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీ లోక్‌సభకు టిక్కెటుపంపిణీపై ఆయన కినుక వహించారు. ఆప్‌తోకలిసి పోటీచేయడం ఆయనకు సుతరామూ ఇష్టంలేదని ప్రకటించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గేకు రాసిన లేఖలో లవ్లీ తన కారణాలు చెపుతూ ఆప్ అవినీతికి సంబంధించినమంత్రులు అవినీతికేసుల్లో జైల్లో ఉన్నారని అలాంటి పార్టీతో పొత్తులు పెట్టుకోవ డం పట్ల జనంలో మంచిపేరు ఎలా సాధిస్తా మని, ఓటుబ్యాంకు ఎలా పెంచుకోగలమని ప్రశ్నించారు. 2015లో కూడా లవ్లీ ఢిల్లీ చీఫ్ పదవినుంచి తప్పుకున్నారు. 2017లో బిజెపిలో చేరారు. ఆ తర్వాత తొమ్మిదినెలలకే మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చారు. లవ్లీ కేంద్ర మంత్రి హర్ దీప్‌సింగ్ పూరీ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధానకార్యదర్శి వినోద్ తావ్డే, ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్ దేవాలు కూడా ఉన్నారు. లవ్లీతో పాటు మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజ్‌కుమార్‌చౌహాన్, నసీబ్‌సింగ్, నీరజ్ బసోయా, మాజీయువ కాంగ్రెస్ అధ్యక్షుడు అమిత్‌మాలిక్‌లు కూడా బిజెపిలో చేరారు.

## కాంగ్రెస్‌కు టిక్కెట్ తిరిగి ఇచ్చేసిన పూరీ లోక్‌సభ అభ్యర్థి



**భువనేశ్వర్, మే 4:** ఒడిశాలోని పూరీ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సుచరిత మొహంతి పోటీకి నిరాకరించారు. పార్టీ టిక్కెట్ తిరిగి ఇచ్చేశారు. ప్రచారానికి అవసరమైన నిధులు ఇవ్వడంలో పార్టీ నిరాకరించడమే ఇందుకు కారణం. నిధుల లేమి తన నియోజక వర్గంలో ప్రచారంపై తీవ్రంగా పడిందని పేర్కొంటూ ఎఐసిసి ప్రధాన కార్యదర్శికే.సి వేణు గోపాల్‌కు ఆమె ఈ-మెయిల్ చేశారు. మొహంతి కాంగ్రెస్ మాజీ ఎంపీ బ్రజమోహన్ మొహంతి కుమార్తె.'నేను వృత్తి పరంగా జీతంతో బతికే జర్నలిస్టును. పదేళ్లక్రితం రాజకీయాల్లోకి వచ్చాను ప్రచారం కోసం నా దగ్గర ఉన్నదంతా ఇప్పుడు పబ్లిక్ డొనేషన్ డ్రైవ్ చేపట్టినా పెద్దగా ప్రయోజనం లేకపోయింది. దీంతో ప్రచార ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నించాను పూరీలో విజయవంతంగా ప్రచారం సాగించడానికి నిధుల కొరత ఉందనేది మాత్రం సుస్పష్టం.నిధులు లేకుండా పూరీలో ప్రచారం సాగించడం ఎంతమాత్రం సాధ్యం కాదు.ఈ కారణంగానే పార్టీలోక్‌సభ టిక్కెట్‌ను వెనక్కి తిరిగి ఇచ్చేస్తున్నా' అని ఏఐసీసీకి పంపిన ఈ-మెయిల్‌లో సుచరిత ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌కు విధేయ కార్యకర్తగానే కొనసాగుతానన్నారు, తన నేత రాహుల్ గాంధీ అని ఆమె స్పష్టం చేశారు. పూరీ నియోజకవర్గంలో సంబిత్ పాత్రను తమ అభ్యర్థిగా బిజెపి నిలబెట్టగా, ముంబై మాజీ పోలీసు కమిషనర్ అరూప్ పట్నాయక్ బిజెడి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు.

## ఆచూకీలేని కాంగ్రెస్‌నేత మృతదేహం లభ్యం

**చెన్నై, మే 4:** రెండురోజులుగా ఆచూకీలేని తమిళనాడు కాంగ్రెస్ నాయకుని మృతదేహం ఆయన సొంత వ్యవసాయ క్షేత్రంలో బయటపడింది. దీనితో పోలీసులు ఆయన మృతికి గల కారణాలపై దర్యాప్తు ముమ్మరంచేశారు. మూడు ప్రత్యేకబృందాలు ఆయన మృతికిగల కారణాలను అన్వేషిస్తున్నాయి. కెపికె జయకుమార్ తిరునెల్వేలి కాంగ్రెస్ కీలక నాయకుడు. కాంగ్రెస్‌పార్టీ తిరునెల్వేలి తూర్పుజిల్లా అధ్యక్షుడుగా కూడా ఉన్నారు. గడచిన రెండురోజులనుంచి ఆయన కనిపించకపోవడంతో ఆయన కుమారుడు మరుసటిరోజే ఫిర్యాదు కూడా చేసారు. జయకుమార్‌మృతదేహం వద్దమృతికి గలకారణాలు చెపుతున్న లేఖను కూడా స్వాధీనంచేసుకున్నారు. అయితే ఈ లేఖ ఆతనే రాసిందా లేదా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాజకీయ కక్షల లేక వ్యక్తిగతంగా ప్రత్యర్థులున్నారా అన్నది తేలాల్సి ఉంది. అలాగే వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలోకూడా దర్యాప్తుచేస్తున్నామని,మూడుప్రత్యేక బృందాలు ఈకేసులో రంగంలోనికిచేస్తున్నట్టు జిల్లా ఎస్‌పి వెల్లడించారు. ప్రస్తుతానికైతే ఉన్న ఆయన మృతదేహాన్ని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.



# రోహిత్ వేముల కేసుపై పునర్విచారణ

## ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన వేముల రాధికకు హామీ

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుతూ ఆత్మహత్య చేసుకున్న రోహిత్ వేముల కేసును పునర్విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం వేముల రోహిత్ తల్లి రాధిక ముఖ్యమంత్రిని కలిసి పోలీసులు కేసును క్లోజ్ చేయడం నిందితులను కాపడటమే అవుతుందని విన్నవించారు. ఎనిమిదేళ్ల క్రితం రోహిత్ ఆత్మహత్య కాదని ఇందులో హెచ్‌సియు వీసి అప్పారావు, బిజెపి కిలకనేతలైన బండారు దత్తాత్రేయ, స్మృతిఇరానీ వేధింపులే కారణమని రోహిత్ అనుకూల విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేశాయి. పోలీసులు మాత్రం ఆ కోణంలో విచారణ జరప లేదనీ, గత ప్రభుత్వం కావాలనే ఈ కేసు విచారణను తప్పుదోవ పట్టించందని వేముల రాధిక ఆరోపించారు. కేస్ క్లోజ్‌చేయడం వెనుక ఆనాటి ప్రభుత్వం హస్తమే ఉండిఉంటుందని అనుమానాలు ఆమె వ్యక్తం చేశారు. రోహిత్ కులంపై కూడా పోలీసులు ఇచ్చిన రిపోర్టును కూడా సమీక్షించాలని సెంట్రల్ యూనివర్సిటీలో చనిపోయిన రోహిత్ కేసును క్లోజ్ చేయకూడదని ఆమె కోరారు. రోహిత్ వేముల కేసులో ప్రధానంగా నిందితులైన ఎబివిపి విద్యార్థి నాయకులు రోహిత్ కేసు క్లోజ్ చేసిన నేపథ్యంలో మాపై ఉన్న కేసులు కొట్టి వేయాలని పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రోహిత్ దళితుడే అని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి డిజిపితో మాట్లాడి క్లోజింగ్ రిపోర్టు ఎలా ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఈ కేసును మళ్ళీ రీ ఓపెన్ చేయాలని డిజిపికి ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## పోరిక లక్ష్మీబాయి మృతికి సిఎం సంతాపం

**హైదరాబాద్, మే 4,ప్రభాతవార్త:** మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ తల్లి లక్ష్మీబాయి (100) మృతి పట్ల టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేశారు. శనివారం మధ్యాహ్నం వరంగల్ అరవింద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ లక్ష్మీబాయి మృతి చెంద డంతో వారి కుటుంబానికి తీరనినష్టం జరిగిందని సిఎం సంతాప సందేశంలో పేర్కొన్నారు. లక్ష్మీబాయి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా, ఆదివారం వరంగల్‌లో అత్యక్రియలు జరుగుతాయి. లక్ష్మీబాయి మృతి చెందారని తెలిసి చాలా బాధపడ్డానని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తంచేశారు. ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జలగం రాజనీతిజ్ఞత ఆచరణ యోగ్యం

### జలగం వెంగళరావు జయంతి సందర్భంగా గాంధీభవన్ నివాళి

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** అవిభక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన జలగంవెంగళరావు జయంతి సందర్భంగా శనివారం గాంధీభవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ వెంగళరావు చిత్రపటంకు పూలమాల వేసి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. జలగం వెంగళరావు హాయంలో పెద్దఎత్తున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినారని ఆయన తెలిపారు. ఏఐసిసి మీడియా కో ఆర్డినేటర్ సుజతాపాల్ కుమార్‌రావు కూడా పాల్గొని వెంగళరావు పాలనకాలంలో వున్న పరిస్థితులను ఆయన రాజనీతిజ్ఞతతో వ్యవహరించిన తీరును ముందు తరాలకు ఆచరణ యోగ్యం అని ఆనాటి సంఘటనలు మననం చేసుకున్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటమి ఖాయం

### బిజెపి, కాంగ్రెస్ కంటే బిఆర్ఎస్‌కే ఎక్కువగా సీట్లు

### కెసిఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

### మీట్ ది ప్రెస్‌లో హరీశ్‌రావు ప్రకటన

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 4, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుందని, రివర్స్ గేర్‌లో పోతున్న కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీల కంటే బిఆర్ఎస్‌కు ఎక్కువగా సీట్లు వస్తాయని చెప్పారు. కా ంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేశాకే లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాండు పేపర్ బౌన్స్ అయిందని, అందుకే ప్రజలు శిక్ష వేయాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. ఢిల్లీకి మూటలు పంపడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలుపై, పరిపాలనపైన లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్‌ను గౌరవించకుండా ఆయన కళ్ళు పికుతామని, పేగులు మెడలో వేసుకుంటామని, సిఎం రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు.




మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న టి.హరీశ్‌రావు

కెసిఆర్ పరిపాలన వికేంద్రీకరణ కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేస్తామని అంటున్నారని, ఇదేనా ముందుకు పోవడమంటే ? అని హరీష్‌రావు ప్రశ్నించారు. ప్రజా పాలనలో మూడున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఎన్ని పరిష్కారించారో ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడమే పనిగా రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని, పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకమని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం వాటినే ప్రోత్స హిస్తున్నదని ఎద్దేవ చేశారు. చేరోక 8 సీట్లు సాధించుకునేలా కాంగ్రెస్, బిజెపి ప్రోత్స హించుకునేలా ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. బిజెపి తెలంగాణకు చేసింది ఏమి లేదని, ఒక్క ప్రాజెక్టు, ఒక్క పరిశ్రమ, ఒక ఇనిస్టిట్యూట్ కూడా కేటాయిం చలేక పోయిందని విమర్శించారు. భక్తి, ధార్మికం గురించి బిజెపి నేతలు మాట్లాడు తున్నారని కెసిఆర్ కంటే ధార్మికుడు మరొకరు లేరన్నారు. యాదాద్రిని అత్యంత అద్భుతంగా పునఃనిర్మాణం చేసింది కెసిఆర్‌యేనని గుర్తు చేశారు. కెసిఆర్ చేపట్టిన బస్ యాత్రకు విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. కెసిఆర్ హాయంలోనే నీరు, కరెంట్ పుష్కలంగా లభించడంతో ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు వచ్చాయని, కాని ఇప్పుడు పరిస్థితి మారిందని, రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్‌రెడ్డి చెబితే కొత్తగా పరిశ్రమలు ఏలా వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్య వాదులు అంటున్నారని హరీశ్‌రావు చెప్పారు. రేవంత్‌రెడ్డికి ఆంధ్రా మూలాలు ఉన్నాయని తెలంగాణ ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని హెచ్చరిం చారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి బిజెపిలో చేరుతారని ఎంపి అరవింద్, మహేశ్వర్‌రెడ్డి అంటున్నారని, దీన్ని రేవంత్‌రెడ్డి ఎందుకు ఖండించడం లేదని ప్రశ్ ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కాలేదని అందుకే బిఆర్ఎస్, బిజెపి ఒక్కటైనని అబద్ధాలు చెప్పి మైనారిటీల ఓట్లు కాంగ్రెస్ పార్టీ సంపాదించు కున్నదని విమర్శించారు. రంజాన్ తోఫాను నిలిపివేశారని, ఇమామ్‌లకు వేతనాలు రావడం లేదని రేవంత్ ప్రధాని నరేంద్ర మోడీని బడేభాయి అంటూ అశ్వీరాదాలు కోరుతున్నారని విమర్శించారు. సమావేశంలో ఎన్‌డిటివి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమాసుధీర్ మోడరేటర్‌గా వ్యవహరిం చగా టియుడబ్ల్యూజె అధ్యక్షుడు విరాహత్‌ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్య కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

### టెట్‌పై ఎన్‌సిటిఇ వివరణను వెల్లడించని కమిషనర్

### యుఎస్‌పిసి, జాక్టో నేతల డిమాండ్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) వివాదం పరిష్కారం పట్ల పాఠశాల విద్య కమిషనర్ నిర్లక్ష్యాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్‌సీటీఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా అందరూ టెట్‌కి అప్లై చేసుకునే విధంగా చేసిన పాఠశాల విద్య కమిషనర్‌పై చర్య తీసుకోవాలని యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు డిమాండ్ చేశారు. యూఎస్‌పీసీ నాయకులు జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, యు పోచయ్య.. జాక్టో నాయకులు జి సదానందం గౌడ్, పర్వతరెడ్డి, కె కృష్ణుడు కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్‌సీటీఈ నిబంధనలు పాటించాలని గత సెప్టెంబర్ 29న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా అన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారని నాయకులు గుర్తు చేశారు. ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్‌సీటీఈ నుంచి వివరణ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించిన మీద ఫిబ్రవరి 14న పాఠశాల విద్య కమిషనర్ ఎన్‌సీటీఈకి వివరణ కోరుతూ లేఖ రాశారని.. అది కూడా సమగ్రంగా రాయలేదని నాయకులు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు వెలిబుచ్చిన సందేహాలను లేఖలో పేర్కొనలేదన్నారు. పాఠశాల విద్య కమిషనర్‌ను ఉపాధ్యాయ సంఘాలు ఎన్నిసార్లు అడిగినా వివరణ రాలేదని చెప్పారని సంఘాల నాయకులు గుర్తు చేశారు. వివరణ ఇవ్వకుండా ఉపాధ్యాయులను తప్పుదారి పట్టించిన పాఠశాల విద్య కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు డిమాండ్ చేశారు.

## భట్టి డిప్యూటీసిఎం అయ్యాక దళితుల విషయంలో మౌనం

### పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** భట్టి విక్రమార్క మొదట్లో దళితుల గురించి మాట్లాడారు ఉపముఖ్యమంత్రి అయిన తరువాత సైలెంట్ అయ్యాడు అని పిసిసి మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో రాజ్యాంగ పరిరక్షణ దీక్షలో ఆయన మాట్లాడుతూ ఈసారి బిజెపికి 400 సీట్లు వస్తే తనకు ఇష్టం వచ్చినట్లు మోడీ రాజ్యాంగాన్ని మార్చు కుంటాడని జోస్యం చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం చేయానలి పేదల పక్షాన అణగారివర్గాల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని తెలుపాలని ఆయన కోరారు. కాంగ్రెస్ సమర్థుడైన అంబెద్కర్‌తో రాజ్యాంగాన్ని రాయిస్తే అలాంటి రాజ్యాంగాన్ని బిజెపి రద్దు చేయానలి చూస్తున్న దని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలో పంజా గుట్టలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే దాన్ని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం పక్కన వుందని దళిత మేధావి విగ్రహాన్ని తొలగిం చారని ఆయన ఆరోపించారు.

## కరెంట్ సరఫరాలో అవాంతరాలొద్దు

### ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖి

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవిలో కరెంట్ డిమాండ్ అనూహ్యంగా పెరుగుతుందని, ఈ తరుణంలో అవాంతరాలు లేకుండా సరఫరా అయ్యేలా ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖి సూచించారు. హైదరా బాద్‌లోని తన కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాఉడతూ వేసవి నేపథ్యంలో ఇప్పటికే 4,603 ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ వేసవి ముగిసే వరకూ ప్రతీ 11 కెవి ఫిడర్‌కు ఒక ఇంచార్జిని షిఫ్టుల వారీగా నియమించా లన్నారు.

దీనికి సంబంధించి దాదాపు 300 మంది ఇంజనీర్లను ఆపరేషన్ విధుల్లో నియమించడం జరిగిందని తెలిపారు. అవసరమైతే అకౌంట్స్ సిబ్బందికి సైతం విధులు అప్పగించాల న్నారు. కాగా హైదరాబాద్‌లో ఈ నెల 3న 89.71 మిలియన్ యూనిట్ల అత్యధిక డిమాండ్ కాగా, గత ఏడాది ఇదే సమయానికి 53.34 మిలియన్ యూనిట్లు మాత్రమే నమోదైందని పేర్కొన్నారు. మే నెల ముగిసే వరకూ డిమాండ్ మరింతగా పెరిగే అవకావం ఉందని తెలిపారు.

# రోహిత్ వేముల కేసుపై సమగ్ర విచారణ జరపాలి

### బిజెపి నేతల కోసమే తప్పుడు నివేదిక

### సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:**రాష్ట్రంలో రోహిత్ వేముల కేసుపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఎనిమిదేళ్ల క్రితం కొంతమంది బీజేపీ నేతలు, హెచ్‌సీయూ వైస్‌ఛాన్స్‌లర్ పొదిలి అప్పారావు వేధింపులు, మానసిక హింస, వివక్షకు గురై హెచ్‌సీయూలో దళిత విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్యకు పాల్పడ్డారు. రోహిత్ కులంపై జిల్లా కలెక్టర్ తన నిర్ణయాన్ని ప్రకటించకముందే రాష్ట్ర పోలీసులు హడావుడిగా అత్యుత్సాహంతో తప్పుడు నివేదికను హైకోర్టుకు సమర్పించడం వెనుక నిందితులుగా ఉన్న బీజేపీ నేతలు, హెచ్‌సీయూ వీసీపై ఉన్న కేసులను ఎత్తివేయించడానికే అని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. నివేదిక ఆధారంగా కేసును మూసివేస్తున్నట్టు హైకోర్టు ప్రకటించిన నేపథ్యంలో ఈ కేసును మళ్లీ పునర్విచారణ చేపడుతున్నట్టు రాష్ట్ర డీజీపీ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. రోహిత్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోహిత్ వేముల తల్లికి హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇలాంటి ఘటనలు ఏ వర్సిటీలోనూ పునరా వృతం కాకుండా చూడాలని సిపిఎం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

**రోహిత్ వేముల పునర్విచారణను త్వరగా పూర్తిచేయాలి: సిపిఐ**

హైదరాబాద్ కేంద్రాయ విశ్వవిద్యాలయ పీహెచ్‌డీ విద్యార్థి రోహిత్ వేముల కేసులో పోలీసుల నివేదిక ఆధారంగా నిందితులకు క్లీన్‌చిట్ లభించడం విస్మయం కలిగిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసులో వీసీ, ఏబీవీపీ నాయకుల వేధింపుల కారణంగానే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నట్టు స్పష్టమైందని, అయినప్పటికీ వారికి అనుకూలంగా పోలీసు నివేదిక ఉండటం దిగ్భ్రాంతికరమన్నారు. దాని ఆధారంగా హైకోర్టులో నిందితులకు విముక్తి కల్పించడం అసంతృప్తి కలిగించిందన్నారు. కేసు పునర్విచారణకు చర్యలు తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోహిత్ వేముల తల్లి రాధికకు హామీ ఇవ్వడం హర్షనీయమని కూనంనేని అన్నారు.

**వేధింపులపై విచారణ జరిపించాలి: ఎస్ఎఫ్ఐ**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల నాటి బీజేపీ లీడర్లు, వీసీ వేధింపుల వల్లనే ఆత్మహత్య చేసుకుని చనిపోతే.. అది కాకుండా తన కులం గురించి అబద్ధం చెప్పాడని అందుకే భయపడి చనిపోయాడని 60 పేజీల రిపోర్ట్‌ను పోలీసులు కోర్టుకు సమర్పించారని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది.

**రోహిత్ వేముల కేసును పునర్విచారించాలి: ఎఐఎస్ఎఫ్**

హెచ్‌సీయూ విద్యార్థి రోహిత్ వేముల కేసును పునర్విచారించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రోహిత్ వేముల ఎస్సీ కాదంటూ పోలీసులు హైకోర్టుకి నివేదిక సర్పించి, కేసును మూసివేయడాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు.

## 'ఆపరేషన్ ఖాగార్'ను వెంటనే నిలిపివేయాలి

### పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. గడ్డం లక్ష్మణ్



ప్రసంగిస్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 4, ప్రభాతవార్త:** పీడిత ప్రజలకు చెందిన సహజ సంపదను కాజేందుకు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ ఖాగార్'ను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు 2005లో సల్వాజుడుం, 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్ పేరిట దాడులు నిర్వహించారని, నేడు 2004లో ఆపరేషన్ ఖగార్ పేరుతో ఆదివాసీ ప్రజలపై ప్రభుత్వం యుద్ధ చేస్తోందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం చేస్తున్న ఈ దాడులు పూర్తిగా అప్రజాస్వామికం అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను ఉల్లంఘించి ఆదివాసీ ప్రజలపై దాడి చేస్తు వారు జీవించే క్కును కాలరాస్తున్నారని అన్నారు. ఛత్తీజ్‌గడ్‌లో జరుగుతున్నటువంటి ఆదివాసీల హత్యాకాండపై, మావోయిస్టులపై బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే న్యాయ విచారణజరిపించాలని డిమాండ్ చేశారు. ఛత్తీజ్‌ఘడ్ ప్రభుత్వం శాంతిచర్చలకు అనువైన వాతావరణం కల్పిస్తూ చర్చలను కొనసాగించాలని, ఈ ప్రాంతంలో ఉన్న సాయుధ మిలట్రీ క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు, వీక్షణ ఎడిటర్ వేణుగోపాల్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకురాలు జి.అనూరాధ, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 6,204 ఎకరాలకు పడిపోయిన ఉల్లి సాగు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త :** తెలంగాణలో ఉల్లి సాగు క్రమేపీ తగ్గిపోతోంది. ప్రోత్సాహం లేకపోవడంతో పాటు, వర్షాభావం, చీడపీడల బెడద తదితర సమస్యల కారణంగా గిట్టుబాటు కాక రైతులు ఉల్లి సాగుపై శ్రద్ధ చూపించడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 32,034 ఎకరాల్లో ఉల్లి సాగవుతుండగా, గత ఏడాది అది 20,290 ఎకరాలకు తగ్గింది. ఈ ఏడాది 6,204 ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 11 జిల్లాల్లో మాత్రమే ఉల్లి సాగును రైతులు చేపట్టారు. ప్రధానంగా నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, వికారాబాద్, ఖమ్మం, సిద్దిపేట్, మహబూబాబాద్ జిల్లాల్లో మాత్రమే ఉల్లి పంటను రైతులు సాగు చేస్తున్నారు. ఏటా విత్తనా లు, ఎరువులు, కూలీ ధరలు పెరిగి పెట్టబడి రెట్టింపు అవుతుం డగా, ఇదేసమయంలో తెగుళ్ల వ్యాపించి దీని ప్రభావం దిగుబడిపై చూపి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. దిగుబడి ఎకరానికి 50 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, 30 నుండి 35 క్వింటాళ్లకు తగ్గిపోయింది.

## కెసిఆర్ కప్పిన కండువాను పోస్టులో వాపసు పంపుతా!

### బిఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపి రాపోలు ఆనందభాస్కర్ రాజీనామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ దగ్గర పడుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కెసిఆర్‌కు పంపించారు. ఏ పార్టీలోకి వెళ్తారో అనే ప్రశ్నకు స్పష్టత నివ్వలేదు. ప్రజా ఉద్యమాల్లో ఉంటానని వెల్లడించారు. విధిలేని పరిస్థితిలోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. బిఆర్ఎస్‌కు ఆనంద భాస్కర్ చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఏ నిర్ణయాలు తీసుకుంటారో అర్థం కాని పరిస్థితిలో తన లాంటి నేతలు ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2022లో కెసిఆర్ ఆహ్వానం మేరకు బిఆర్ ఎస్‌లో చేరారని గుర్తు చేశారు. ప్రాంతీయ ఉద్యమ పార్టీ నుంచి తన అనుబంధాన్ని తుంచుకుం టున్నారని ప్రకటించారు. బిఆర్ఎస్‌లో చేరినప్పుడు కెసిఆర్ కప్పిన కండువాను హైదరాబాద్‌లోని తెలం గాణ భవన్‌కు స్పీడ్‌పోస్ట్ ద్వారా పంపిస్తున్నట్లు చెప్పారు. తెలం గాణలో సబ్బండ వర్గాల కోసం పోరాడేలా తన భవిష్యత్తు కార్యా చరణ ఉంటుందని భాస్కర్ తెలిపారు. హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేకుట్ర జరుగుతుందని ఆరోపణ చేశారు. ఈ అం శాన్ని రేవంత్‌రెడ్డి, కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కుల గణన అంశం ఉద్యమాల్లో తన పాత్ర ఉంటుందని స్పష్టం చేశా రు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం క్రియాశీలకంగా పనిచేస్తోందని, కుల, జన గణన దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. తాను ఏ పార్టీలో చేరుతారనేది చెప్పలేనని, ప్రజాఉద్యమంలో ఉంటానని తెలిపారు.

# రేపటి నుంచి ప్రారంభం కానున్న కామన్ ఎంట్రన్స్ పరీక్షలు

### సోమవారం ఇ సెట్-2024 పరీక్ష

### మంగళవారం నుంచి ఇఎపి సెట్-2024 పరీక్షలు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ (సెట్స్) రేపటి(సోమవారం) నుంచి ప్రారం భం కానున్నాయ. సోమవారం(మే6) .. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2024 పరీక్షను నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్‌లోని .. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. 24,272 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**మంగళవారం(మే7) నుంచి 11 వరకు .. ఇఎపి సెట్-2024 పరీక్షలు**

రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షలు ఈ నెల 7 నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. అపరాధ రుసుంతో ఈఏపీ సెట్‌కి దరఖాస్తు చేసుకోవడానికి నేడు(ఆదివారం మే 5) తుది గడువు. గత ఏడాది వరకు ఎంసెట్ పేరుతో నిర్వహించిన పరీక్షకు 3,20,683 దరఖాస్తులు రాగా .. ప్రస్తుతం ఈఏపీ పేరుతో నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి గతం కంటే 34 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈఏపీ సెట్-2024కి గత శనివారం సాయంత్రం వరకు ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,54,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి.

రెండింటికి కలిపి ఇప్పటి వరకు 345 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 3,54,393 దరఖాస్తులు వచ్చాయి. ఈఏపీ సెట్-2024కి సంబంధించి అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 7, 8 తేదిల్లో నిర్వహించ నున్నారు. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించనున్నారు.

# మాదిగలను అవమానించిన కాంగ్రెస్‌ను బొంద పెడదాం

### మహాధర్నాలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

### మాజీమంత్రి మోత్కుపల్లి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్‌నేతకాని మద్దతు



మహాధర్నాలో అభివాదం చేస్తున్న మందకృష్ణ మాదిగ, మోత్కుపల్లి నరసింహులు, వెంకటేష్‌నేతకాని తదితరులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 4, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల సీట్లలో మాది గలకు ఒక్కసీటు కూడా కేటాయించకుండా అవమానించిన కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా బొంద పెడదామని ఎంఆర్‌పిఎస్ వ్యస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ, మాదిగల అభివృద్ధికై పార్లమెంట్‌లో మాట్లాడకుండా రేవంత్‌రెడ్డి మాలలతో కలసి కుట్ర చేశారని, మాదిగల ద్రోహి రేవంత్‌రెడ్డి అహంకార వైఖరి నశించేంతవరకు పోరాడతామని స్పష్టం చేశారు. మాదిగలు, నేతకాని, బీసీలందరూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఏనాడూ జరగని అవమానం కాంగ్రెస్ పాలనలో మాదిగలకు జరిగిందని, ఏ ఒక్క మాదిగ బిడ్డ కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయాల్సిన అవసరంలేదని అన్నారు.

మాదిగలకు చేసిన అన్యాయాన్ని పక్కదారి పట్టించడానికే రేవంత్‌రెడ్డి తన భజనపరులతో గాంధీభవన్‌లో రాజ్యాంగం ప్రమాదంలో పడిందనే బూటకపు మాటలతో ధర్నా పెట్టాడని, నిజానికి భారత రాజ్యాంగాన్ని రక్షించేది, రాజ్యాంగానికి రక్షణ కవచంలాంటి వాడు మోడీనే అన్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి వైఖరితో మాదిగలకు తీవ్రఅన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో మాదిగలకు ఏ పార్టీ చేయని ద్రోహం కాంగ్రెస్ చేసిందని, ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశాం కానీ రేవంత్‌రెడ్డిలాంటి అహంకారిని జీవితంలో చూడలేదన్నారు. వెంకటేష్ నేతకాని మాట్లాడుతూ మాదిగజాతికి ఆత్మగౌరవం లేకుండా అవమానించిన కాంగ్రెస్‌కు, రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని అన్నారు.

ఈ మహాధర్నాలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ, బీసీ రాజ్యాధికార సమితి నాయకులు సురేష్, కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి వంశాతిలక్, వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు గోపాల్, ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, తిప్పారపు లక్ష్మణ్‌మాదిగ తదితరులతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వేలాదిమంది మాదిగలు పాల్గొన్నారు.

# ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేత

## ఎగుమతి ధర టన్నుకు రూ.45,860గా నిర్ణయించిన కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** లోక్‌సభ ఎన్నికల వేళ ఉల్లి రైతులకు కేంద్రంలోని మోడీ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఉల్లి ఎగుమతులపై గతంలో విధించిన నిషేధాన్ని కేంద్రం ఎత్తివేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది. అదే విధంగా ఉల్లి ఎగుమతి ధరను టన్నుకు రూ.45,860గా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం ఉల్లికి కనీస ఎగుమతి ధర(ఎంఈపి)ని టన్నుకు 550 డాలర్లు(కిలోకు సుమారు రూ.46),40శాతం ఎగుమతి సుంకం విధించింది. సుంకాన్ని పరిగణలోకి తీసుకుంటే టన్నుకు 770 డాలర్లు(కిలోకు సుమారు రూ.64)లోపు సరుకుల రవాణాను అనుమతించరు. ఉల్లి ఉత్పత్తి పడిపోవచ్చుననే ఆందోళన నడుమ రీటైల్ ధరల నియంత్రణ నిమిత్తం కేంద్రం గత ఏడాది డిసెంబర్ 8న ఉల్లి ఎగుమతులను నిషేధించింది. ఇక విదేశాలకు ఉల్లి ఎగుమతిపై పూర్తి నిషేధం విధించిన కేంద్ర సర్కార్ శ్రీలకం, యుఏఈ,బంగ్లాదేశ్ వంటి దేశాలకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఉల్లి ఎగుమతిపై నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేయాలని ఉల్లి రైతులు,వ్యాపారులు డిమాడ్ చేశారు. గడిచిన 45 ఏళ్లలో దేశం ఏటా 17లక్షల టన్నులు,25లక్షల టన్నుల మధ్య ఉల్లిపాయలు ఎగుమతి చేసింది.డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ విడుదల చేసిన ఓ నోటిఫికేషన్‌లో ఉల్లి ఎగుమతి ధరను 550 డాలర్లుగా పేర్కొంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉల్లి రైతులకు మేలు జరగనున్నది. మరోవైపు దేశీ చనా(బెంగాళ్ గ్రామ్) ఉత్పత్తుల తగ్గిపోవడంతో వీటికి వచ్చే ఏడాది మార్చి వరకు దిగుమతి సుంకం నుంచి మినహాయింపు ఇచ్చింది.

# రుణమాఫీ చేయకుంటే సిఎం కుర్చీనే వదిలేస్తా

## మోడీ, అమిత్‌షా ఢిల్లీ పోలీసులతో బెదరింపులు

## కొత్తకోట కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, కొత్తకోట, మే 4, ప్రభాతవార్త:** కురుమూర్తిరాయ స్వామి సాక్షిగా.. నేను కొలిచి నా దైవం సాక్షిగా.. ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని, ఒకవేళ చేయకపోతే సీఎం కుర్చీనే వదులుకుంటా అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఏమిచ్చిందు ఏమి తెచ్చిందు.. గాడిద గుడ్డు అని మోడీ రాష్ట్రానికి అమావాస్యకు పున్నానికి వచ్చిపోవుడు తప్ప తెచ్చింది ఏమి లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. శనివారం



మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో ఏర్పాటు చేరిన కార్నర్ మీటింగులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరు బిజెపి అభ్యర్థి డీకే అరుణ తనపై కక్ష కట్టి రేవంత్ రెడ్డిని సీఎం కుర్చీ నుంచి దింపి ఈడీలతో జైల్లో వేసి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోడీ, అమిత్‌షాతో కుట్ర పన్నుతున్న డీకే అరుణకు ఇలా ఓటు వేయాలో ఆలోచించాలన్నారు. మోడీ అమిత్‌షా ఢిల్లీ పోలీసులతో బెదిరింపులు చేస్తున్నారని ఈ బెదిరింపులకు ఇక్కడ ఎవరు భయపడరని మండిపడ్డారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చి ఓట్లు అడగాలని అప్పుడు ప్రజలు నిన్ను నమ్ముతారని ఎద్దేవా చేశారు. పాలమూరు జిల్లా పరిధిలో మాదిగలు ఎక్కువ శాతం ఉన్నారని, 30ఏండ్ల నుంచి మాదిగల ఏబీసీడీ వర్గీకరణ చేయకుండా అడ్డుకున్నది బీజెపి కాదా అని ప్రశ్నించారు. వంశీచంద్‌ను గెలిపిస్తే పార్లమెంటులో మీ గొంతును వినిపిస్తాడని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బాబు, కరుణాకర్ రెడ్డి, బీచుపల్లి మేస్త్రి శ్రీను, కృష్ణారెడ్డి, ప్రశాంత్, బోయిజ్, మీషేక్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# వచ్చే వారం పంట నష్టపరిహారం పంపిణీ

## ఇసి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా ఆలస్యంగా స్పందించిన ప్రభుత్వం

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** పంట నష్టపరిహారం పంపిణీ విషయంలో కాంగ్రెస్ సర్కార్ స్పందించింది. తెలంగాణలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇచ్చేందుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచి వారం రోజులు గడుస్తున్నా చలించని ప్రభుత్వం... సర్వత్రా విమర్శలు రావడంతో ఎట్టకేలకు ముందడుగు వేసింది. వచ్చే వారం రైతులకు నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించింది. ఎకరాకు రూ.10వేల చొప్పున అందజేసేందుకు ముందుకు వచ్చింది. కాగా రాష్ట్రంలో మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలు, వడగండల్ల వానలు, ఈదురు గాలులకు 10 జిల్లాల్లో 15,812 ఎకరాల్లో వరి, మిర్చి, మామిడి తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించింది. వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున 16 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రైతులకు పరిహారాన్ని పంపిణీ చేయలేకపోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇదే సమయంలో పరిహారం పంపిణీ చేసే విషయమై ఎన్నికల సంఘానికి అనుమతికై లేఖ రాశామని, రాగానే రైతులకు చెల్లిస్తామని స్పష్టం చేసింది. ప్రభుత్వం రాసిన లేఖకు ఎన్నికల సంఘం అనుమతినిస్తూ నిర్ణయం తీసుకుంది. అయినా దీనిపై వ్యవసాయ శాఖ ఇంత వరకూ ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం పట్ల రైతుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

# టిఎస్‌పిఎస్‌సి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు వాయిదా

## మే నెల పరీక్షలను జూన్ 12 నుంచి 20 వరకు నిర్వహణ

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. మే నెలలో నిర్వహించాల్సిన డిపార్ట్‌మెం టల్ పరీక్షలను రాష్ట్రంలో ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. ఉద్యోగులు ఎన్నికల విధుల్లో ఉంటున్నందున మే నెలలో నిర్వహించాల్సిన పరీక్షలను కాస్త జూన్ 12 నుంచి 20 వరకు నిర్వహించాలని నిర్ణయించినట్టు కమిషన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది.

# పెరిగిన కందిపప్పు రేటు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంది పప్పు రేటు అమాంతం పెరిగింది. గడచిన నెల రోజుల్లో 20 నుండి 30 రూపాయల వరకూ పెరిగింది. రిటైల్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో 180 రూపాయల చొప్పున ధర పలుకుతోంది. బేగంబజార్, దాల్ మార్కెట్ తదితర హోల్‌సేల్ మార్కెట్లులో 160 నుండి 170 రూపాయల వరకూ అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ హోల్‌సేల్ మార్కెట్ల నుండి కొనుగోలు చేసిన వ్యాపారులు కిలోకు 15 నుండి 25 రూపాయల వరకూ పెంచి అమ్ముతున్నారు. ఇక మార్టలలో కంది పప్పు కిలోకు 164 రూపాయలు తీసుకుంటున్నారు. దీంతో మార్టలలో కంది పప్పు క్షణాల్లోనే ఖాళీ అవుతోంది.

# చిన్నస్వామి స్టేడియంలో గర్జించిన ఆర్సీబి

## నాలుగు వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ ఓటమి



**బెంగళూరు, మే 4:** ప్లేఆఫ్స్ రేసులోకి రావాలంటే గెలవక తప్పనిపోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గర్జించింది. గుజరాత్ టైటాన్స్‌ను తక్కువకే కట్టడిచేసి కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ 64 పరుగులుచేసి విధ్వంసం సృష్టించాడు. ఆతడికి తోడు విరాట్‌కోహ్లీ 42 పరుగులతో క్లాస్ బ్యాటింగ్ తోడుకావడంతో నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. 148 పరుగుల ఛేదనలో కెప్టెన్ 64 పరుగులుచేసాడు. రన్‌మెషిన్ కోహ్లీ కూడా 42 పరుగులు చేయడంతో 152 పరుగులుచేసి అత్యంత సునాయాసంగా గెలిచింది. డుప్లెసిస్ బాదుడు చూసాక పది ఓవర్లలోపే మ్యాచ్ ముగుస్తుందనుకున్నవేళ గుజరాత్ బౌలర్లు వికెట్ల వేటను కొనసాగించారు. ఫినిషర్ దినేశ్ కార్తిక్ 21 నాటౌట్,యువకెరటం స్వప్నిల్‌సింగ్ 15 పరుగులచేసి నాటౌట్‌గా నిలిచి ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా ఆడారు. దాంతో 13.4 ఓవర్లలోనే మ్యాచ్‌ముగించిన డుప్లెసిస్ సేనఏడోస్థానానికి ఎగబాకి ముంబయిని చివరికి నెట్టేసింది. పవర్‌ప్లేలో ఓపెనర్ల జోరుతో పటిష్టస్థితిలో నిలిచిన ఆర్సీబీ ఒక్కసారిగా తడబడింది. 92 పరుగులవద్ద తొలి వికెట్ పడడమే ఆలస్యం. స్టార్ ఆటగాళ్లంతా పెవిలితియన్‌కు క్యూకట్టారు. జోష్ లిటిల్ 4/45వద్ద ఒకే ఓవర్‌లో విల్‌జాక్స్ మాక్స్‌వెల్‌లను వెనక్కి పంపించాడు. డగౌట్‌లోని ఆర్సీబీ ఆటగాళ్లతోపాటు స్టేడియంలోని అభిమానులు షాక్‌లో ఉండగానే కామెరూన్‌గ్రీన్ సింపుల్ క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. అలాగే చివరిదాకా నిలబడతాడని భావించిన కోహ్లీ 42 పరుగులు చేసి నూర్‌అహ్మద్ ఓవర్‌లో వెనుదిరిగాడు. 28బంతుల్లో 25 పరుగులకు ఐదు వికెట్లుకోల్పోయిన జట్టును దినేశ్‌కార్తీక్ 21, స్వప్నిల్‌సింగ్ 15 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి ఆదుకున్నారు. రషీద్‌ఖాన్ లక్ష్యంగా కార్తిక్ చెలరేగడంతో ఆర్సీబీ విజయానికి మరింతచేరువయింది. ఈ ఇద్దరూ అప్రమత్తంగా ఆడి జట్టును గెలిపించారు. కీలకమైన బ్యాటర్లు అందరూ 88 పరుగులకే డగౌట్‌కు చేరినవేళ రషీద్, తెవాటియాలు అసమాన ప్రతిభ చూపించారు. ధనాధన్ ఆడి జట్టుస్కోరును 100 దాటించారు. విజయ్‌ఓవర్‌లో రషీద్ భారీ సిక్స్‌రబాది ఊపుతీసుకువచ్చాడు. కరన్‌శర్మ వేసిన 16వ ఓవర్‌లో తెవాటియా ఒకరేంజ్‌లో చెలరేగాడు. వరుసగా నాలుగు, ఆరు, నాలుగు, నాలుగు బాది 19 పరుగులు రాబట్టాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 29 బంతుల్లోనే 44 పరుగులుజోడించారు. దయాల్ బౌలింగ్‌లో రషీద్ బౌల్డ్ అయ్యాక వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ విజయ్‌శంకర్10 పరుగులుచేసి ఓ బౌండరీ కొట్టిగుజరాత్‌పరువు కాపాడాడు. అత్యంత సులువుగానే చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు జట్టు 13.4ఓవర్లకే ఆరువికెట్ల నష్టానికి 152పరుగులుచేసింది.తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత టైటాన్స్‌జట్లు నిర్ణీత 20 ఓవర్లలో చేసిన 147 పరుగులను అధిగమించి రాబట్టింది. దీనితో నాలుగు వికెట్ల తేడాతోనే 38 బంతులు మిగిలి ఉండగానే డుప్లెసిస్‌సేన గెలిచింది.

# సిఎం రేవంత్‌రెడ్డికి ఆస్కార్ అవార్డు వచ్చే అవకాశం ఉంది!

## మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఎద్దేవా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** తెలంగాణలో తమకు అనుకూల వాతావరణం ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు నటిస్తున్నారని మాజీ మంత్రి,బిఆర్ఎస్ కీలక నేత పొన్నాల లక్ష్మయ్య విమర్శలు గుప్పించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రంలో తామే అధికారంలోకి వస్తున్నామని ప్రజలను కాంగ్రెస్ నేతలు మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గెలిస్తే,అధికారం వస్తేనే చేస్తాం అని అంటున్నారు తప్ప వచ్చేది మేమే కచ్చితంగా ఇచ్చిన హామీలు అమలు చేస్తామని చెప్పడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో 420 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు ప్రత్యేక మేనిఫెస్టోతో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని సీరియస్ అయ్యారు.
అబద్దాలు ఆడటంతో సిఎం రేవంత్‌రెడ్డికి ఆస్కార్ అవార్డు వచ్చే అవకాశం ఉందని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పారు.
ఇప్పుడేమో ఆగస్టు 15వ తేదీలోపు వేస్తామని నమ్మబలికించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ తప్పించుకునే ధోరణిని ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నికలు 7 రోజులు ఉండగా ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ టీవీల్లో,పేపర్లలో అడ్డగోలు ప్రకటనలు ఇస్తోందని అన్నారు.
మరోవైపు రామమందిరం పేరుతో జనాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు రాబట్టుకునే ప్రయత్నంలో బిజెపి ఉందని విమర్శించారు. రామ మందిరాన్నే బిజెపి అస్త్రంగా మార్చుకుందని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాలు తెచ్చి బిజెపి దేశంలోని రైతుల పొట్ట కొడుతోందని అన్నారు. బిజెపి పాలించిన పదేళ్లలోనే లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని ఆరోపించారు.

# నగరాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్సే

## కృష్ణ, గోదావరి జలాలు రప్పించింది వైఎస్ఆర్

## జంటనగరాలు అభివృద్ధి చెందాలంటే దానంను గెలిపించండి

## సీతాఫల్‌మండి కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాన్ని ఎంతో అభివృద్ధి జరిపినట్లు పార్టీ ఎంతో ఆదంబరాలు చేసిందని, కాని హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతాఫల్‌మండి డివిజన్‌లోని సీతాఫల్‌మండి చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రమంత్రిగా దానం నాగేందర్, పార్లమెంట్ సభ్యుడు అంజన్ కుమార్ యాదవ్‌లు అప్పటి ప్రభుత్వం జరిపిన అభివృద్ధిని చూపిస్తూ బీఆర్ఎస్ చంకలు గుద్దుకుంటుందని అన్నారు. ఇప్పటిలాగే అప్పట్లో కూడా విపరీతమైన ఎండల వల్ల హైదరాబాద్ నగరంలో తాగునీటి సమస్యలు ఉత్పన్నమైతే నగర ప్రజల దాహార్తిని తీర్చడం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నగరానికి కృష్ణా జలాలను రప్పించారన్నారు. మరికొన్ని రోజులకు తాగునీరు సరిపోకపోవడంతో గోదావరి జాలాలను రప్పించిన ఘనత వైఎస్ఆర్‌దేనన్నారు.



సీతాఫల్‌మండి చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రతిరోజు నీటి సరఫరాను కొనసాగిస్తామని అప్పటి ముఖ్యమంత్రి, మంత్రి కేటీఆర్ నగర ప్రజలకు హామీ ఇచ్చారని, ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, ఆర్‌యూబీలు, పీవీ నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ప్రతిరోజుల లక్షలాధి మంది ప్రయాణిస్తున్న మెట్రోరైల్ నగరడానిక ఎలా వచ్చిందని ప్రశ్నించారు. మెట్రోరైల్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే రూపకల్పన జరిగిందన్నారు. తాజాగా మరికొన్ని ప్రాంతాలకు కూడా మెట్రోను విస్తరిస్తున్నామన్నారు. శిల్పారామం వద్ద మాజీ మంత్రి కేటీఆర్ మంత్రిగా ఉండగా సెల్ఫీలు, ఫొటోలు దాగారని, శిల్పారామం కూడా కాంగ్రెస్ హయాంలోనే ఏర్పాటైందన్నారు. హైదరాబాద్ నగరంలో ఐటీ పరిశ్రమలు, కార్ల పరిశ్రమ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి లక్షలాధి మందికి ఉపాధి కల్పించిందన్నారు. అవుటర్ రింగ్‌రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్థాయిలో హాస్పిటల్స్ కాంగ్రెస్ పార్టీ నిర్మించిందన్నారు. హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారిందంటే అది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే నన్నారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ అధికారంలో ఉందని, కాని ఏ ఒక్క పరిశ్రమ తీసుకురాలేదన్నారు. జంట నగరాలకు పూర్వ వైభవం తీసుకురావాలంటే గత డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చినట్లే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు.

### కెటిఆర్ పట్టుచీర కట్టుకుని బస్సు ఎక్కితే అభివృద్ధి తెలుస్తుంది: రేవంత్

**హైదరాబాద్ (చిక్కడపల్లి):** కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఏమి అభివృద్ధి చేశారో కెటిఆర్ తెలుసుకోవాలంటే పట్టుచీర కట్టుకుని ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తే తెలుసుకోవచ్చుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనదైనశైలిలో పంచ్‌లు విసిరారు. జుబ్లీహిల్స్ నుంచి సిరిసిల్ల లేదా కెసిఆర్ సొంత ఊరు చింతమడక వరకు ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తే కండక్టర్ టికెట్ అడకపోతే నామీద ఒట్టు అని అన్నారు. శనివారం రాత్రి ముషీరాబాద్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గాద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, అంతర్జాతీయ క్రికెట్ మహ్మద్ అజ్హారుద్దీన్, డిప్యూటీ మేయర్ లతా శోభన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నేత ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్, విజయారెడ్డి, హకీం, ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, రోహిత్ వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం కోసం కులగణన

## రిజర్వేషన్లు కొనసాగాలి

## గాంధీభవన్‌లో రాజ్యాంగ పరిరక్షణ దీక్ష

## భారీగా తరలివచ్చిన ప్రజలు

**హైదరాబాద్, మే 4,ప్రభాతవార్త:** సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ దేశంలో కులగణన చేయాలని సంకల్పించారని బిజెపి మాత్రం మనుస్మృతితో దేశంలోని అణగారిన వర్గాల హక్కులను హరించాలని చూస్తున్నదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో శనివారం జరిగిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షకు భారీగా కాంగ్రెస్ నాయకులు కార్యర్తలు,ప్రజలుహాజరైనారు. బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని దళిత కాంగ్రెస్ రాజ్యాంగ పరివరక్షణ దీక్ష చేపట్టింది దీనిలో పాల్గొన్న టిపిసిసి విపి,ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కులగణన చేస్తామని బహిరంగంగా ప్రకటించిన వ్యక్తి రాహుల్‌గాంధీ అన్నారు. బిజెపి ఎందుకు కులగణన మాట ఎత్తడంలేదని ఆయన నిలదీశారు.కులగణన ద్వారా రిజర్వేషన్ కోటాను కూడా నిర్ధేశించి అమలు చేస్తామని మహేష్‌కుమార్‌గౌడ్ వివరించారు. దేశంలో ఇంకా పూర్తిగా అసమానతలు తొలగిపోలేదు. అసమానతలు తొలిగిపోయేవరకు కాంగ్రెస్ రిజర్వేషన్లు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈసారి ఎన్నికలల్లో బిజెపిని తరిమికొట్టి కాంగ్రెస్‌కి అధికారం అప్పగించే బాధ్యత దళితులపై ఉందని ఆయన అన్నారు. టిపిసిసి ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకొంది ఎందుకు సామాజిక అంతరాలతో ఆయనను బ్రతకనివ్వకపోవడం వల్లేకదా అని అన్నారు. రాహుల్‌గాంధీ రోహిత్ వేములకు న్యాయం చేయాలని పోరాటంచేశారు.నిన్న పోలీసులు క్లోజింగ్ రిపోర్టు ఇస్తూ రోహిత్ దళితుడే కాదని చెబుతోంది అని అన్నారు. బిజెపి నేతలు దళితులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు.



# వందసార్లు రాజ్యాంగాన్ని మార్చిన కాంగ్రెస్ నేతలారా

# మిమ్మల్ని ఎలా దండించాలి?

## ఫోన్ ట్యాపింగ్ పైసలతో కార్పొరేటర్లను కొంటున్న కాంగ్రెస్

## కొత్తపల్లి బహిరంగ సభలో బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** లౌకిక పదాన్ని తొలగిస్తామన్నందుకు రాజ్యాంగానే మార్చబోతున్న బీజేపీ నేతలను ఏ చెప్పుతో కొట్టాలని అంటున్న రేవంత్ రెడ్డిని అడుగుతున్న.. 50 యేళ్ల కాంగ్రెస్ పాలనలో వంద సార్లకుపైగా రాజ్యాంగాన్ని మార్చిన కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు చెప్పుతో కొట్టాలి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. శనివారం కొత్తపల్లిలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు వేలాది మంది హాజరయ్యారు. ఈ మీటింగ్‌కు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, వాసాల రమేశ్ తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. నేను పక్కా లోకల్, మీరు తయారు చేసిన కార్య కర్తను అని, మీకు కష్టమొస్తే అండగా ఉన్నానని, మీ కోసం పోరా టాలు చేసనని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సొమ్ముతో కరీంనగర్‌లో కార్పొరేటర్లను సంతలో పశువుల్లా కొంటున్నారని ధ్వజమెత్తారు. ఒక్కో కార్పొరేటర్‌కు రూ.20లక్షలు ఇస్తే, అందులో రూ.5లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు చర్చ జరుగుతోందన్నారు.
తక్షణమే బ్యాంకు లావాదేవీలపై విచారణ చేపట్టడంతో పాటు డబ్బు తీసుకున్న, ఇచ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుస్తుందని రిపోర్టులు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి బెంబేలెత్తి పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్నాడని, రేవంత్ రెడ్డి గోబెల్స్ వారసుడని, బీజేపీపై విషం కక్కుతున్నాడని విమర్శించారు. కేసీఆర్ ఇతర వర్గం జనాల ముందు దేవుడి తీర్థ ప్రసాదాలను, అక్షింతలను అవమానిస్తున్నడని, తీర్థ ప్రసాదాలతో కడుపు నిండుతదా అని మాట్లాడుతున్నాడని, ఆయనకు ప్రసాదం తింటే కడుపు నిండదేమో.. ఫుల్ బాటిల్ తాగి చికెన్, మటన్ తింటేనే కడుపు నిండుతదేమో అని ఎదేవా చేశారు.
మీ కోసం పోరాటాలు చేసినఅని, భార్యాపిల్లలకు దూరమై పని చేస్తున్నామని, కాళ్లు అరిగేలా పాదయాత్ర చేసిన అని, మీరు ఓట్లేయకపోతే.. మీరు కొట్లాడిన పేదలు, ప్రజలు మీకు ఓటేయకపోతే.. మీరేందుకు పోరాడినట్లు అని నా భార్యా పిల్లలు ప్రశ్నిస్తే నేను ఏం సమాధానం చెప్పాలో ఆలోచించండని, నాకు ఓటేయడం ద్వారా పోరాడే వాళ్లకు బలమివ్వండని, మీరు ఓటేస్తే ఎంపీగా గెలిచి మోదీని ప్రధాని చేసే అవకాశమివ్వండని బండి సంజయ్ కోరారు.

# కేసుల్లో శిక్ష పడినవారా మాట్లాడేది?

## రాహుల్, రేవంత్ మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త :** ఇండియా కూటమీ సంబంధించిన స్టార్ క్యాంపెయినర్లు వివిధ రకాల కేసుల్లో శిక్షపడి జైలులో ఉన్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు వ్యక్తిగత పూజికత్తుతో బెయిల్‌మీద బయటకు వచ్చిన 18వ లోకసభ సార్వత్రిక, ఎన్నికల్లో ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వీళ్లే జైలులో ఉండి బెయిలు పొంది వచ్చిన వ్యక్తులు ప్రజలను గ్యారెంటీ ఇచ్చేది ఏమిటన్నారు. వీళ్లా ప్రచారానికి వచ్చి మాట్లాడేది అంటూ రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ వేసింది భారత రాజ్యాంగాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేయడం కోసం గడిచిన 50 సంవత్సరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సమీక్షించేందుకు వేసిన కమిషన్, అంతేకానీ రిజర్వేషన్ రద్దు కోసం వేసిన కమిషన్ ఎంతమాత్రం కూడా కాదన్నారు. ఇది పార్లమెంటు ఆయోదంతో వేసిన కమిషన్, కమిషన్ తన నివేదికలతో ఎక్కడా కూడా రిజర్వేషన్‌లు రద్దు చేయాలని చెప్పలేదన్నారు. కానీ జైలు నుంచి బెయిల్ మీద విడుదల అయిన నేటి తెలంగాణ ముఖ్యమంత్రి మాట్లాడుతున్న మాటలేంటి అంటూ ప్రశ్నించారు. నువ్వు పర్సనల్ లాండ్ మీద విడుదలై ప్రజలను గ్యారెంటీలు ఏంటీ ఇచ్చేది వెంకటచాలయ్య కమిషన్ సరిగ్గా చదువుకోవాలన్నారు. దేనికోసం వేశారో తెలుసుకో... ఆ తరువాత ప్రసంగాలను వెళ్లు అంటూ విమర్శించారు.రాహుల్‌గాంధీ మీద అనేక కేసులు ఉన్నాయని, పరువు నష్టం దావా కేసులో రెండు సంవత్సరాలే శిక్ష పడితే కోర్టు నుంచిబెయిల్‌పైకి వచ్చి బయట తిరుగుతున్నారన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్‌గాంధీ, సోనియగాంధీ ఇద్దరు బెయిల్ మీద ఉన్నారన్నారు. భారత్ జోడోయాత్ర జరుగుతున్న సందర్భంలో ఒక మహిళ పట్ల అక్కడి నిర్వాహకులు అసభ్యంగా ప్రవర్తించారని ఢిల్లీ కోర్టు రాహుల్‌కు నోటీసులు ఇచ్చిందన్నారు.

తెర

## 'కన్నప్ప' షూట్ పూర్తిచేసిన అక్షయ్‌కుమార్



డైనమిక్ హీరో విష్ణు మంచు తాజా చిత్రం 'కన్నప్ప'. ఇందులో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టులో డాక్టర్ మోహన్‌బాబు, మోహన్‌లాల్, శరత్‌కు మార్, ప్రభాస్, బ్రహ్మానందం వంటి వారు నటిస్తున్నారు. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ కూడ షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన సీన్స్‌కు సంబంధించి షూటింగ్‌ను కంప్లీట్ చేశారు. ఈమేరకు అక్షయ్‌కుమార్‌తో పనిచేసిన ఎక్స్‌పీరియన్స్‌ను విష్ణు సోషల్ మీడియాతో పంచుకున్నారు. మహాశివ రాత్రి రోజున విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కు విశేష స్పందన వచ్చిదన్నారు. అక్షయ్‌కుమార్ కొద్ది రోజుల క్రితం కన్నప్ప షూటింగ్‌లో జాయిన్ అయ్యారని, ఆయన తన షూట్‌ను పూర్తిచేశా రన్నారు. ఈమేరకు విష్ణుపెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఆయనతో పనిచేయటం హ్యాపీగా ఉందని, ఎంతో నేర్చుకున్నానని అన్నారు. ఈప్రయాణం ఎంతో విలువైందని తెలిపారు. మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈచిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పాన్‌ఇండియా ప్రాజెక్టు షూటింగ్ చివరి దశకు చేరుకుంది. త్వరలో దీన్ని పూర్తిచేసి ప్రమోషన్స్‌ను కూడా స్టార్ట్‌చేయనున్నారు.

## భారీఎత్తున రిలీజ్‌కు 'సత్య' రెడీ



ప్రతి నాన్న, కొడుక్కి ఏమిద్దామా అని ఆలోచించే సొసైటీ మనంది. అలాంటి సొసైటీలో నా వల్ల అమ్మా, నాన్నలు ఇబ్బంది పడకూడదు అని ఆలోచించే కొడుకు కథతో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా 'సత్య'. హరరేశ్, ప్రార్థనా సందీప్‌లు జంటగా నటించిన ఈచిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకుడు., శివమ్ మీడియా బ్యానర్ లో శివ మల్లాల నిర్మాతగా తెరకెక్కిన ఈచిత్రాన్ని మే 10న విడుదల చేయనున్నట్టు యూనిట్ తెలిపింది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న సత్య చిత్రానికి సెన్సార్ బోర్డు యు సర్టిఫికెట్ అందించి. ఈసందర్భంగా నిర్మాత శివమల్లాల మాట్లాడారు. సినిమాకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మే 10న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, సత్య సినిమా తెలుగులో పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు.

## 'దేవకీ నందన వాసుదేవ' ఫస్ట్ సింగిల్ రిలీజ్



సూపర్‌స్టార్ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్ తన రెండో చిత్రం దేవకీనందన వాసుదేవ..లో మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్నారు. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించారు. ఆధ్యాత్మిక అంశాలతో కూడిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్. హనుమాన్ ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు. సాయిమాధవ్ బుర్రా డైలాగులు రాశారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం1గా ఎన్నారై (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ చిత్రాన్ని నిర్మించారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఫస్ట్‌సింగిల్ ఏమయ్యిందే ప్రోమోతో టీజర్ చేసిన తర్వాత మేకర్స్ తాజాగా లిరికల్ వీడియోను విడుదల చేశారు. భీమ్స్‌సిసిరోలియో సంగీతం అందించారు.. అశోక్ గల్లా అందంగా కన్పించారు.. ఆయన డ్యాన్స్ కూల్‌గా ఉంది. లవ్‌ట్రాక్ అందంగా ఉంది.



న్యూ ఫొటో షూట్
మృణాల్ ఠాకూర్

## 'లక్ష్మీ కటాక్షం'



మహతి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి యు. శ్రీనివాసులరెడ్డి, బి.నాగేశ్వరరెడ్డి, వహీద్ షేక్,కే.పురుషోత్తంరెడ్డి నిర్మించినచిత్రం లక్ష్మీ కటాక్షం. పొలిటికల్ సెటైరికల్ డ్రామాతో రాబోతోంది. ఓటర్లే వారి ఓటుకు ఒక రేటు ఫిక్స్‌చేసుకుని నాయకులను ముప్పుతిప్పలు పెడుతూ డ్రామాతోపాటు, హాస్యం జోడించారు. మే 10న థియేటర్లలో విడుదల చేయనున్నారు.

## 'ప్రేక్షకుల స్పందన ఆనందాన్నిస్తోంది'



అభినవ్ గోమటం టైటిల్ పాత్రలో నటించిన చిత్రం మై డియర్ దొంగ.. శాలినీ కొండెపూడి, దివ్య శ్రీపాద, నిఖిల్ గాజుల, వంశీధర్‌గౌడ్, తదితరులు నటిస్తున్నారు. బిఎస్ సర్వాంగ కుమార్ దర్శకత్వం వహించారు. క్యామ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గోజుల మహేశ్వర్‌రెడ్డి నిర్మించారు. ఈచిత్రం ఆహాలో విడుదలైన ఘన విజయం సాధించింది. యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. నిర్మాత మహేశ్వర్‌రెడ్డి, నిఖిల్, స్నేహల్, దర్శకుడు సర్వాంగకుమార్, హీరో అభినవ్ గోమటం తదితరులు మాట్లాడారు.

## యూత్ మెచ్చేలా పతంగ్



ఇప్పటి వరకు భారతీయ సినిమాలో తొలిసారి పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్.. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమ రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తోపాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. టీజర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా టీజర్‌ను విడుదల చేశారు.




## వైట్ ఈజ్ ఆల్వేస్ రైట్



వార్డ్‌రోబ్ ముందు నిల్చొని ఏం వేసుకోవా లబ్బా అన్న సందేహం వచ్చిన ప్రతిసారీ తెలుపు రంగుకి ఓటెయ్య మంటారు ఫ్యాషన్ నిపుణులు. వైట్ ఈజ్ ఆల్వేస్ రైట్ అనేది వారి నినాదం. **అందుకు కారణాలు ఏమిటంటే..**

తెలుపు వేసుకునవారికే కాదు.. చూపరులకూ తెలియకుండానే ప్రశాంతతను అందిస్తుంది. ఏ రంగుతోనైనా ఇట్టే జత కట్టేస్తుంది. అందుకే ఫ్యాషన్ ప్రపంచంలో దీనిది ఎప్పుడూ ప్రత్యేక స్థానమే! సంప్రదాయపరంగానూ పవిత్రత, శాంతి, స్వచ్ఛతకు చిహ్నాలుగా భావిస్తాం. వివాహ వేడుకలోనూ ధవళ వర్ణానికి చోటిస్తాం. ఇదంతా సరే కానీ.. ఇప్పుడు ఈ రంగు ప్రస్తావన ఎందుకంటారా? అసలే వేసవి. మండే ఎండలకు తోడు.. ఉక్కిరిబిక్కిరి చేసే ఉక్కపోత ఒకటి. వాతావరణం ఎలాగున్నా తమకంటూ ఓ ప్రత్యేకత ఉండాలి. ఎల్లప్పుడూ పర్‌ఫెక్ట్‌గా ఉండాలి అనుకుంటుంది ఈ తరం. అలాంటివారికి తాజాగా కనిపించేలా మాయ చేసే వైట్‌నే సూచిస్తున్నారు



ఫ్యాషనిస్టులు. పైగా ఇప్పుడు ఆల్‌వైట్ స్టైల్ స్టేట్‌మెంట్‌గానూ మారింది. కాస్త వదులుగా ఒంటికి హాయినిచ్చే కాటన్,లినెన్, ఖాదీ రకాలను ఎంచుకుంటే సరి. మేనికీ చల్లదనం రోజంతా ఉత్సా హంగానూ ఉండొచ్చు. కుర్తీ-ప్యాంట్, జీన్స్ మీద టాప్, లాంగ్ స్కర్ట్- క్రాప్‌టాప్, రఫుల్ ఫ్రాక్.. మీ స్టైల్‌కి తగ్గట్టుగా ఎంచుకోవడమే తరవాయి. మరి వేడుకప్పుడో అంటే..దానికీ సిద్ధమైన డిజైన్లు మార్కెట్‌లో ఉన్నా యి. కుర్తీ-పెన్సిల్ కట్ ప్యాంట్, షరారా, సైడ్ స్లిట్, ఫ్రంట్ స్లిట్ లాంగ్ ఫ్రాక్‌లు, లెహెంగాలూ, చీరలకూ కొదవేం లేదు. అవసరమైతే డ్రెస్‌లకు కలంకారీ, పట్టు, డై వేసిన భిన్న రకాల దుపనపట్టాలను జోడించుకుంటే సరి. తెలుపు వస్త్రాలకు ఎక్కువ నగల అవసరమై ఉండదు. అంటే మినిమల్ మంత్రం పనిచేస్తుందన్న మాట. కాలేజీ అయినా, ఆఫీసుకైనా.. వేడుకలైనా.. స్నేహితులతో సరదా సమయ మైనా కళ్లు మూసుకుని తెలుపును ఎంచేసుకోండి. ప్రకృతి కాంతలా.. మోడరన్ దేవకన్యలా మెరిసిపోతారంటే నమ్మండి. ❐



చెలి



## మహిళలు రాజకీయాల్లో రాణించేలా..

అడవాళ్లకు రాజకీయాలెందుకు అని చిన్నచూపు చూసే మగవాళ్లున్నట్లే. అమ్మో రాజకీయాలా అని భయపడి వెనకడుగు వేసే మహిళలూ ఉన్నారు. ఇందుకు కారణం.. ఒక్కసారి ఈ రంగంలోకి అడుగుపెడితే, ఆమె స్త్రీత్వాన్ని లక్ష్యంగా చేసుకుని.. వివక్ష చూపించేవారు కొందరైతే, తన్ని నిలువ రించడానికి ఆమె వ్యక్తిత్వాన్నే హననం చేయాలను కునేవారు ఇంకొందరు. ఈ పరిస్థితిని మార్చి వారిని రాజకీయాల్లో రాణించేలా చేయాలనుకున్నారు భోపాల్‌కి చెందిన కాంక్షి అగర్వాల్. ఇందుకోసమే మొదటిసారి మహిళలకోసం 'నేత్రి'ని స్థాపించారు.

ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో మహిళలకు ప్రయోనం కలిగేవి ఉండాలంటే వారి ప్రాతినిత్యం ఎక్కువగా ఉండాలి. మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం మహిళల శానిటరీ న్యాప్కిళ్లపై 18 శాతం జిఎస్‌టి విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందుకు కారణాలను అన్వేషిస్తుంటే జిఎస్‌టి శ్లాబులను నిర్ణయించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కౌన్సిల్‌లో ఒక్క మహిళ కూడా లేరని తెలిసి ఆశ్చర్యపోయా. ఒకవేళ అందులో స్త్రీలు ఉంటే ఈ నిర్ణయాన్ని అడ్డుకునేవారు. లేంటే కనీసం ప్రశ్నించేవారు. ఇదే కాదు.. ఏ చట్టం చేసినా ఆడవారి ప్రాధాన్యం ఉన్నప్పుడే దేశం అభివృద్ధిపథంలో పయనిస్తుంది. ఇందుకోసం తప్పనిసరిగా రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితేనే అసమానతలు తగ్గేది అంటారు కాంక్షి. ఈమెది మధ్యప్రదేశ్‌లోని భోపాల్. అక్కడే ఎంటెక్ పూర్తి చేశారు. ఆపై ముంబయిలోని టాటా సోషల్ సైన్సెస్ నుంచి అర్బన్ పాలసీ అండ్ గవర్నెన్స్‌లో మాస్టర్స్ చేశారు. అదే సమయంలో లెజిస్లేటివ్ ఎయిడ్ టు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ (ఎల్ఎఎమ్‌పి) ఫెలోషిప్ రూపంలో ఎంపిలు, ఎమ్మెల్యేలతో కలిసి పనిచేసే అవకాశం లభించింది. అప్పుడప్పుడ మహిళల సంఖ్య తక్కువగా ఉండటం చూసి రాజకీయాల్లో వారి సంఖ్య పెరిగేలా కృషి చేయాలనుకున్నారు. ఆ ప్రయత్నంలోనే ఐఐఎం బెంగళూరు సోషల్ లాంచ్ ప్యాడ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నేత్రీ ఫౌండేషన్ పేరుతో ఇంక్యుబేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు.



**గ్రామాలే ప్రాతిపదికగా..**

మహిళలు.. ఎన్నికల్లో పోటీ చేయడానికీ, రాజకీయ నిపుణులుగా, రాజకీయ సంస్థల వ్యవస్థాపకులుగా మారడానికీ కృషి చేస్తుంది నేత్రి. ఇందుకోసం ప్రత్యేక కోర్సులను నిర్వహించడంతో పాటు, ఆయా పార్టీల తరఫున రాజకీయ అభ్యర్థులకూ, ఔత్సాహికులకూ అవసరమైన శిక్షణ, నైపుణ్యాలను అందచేస్తుందీ సంస్థ. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి ఒక్కో మెట్టూ ఎక్కుతూ పాలిటిక్స్‌లో ఎలా రాణించాలి? ఎన్నికల వ్యవస్థ ఎలా ఉంటుందనే విషయాలెన్నో నేర్పిస్తారు. ఇందుకు బూత్ మేనేజ్‌మెంట్, నియోజక వర్గాల నిర్వహణ, నామినేషన్లు వేయడం, ఆర్గనైజింగ్ స్కిల్స్, సోషల్ మీడియా ఖాతాల నిర్వహణ వంటి విషయాలపై క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పిస్తారు. కార్యనిర్వాహక వ్యవస్థ, శాసనసభల పనితీరు, ప్రభుత్వ పాలసీల అమలు గురించీ శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ప్రముఖ రాజకీయ పార్టీలు, పబ్లిక్ పాలసీ నిపుణులు, న్యాయకోవిదులతో కలిసి చర్చావేదికలు నిర్వహించడం, తరగతులు చెపినపంచడం వంటివెన్నో చేసానతరు. భోపాల్‌తో పాటు బరేలీ, రాయ్‌బరేలీ, అమేథీ.. వంటి ప్రాంతాల్లోని మహిళలతో కలిసి పనిచేశారు. ప్రస్తుతం బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ సేవలందిస్తున్నారు.

కాంక్షి.. జెండర్ యాక్టివిస్ట్ మాత్రమే కాదు. టెక్నాలజీ, సోషల్ జెండర్, పాలిటిక్స్‌పై పనిచేస్తున్న పాలసీ రిసెర్చర్ కూడా. ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్‌లెన్నో అందుకున్నారు. తన కృషికిగానూ ఐక్యరాజ్యసమితి అందించే కరమ్‌వీర్ చక్ర అవార్డునీ రెండుసార్లు అందుకున్నారు. ఇక భవిష్యత్తులో ఆమె సారథ్యంలోనైనా మహిళా సాధికారత సాధనయమవుతుందని ఆశిద్దాం. ❐

## దేవుడి ప్రేమ అనంతం

'ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను' (యెషయా 66:13), 'స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండా తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరవను, చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను' (యెషయా 49:15). నేడు 'మదర్స్‌డే', అంతర్జాతీయ తల్లుల దినోత్సవం'. అమ్మ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇందులో మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రేమ గురించి అసలు వర్ణించడం మన చేత కాదు. దేవాదిదేవుడు తన ప్రేమను 'తల్లి ప్రేమ'తో పోలుస్తున్నాడు. అమ్మ అన్నివేళలా తన పిల్లలను కనిపెట్టుకుని ఉండలేకపోవచ్చు. తను ఒక మనిషే కదా! ఆమెకు విశ్రాంతి అవసరమే, సంపాదన అవసరమే కదా, అయినా నిద్రలోనైనా, పనులోనైనా తన పిల్లలను ఒక కంట కనిపెడుతూనే ఉంటుంది. దేవుడి ప్రేమ ఎంత గొప్పది అంటే, ఆయన మనల్ని తన అరచేతిలో చెక్కుకున్నాడు. తల్లి అయినా మర్చిపోతుందేమో కానీ దేవుడు మనల్ని మర్చిపోడు. ఆయనే మనల్ని సృష్టించాడు కాబట్టి, మనకోసం తన ప్రాణాలి అర్పించాడు. మనం ఆయనను సేవించాలని, ఆయనతో సహవాసం కలిగి ఉండాలని దేవుడి ఆకాంక్ష.



కాబట్టి తల్లికంటే అమితంగా ప్రేమించే దేవుడితో మనం పయనిద్దాం.

\- పి. వాణిపుష్ప

అంతర్వాణి

## నిమిషానికి ఇరవైసార్లు..

'వాలు కనులదానా నీ విలువ చెప్పుమైనా' అంటూ.. ఆడవాళ్ల కళ్లను వర్ణిస్తూ పాటలు ఎన్నో.. అయితే కళ్లని అందంగా అలంకరించుకోవడమే కాదు, వాటిని కాపాడుకోవడంలోనూ మనమే ముందున్నామట. ఎలాగంటారా.. స్త్రీలు నిమిషానికి ఇరవైసార్లు కనురెప్పలు వేస్తే, మగవారు 11 సార్లు మాత్రమే రెప్పవేస్తారని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల కళ్లల్లోని దుమ్మూధూళి బయటికి వచ్చి పొడిబారడం, మంట, దురద వంటి సమస్యలూ తగ్గుతాయట. ❐

## రుచికరమైన వడియాలు

### టామాటా అటుకులతో..

**కావలసినవి :** టామాటోలు-అర కిలో, అటుకులు-మూడు కప్పులు, ఉప్పు-రుచికి తగినంత, నువ్వులు-ఐదు చెంచాలు, జీలకర్ర-రెండు చెంచాలు.

**తయారీ :** టొమాటోలను మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో నువ్వులు, జీలకర్ర ఉప్పు, అటుకులు వేసి అర గంట నానబెట్టాలి. ఈ మిశ్రమాన్ని చెంచా చొప్పున తీసుకుంటూ.. ట్రేలో చిట్టి గారెలంత సైజులో పల్చటి వడియాలు వేసి.. ఎండబెట్టాలి. సాయంత్రం లోనికి తెచ్చి, రెండో రోజు కూడా ఎండబెట్టాలి. వీటిని తడి లేని డబ్బాలో నిలవ చేసుకుంటే సరి.



### గోధుమ పాలతో...

**కావలసినవి :** గోధుమలు-4 కప్పులు, ఉప్పు-రుచికి తగినంత, జీలకర్ర-2, చెంచాలు, పచ్చిమిర్చి ముద్ద చెంచా, ఇంగువ-చిటికెడు.

**తయారీ :** గోధుమలను ముందు రోజు రాత్రి నానబెట్టాలి. మర్నాడు ఉదయం ఆ నీళ్లు తీసేసి.. కప్పు నీళ్లు పోసి మెత్తగా గ్రైండ్ చేసి, వడకట్టి గోధుమ పాలు తీయాలి. ఆ పిండిలో ఇంకొన్ని నీళ్లు పోసి మరోసారి వడకడితే ఇంకొన్ని పాలు వస్తాయి. ఈ పాలను మందపాటి పాత్రలో పోసి.. మరిగించాలి. అందులో పచ్చిమిర్చి ముద్దు. ఉప్పు, జీలకర్ర, ఇంగువలను వేయాలి. మధ్య మధ్యలో కలియ తిప్పుతూ ఉడికించి, పాలు చిక్కబడిన తర్వాత దించేయాలి. చల్లారేసరికి ఇంకొంచెం గట్టిపడి, పిండిలా తయారవుతుంది. దీంతో పాలిథిన్ కాగితం మీద వడియాలు వేసి, ఎండబెట్టాలి. పచ్చిగా అనిపిస్తే రెండోరోజు కూడా ఎండ బెట్టి, భద్రం చేసుకోవాలి. నూనెలో వేయించిన ఈ వడియాలు అన్నంలో నంజుకోవడానికే కాదు చిరుతిండిగానూ బాగుంటాయి. ❐






# కరీంనగర్ పార్లమెంటులో రసవత్తర పోరు

-కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ మధ్య గట్టి పోటీ
-గెలుపు మాదే అంటున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు
-జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రచారం
-పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపెవరిది..?

(ప్రభాతవార్త / కరీంనగర్ బ్యూరో) తెలంగాణ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో కరీంనగర్ ఒకటి, అందులో కరీంనగర్, చొప్పదండి, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, హుజూరాబాద్, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలు కరీంనగర్ లోక్ సభస్థానం పరిధిలోకి వస్తాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కరీంనగర్ నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకునే తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలిగారు. రెండు ఉపెన్నికలు సహా మొత్తం మూడుసార్లు ఇక్కడి నుంచి కేసీఆర్ ఎంపీగా విజయం సాధించారు. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) ఆవిర్భవించిన తర్వాత తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ఈ నియోజకవర్గం నుంచి మూడు సార్లు భారీ మెజార్టీతో గెలుపొందారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం 1952లో ప్రారంభమైనప్పటి నుండి కరీంనగర్ సీటు కాంగ్రెస్ కంచుకోటగా ఉంది, వివిధ సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణ ప్రజా సమితి, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ వంటి వివిధ రాజకీయ సంస్థలు విజయం సాధించాయి. సార్వత్రిక సమరంలో భాగంగా తెలంగాణలో పోలింగ్‌కు గడువు దగ్గర పడుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే సిద్ధం చేసిన ప్రచార వ్యూహాలను అమలు చేసే పనిలో నిమగ్నమయ్యాయి.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, కేంద్రంలో హ్యాట్రిక్ సాధించేందుకు బీజేపీ సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఈసారి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో త్రిముఖపోరు తప్పేలాలేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు వెలమ సామాజిక వర్గానికి చెందిన నేతలను పోటీలో ఉంచగా బీజేపీ మాత్రం బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలో నిలిపాయి.

**నియోజకవర్గం ఓటర్ల వివరాలు ఇలా..**

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా అందులో కీలకమైన పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఒకటి కరీంనగర్. ఇక ఓటర్ల పరంగా చూస్తే ఈ లోక్‌సభ నియోజకవర్గంలో దాదాపు 17 లక్షల పైచిలుకు పైగా ఓటర్లు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో పురుష ఓటర్ల సంఖ్య 5,58,800 కాగా, మహిళా ఓటర్ల సంఖ్య 5,88,108. నియోజకవర్గంలో అత్యధికంగా మహిళ ఓటర్లే ఉండటంతో వారి ఓట్లే కీలకంగా పార్లమెంట్ ఎన్నికల్లో మారనున్నాయి. ఈ లోక్‌సభ నియోజక వర్గంలో 7 అసెంబ్లీ స్థానాలు ఉంటాయి.

**పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు**

బీజేపీ పార్టీ నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావు, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపి బోయిన పల్లి వినోద్ కుమార్‌లు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థులుగా బరిలో నిలిచి పోటీలో ఉన్నారు.

**-బీఆర్ఎస్ అభ్యర్థిగా వినోద్ కుమార్ పోటీ..**

విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన రాజకీయ నాయకుడు ఆయన అసాధారణ పరిస్థితులను సైతం అనుకూల పరిస్థితులుగా మార్చుకొగల అపర చాణక్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్. న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా మంచి పేరున్న నాయకుడు వినోద్, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్ రావుకు అత్యంత సన్నిహితుడిగా, అప్పుడిగా పేరున్న నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి వినోద్.. వినోద్‌కి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా మరోసారి పోటీ చేసే అవకాశాన్ని కేసీఆర్ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో గెలిచి గులాబీ బాస్ కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలనే ఉద్దేశంతో వినోద్ నియోజక వర్గంలో గత సంవత్సరం నుండి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ అటూ పార్టీ క్యాడర్ తో పాటు ఇటూ ప్రజలతో మమేకం అవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ముందుకు సాగుతున్నారు. వినోద్ కుమార్ 14 సంవత్సరాల వయసులోనే విద్యార్థి రాజకీయాల్లోకి అడుగు పెట్టాడు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ యొక్క విద్యార్థి విభాగం అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్)లో చేరాడు. విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొని విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు. విశ్వవిద్యాలయ విద్యార్థులు యూనియన్‌లలో ఎఐఎస్ఎఫ్ యొక్క రాష్ట్ర,



జాతీయ సంఘాలలో వివిధ పదవులను అధిరోదించాడు. ఆ సమయంలో వరంగల్ జరిగిన వివిధ ప్రజా ఉద్యమాలు, ఆందోళనలలో పాల్గొన్నాడు.

**-కాంగ్రెస్ అభ్యర్థిగా రాజేందర్ రావు**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏప్రిల్ 24న వెలిచాల రాజేందర్ రావు అభ్యర్థిత్వాన్ని ఖారారు చేసింది. బిఫామ్ ఇచ్చింది. అభ్యర్థి ఎంపికపై అధిష్టానం ఆచితూచి అడుగులు వేసి చివరకు ఖమ్మంతో ముడిపెట్టి, ఖమ్మంలో రెడ్డికి టికెట్ ఇవ్వడంతో కరీంనగర్‌లో వెలమ సామాజిక వర్గానికి చెందిన రాజేందర్ రావును టికెట్ వరించింది. కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్ రావు. పోలింగ్‌కు గడువు దగ్గర పడుతుండడంతో ప్రచారానికి కేవలం 15 రోజులు మాత్రమే ఉండడంతో గ్రామ గ్రామాన ఇంటింటా ప్రచారం ముమ్మరం చేయాలని, అందుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే పనిలో మంత్రి పొన్నంతో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు నిమగ్నమయ్యారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన ఐదు న్యాయాలు, 25 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. పాంచ్ న్యాయ్‌లోని యువ న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, సామాజిక న్యాయంతో పాటు 25 గ్యారంటీ హమీలను, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించే కాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసేలా ఏర్పాట్లు చేశారు.

**బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్..**

గడిచిన ఐదేళ్లలో 12వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని బండి సంజయ్ చెప్తున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఎంపీగా తాను విజయం సాధించనన్నారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గం నుంచి బీజేపీకి చెందిన బండి సంజయ్ కుమార్ సంచలన విజయాన్ని అందుకున్నారు. అంతకుముందు కరీంనగర్ కార్పొరేటర్‌గా పని చేసిన సంజయ్.. ఎంపీగా గెలిచాక రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు చేటప్టిన సంజయ్.. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి చేశారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా బాధ్యతలు సంజయ్ నిర్వహిస్తున్నారు. కీరంనగర్ లోక్ సభ నియోజకవర్గం చరిత్రను గమనిస్తే.. 1952లో తొలి ఎన్నికలు జరిగిన నాటి నుంచి 1991 ఎన్నికల వరకు రెండు ఎన్నికల్లో మినహా మిగతా అన్ని పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఇక్కడి నుంచి విజయం సాధించారు. 1996లో టీడీపీకి చెందిన ఎల్.రమణ కరీంనగర్ ఎంపీగా విజయం సాధించగా.. 1999, 2004ల్లో టీడీపీతో పొత్తుతో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన సీహెచ్.విద్యాసాగర్ రావు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ చివరిసారిగా 2009లో ఇక్కడ విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్ ఎంపీగా గెలుపొందారు. భారత్ రాష్ట్ర సమితి పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత కరీంనగర్ నియోజకవర్గం కేంద్రంగానే ఆయన రాజకీయాలు నడిపారు. 2004లో కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్.. 2006, 2008ల్లో తన ఎంపీ పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో విజయం సాధించారు. తద్వారా తెలంగాణ సమస్యను దేశం మొత్తం చర్చించుకునేలా చేశారు. 2006తో పోలిస్తే 2008లో కేసీఆర్ మెజార్టీ గణనీయంగా తగ్గింది. 2009లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా వినోద్ కుమార్ పోటీ చేసి ఓడిపోయారు. కానీ 2014లో వినోద్ కుమార్‌ను విజయం వరించింది. కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి బద్ధం ఎల్లారెడ్డి, ఎంఆర్ కృష్ణ, జువ్వాడి చొక్కారావు, ఎం.సత్యనారాయణరావు, సీహెచ్.విద్యాసాగర్ రావు, కేసీఆర్, బండి సంజయ్ లాంటి నేతలు ఎంపీలుగా గెలుపొందారు. చొక్కారావు, సత్యనారాయయణరావు, ఎల్.రమణ, పొన్నం ప్రభాకర్ లాంటి నేతలు తర్వాతి కాలంలో రాష్ట్ర మంత్రలుగా పని చేశారు. కరీంనగర్ నుంచి గెలిచిన కేసీఆర్ కేంద్ర మంత్రిగానూ బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన తొలి సీఎం అయ్యారు. బీజేపీ నేత సీహెచ్.విద్యాసాగర రావు వాజ్‌పేయి హయాంలో కేంద్ర సహాయ మంత్రిగా పని చేయడంతో పాటు 2014లో గవర్నర్ అయ్యారు.

# తిరుపతి పార్లమెంటులో హేమాహేమీల పోటీ



(ప్రభాతవార్త / తడ) ఆధ్యాత్మిక నియోజకవర్గం తిరుపతి ఎస్సీ పార్లమెంటుకు ఈ సారి కూడా రసవత్తర పోరు తప్పలేదు. ఇక్కడ అభ్యర్థుర పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్‌లు అభ్యర్థులుగా వరుసగా మద్దెల గురుమూర్తి, వెలగపల్లి వరప్రసాదరావు, చింతామోహన్‌లను నిలబెట్టాయి. వీరితోపాటు పలు జాతీయ పార్టీలు, ఇండిపెండెంట్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి పోటీ చేస్తున్నారు. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, సర్వేపల్లి, వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో మూడు నియోజకవర్గాలు ఎస్సీ రిజర్వుడు కావడం విశేషం. 1952లో ఏర్పడిన తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఆ ఒక్కసారి తప్ప ఆ తర్వాత ఎస్సీలకే రిజర్వు చేసిఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం కూడా ఇది ఎస్సీ కోటా లోకే వెళ్లింది. జనరల్‌గా ఉన్నప్పుడు ఎంఎ అయ్యంగార్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం రెండుసార్లు చిత్తూరు దాస్, మరో రెండు సార్లు టి.బాలకృష్ణయ్య కాంగ్రెస్ అభ్యర్థులుగా విజయంసాధించారు. ఆ తర్వాత పసల పెంచలయ్య ఒక సారి కాంగ్రెస్ ఐ తరపున పోటీ చేసి గెలిచారు. అనంతరం మూడుసార్లు వరుసగా చింతామోహన్ ఇక్కడ ఎంపీగా విజయం సాధించారు. అందులో ఒకసారి తెలుగుదేశం పార్టీ నుంచి, మరో రెండుసార్లు కాంగ్రెస్ తరపున ఆయన గెలిచారు. ఈ నియోజక వర్గం నుంచి నెలవలసుబ్రహ్మణ్యం కాంగ్రెస్ తరపున గెలిచి ఉన్నారు. తిరిగి చింతామోహన్ మళ్లీ గెలిచారు. అనంతరం ఒకసారి టీడీపీ పొత్తులో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి ఎన్.వెంకటస్వామి విజయం సాధించారు. 2004, 2009లలో చింతా మోహన్ కాంగ్రెస్ తరపున గెలుపొందారు. ఆయన మొత్తం ఆరు సార్లు ఇక్కడి నుంచి ఎంపీగా గెలిచి ఒకసారి కేంద్రంలో మంత్రిగా కూడా ఉన్నారు. 2014లో వైసీపీ ఆవిర్భావం తర్వాత వెలగపల్లి వరప్రసాదరావు ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. 2019లో వైసీపీ అభ్యర్థి బల్లి దుర్గాప్రసాద్ గెలుపొందారు. అనంతరం దుర్గాప్రసాద్ మరణంతో 2022లో ఉపఎన్నిక జరగగా వైసీపీకే చెందిన మద్దెల గురుమూర్తి గెలిచారు. ఈ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా చింతా మోహన్, వైసీపీ అభ్యర్థిగా మద్దెల గురుమూర్తి, టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి వి.వరప్రసాద్ బరిలో ఉన్నారు. ఇక్కడ ముగ్గురూ గతంలో తిరుపతి ఎంపీలుగా గెలుపొందిన వారే కావడం విశేషం. అయితే వరప్రసాద్ వైసీపీ నుంచి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో చింతా మోహన్ టీడీపీలో రాజకీయ అరం గేట్రం చేసి అనంతరం గెలిచినా ఓడినా కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్నారు. మొత్తం మీద తిరుపతి పార్లమెంటు ఎన్నికల్లో చింత చిగురు వరప్రసాదం ఏ అభ్యర్థికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది.





# 'ఉండి' పోరు రసవత్తరం

**రంగంలో త్రిబుల్‌ఆర్**
**సైకిల్ హ్యాండ్ ఇస్తే సింహంగా మారిన శివ**

(ప్రభాతవార్త / ఏలూరు - ఉండి) ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పుడు అందరి దృష్టి ఉండి నియోజక వర్గం మీదే వుంది. ఇక్కడ బరిలో 13మంది పోటీలో ఉండగా ప్రధానంగా ముక్కోణపు పోటీ జరుగుతుంది. ఉండి నుంచి ఎంపి రఘురామకృష్ణంరాజు చివరి నిమిషంలో సైకిల్‌పై ఎక్కారు. దీంతో 10రోజులు పాటు నియోజక వర్గంలో జనసేన, తెలుగుదేశం శ్రేణులతో పాటు రామరాజు, శివ అభిమానుల్లో తుఫాను లేచింది. అవన్నీ సద్దుమణిగి చివరిలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో వున్న వేటుకూరి శివ కూడా పోటీ నుంచి తప్పుకుంటారని త్రిబుల్ ఆర్ శిబిరంలో వినికిడి వచ్చింది. కానీ శివ స్వతంత్ర అభ్యర్థిగా గట్టిపోటీ ఇవ్వడానికి నిర్ణయించుకుని బ్యాలెట్‌లో సింహంగా మారారు. ఆయనకు సింహం గుర్తు వచ్చింది దీంతో ఉండిలో సింహం, సైకిల్, ఫ్యాన్ మధ్య ముక్కోణపు పోటి జరుగుతోంది. ఉండి నియోజక వర్గంలో 2లక్షల 19వేల 488మంది ఓటర్లు వున్నారు. మున్సిపల్ కేంద్రమైన ఆకివీడుతో పాటు ఉండి, పాలకోడేరు, కాళ్ళ మండలాల గ్రామాలు ఈ నియోజక వర్గంలో వున్నాయి. దాదాపు 75 గ్రామాలతో పాటు 25 మున్సిపల్ వార్డులతో ఉండి ముడిపడి వుంది. దంతులూరి నారాయణరాజు 1952లో మొదటి శాసన సభ్యునిగా ఉండి చరిత్రను ప్రారంభించారు. ఆ తర్వాత అత్యధిక కాలం అబ్బాయిరాజుగా పిలువబడే కలిదిండి రామచంద్రరాజు 1983 నుండి 1999 వరకు శాసన సభ్యునికి సైకిల్ గుర్తుపై ఎన్నికై మంత్రిగా టిటిడా ఛైర్మన్‌గా పనిచేసారు. సైకిల్‌కు పాతపాటి సర్రాజు బ్రేకు వేశారు. ఆ తర్వాత 2009, 2014 ఎన్నికలలో వేటుకూరి వెంకట శివరామరాజు ఎమ్మెల్యేగా గెలవటమే కాకుండా ఆయన ఎమ్మెల్యేగా భిన్న కార్యక్రమాలు చేపట్టి ఉమ్మడి పశ్చిమలో ఆయనే కలవపూడి శివ అని గుర్తింపుపొందారు. వర్తమాన రాజకీయాలలో వైసిపి ఎంపిగా గెలిచి త్రిబుల్‌ఆర్ ఆ పార్టీకి ఏకుమేకై ఎలా చెమటలు పట్టించి గుర్తింపు పొందారో అలాగే శివ కూడా ఇప్పుడు టిడిపిలో రెబల్‌గా మారారు. బరి వదలటానికి ఎంతటి నాయకుడు గురిపెట్టిన వెనకడుగు వేయలేదు. బ్యాలెట్‌లో సింహంలాగే గాండ్రించి నిలుచారు. వైసిపి నుండి పివిఎల్ నరసింహరాజు ఇక్కడ బరిలో వున్నారు ఆయన కూడా సంక్షేమంతో పాటు టిడిపిలోని అసంతృప్తిని ఓట్ల రూపంలో పొందెందుకు వ్యూహ రచన చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే మంతెన రామరాజుకు టికెట్ రాకపోవడంతో తొలుత అగ్గిలేచినా హైకమాండ్ రామరాజుకు ఎమ్మెల్సీ హామీ ఇస్తూ జిల్లా అధ్యక్ష పదవి మేడలో వేసి వ్యతిరేక వాయిస్‌ను అదుపు చేసుకోగలిగింది. అయితే శివ విషయంలో సైకిల్ పెద్దల ప్రయత్నాలు ఫలించలేదు. పాతపాటి సర్రాజు మరణం ఈ నియోజక వర్గంలో వైసిపికి లోటును తెచ్చింది. టిడిపి రెబల్స్‌తో అలాగే సైకిల్ కూడా ఇబ్బంది ఏర్పడింది. త్రిబుల్‌ఆర్ మాత్రం తనదైన చతురతతో వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. దీనితో ఉండిలో రసవత్తర రాజకీయం నడుస్తోంది. ఏ అభ్యర్థి గెలుస్తారన్న విషయం ప్రస్తుతం చర్చనీయంగా, ఉత్కంఠగా మారింది.








# శ్రీశైలం నియోజకవర్గం ఏ పార్టీ అభ్యర్థిని వరించునో!

**వైసిపి, టిడిపి అభ్యర్థుల హోరాహోరి ప్రచారాలు**

(ప్రభాతవార్త / ఆత్మకూరు) శ్రీశైలం నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థికి వరించునో అని హోరాహోరీగా టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య ప్రచారాలు జోరుగా కొనసాగుతున్నాయి. కంచుకోట శ్రీశైలం నియోజకవర్గంలో 45 సంవత్సరాలుగా ఏకదాటిగా తరతరాలుగా నియోజకవర్గ ప్రజల కోసం సేవలు చేస్తూ రాజకీయంగా ముందుకు వెళ్తున్న కుటుంబం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి కుటుంబమని చెప్పవచ్చు. 2010 సంవత్సరంలో శ్రీశైలం నియోజకవర్గంలో అడుగు పెట్టి 2014 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెంది. మరో మారు వైసిపి పార్టీ అభ్యర్థిగా బరిలో నిలచిన ఎంఎల్ఏ శిల్పా చక్రపాణి రెడ్డి 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా ఎంఎల్ఏను గెలిపించుకున్నారు. ప్రస్తుతం 2024 సంవత్సరం సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య హోరాహోరీగా రాజకీయం కొనసాగుతుందని చెప్పవచ్చు. బుడ్డా కుటుంబంలో 4తరాలుగా రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబంగా మంత్రుల పదవులు వరించి రాజకీయంను నేటికి కొనసాగిస్తునే ఉన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి పార్టీని ఆదరించే విధంగా నియోజకవర్గ ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇదే తరహాలోనే వైసిపి అభ్యర్థి సిటింగ్ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి కుటుంబ సభ్యులందరితో కలసి రెండో సారి ఎంఎల్ఏగా గెలుపోందేందుకు ప్రచారంను జోరుగా కొనసాగిస్తున్నారు. మొత్తం నియోజకవర్గంలో 1,85లక్షలకు పైగా ఓటరులు ఉండగా అందులో వైసిపి, టిడిపి పార్టీల మధ్య జరుగుతున్న రాజకీయాలో అత్యధికంగా ఈ సారి జరగబోయో సార్వత్రిక ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపోందే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు సమాచారం. ఓటరులలో మార్పు రావడంతో రాజకీయం కొత్త తరహాలో కొనసాగుతున్నప్పటికి వైసిపి పార్టీలో అసమతి, అలకలు నేటికి కొనసాగుతున్నప్పటికి అభ్యర్థికి గెలుపే లక్ష్యంగా ఉంచుకోని కుటుంబ సభ్యులతో కలసి నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రచారకార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. విద్యావంతులు మేదావులు ఈ సారి జరగబోయో ఎన్నికలకు వైసిపిపార్టీని ఆశీర్వదించలేమని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో జరిగే రాజకీయాల పరిణామాల దృష్ట్య త్వరలోనే అభ్యర్థుల భవిత్యాని ఓటరులు తీర్పు ఇవ్వనున్నారు. మే 13వతేదిన శ్రీశైలం నియోజకవర్గంలో ఓటింగ్ వేసేందుకు ఎన్నికల అధికారులు అన్ని చర్యలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఇరు పార్టీల నేతలు గెలుపు ఓటమిలపైన ప్రచారాలు కొనసాగించే విదంగా ప్రజలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఈ సారి జరగబోయో సార్వత్రిక ఎన్నికల్లో శ్రీశైలం గడ్డపై ఏ పార్టీ జెండా ఎగరవేస్తారో వేచి చూద్దాం.





# నరసరావుపేట పార్లమెంట్ బరి.. హోరాహోరీ

(ప్రభాతవార్త/ నరసరావుపేట) “పౌరుషాల గడ్డగా .. ఉద్దండుల కోటగా పేరొందిన పల్నాడు జిల్లాలో ఉన్న నరసరావుపేట పార్లమెంట్ స్థానంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు హోరాహోరీగా ఉన్నాయి. పల్నాడు జిల్లాలో ఎం.పి.లుగా పోటీచేసే వారు స్థానికేతరులు కావడం ఈ నియోజకవర్గ సాంప్రదాయానికి ఈసారి ఎన్నికలు వేదిక కావడంవిశేషం. 'పల్నాడు జిల్లాలోని నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం 2024 సార్వత్రికఎన్నికలు రసవత్తరంగా మారాయి. కేవలం పది రోజులు మాత్రమే ప్రచారాలకు అవకాశం ఉండటంతో ప్రధానపార్టీలైన వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం, జనసేన, బిజెపి, కాంగ్రెస్‌లు జోరుగా ప్రచారంలో ముందుకు వెళ్తున్నాయి. ఒకవైపు ఎండలు, వడగాలులు వీస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ప్రచారాలలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా అధికార వైఎస్సార్‌సీపీ నుండి ఎం.పి.అభ్యర్థిగా పి.అనీల్‌కుమార్ యాదవ్ పోటీలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి ఎం.పి.అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు ఆయన ప్రత్యర్థిగా నిలిచారు. రాష్ట్ర, దేశ రాజకీయాలలో నరసరావుపేట పార్లమెంట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రధాన పార్టీలతో పాటు కాంగ్రెస్‌పార్టీ నుండి జి.అలెగ్జాండర్ సుధాకర్ తన బలాన్ని చూపేందుకు ముందుకు వెళ్తున్నారు. ఇండియా కూటమి తరపున ఆయన రంగంలో దిగారు.

**ఉద్దండుల కోటలో ఆది నుండి స్థానికేతరులదే ఆధిపత్యం..**

ప్రతిష్టాత్మకమైన పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ స్థానంలో ఆది నుండి స్థానికేతరులే ఎం.పి.లుగా ఆధిపత్యం చలాయిస్తున్నారు. 2024 ఎన్నికల్లోనూ ఈ సంస్కృతి కొనసాగడంవిశేషం. అధికారవైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి నెల్లూరు జిల్లాకుచెందిన అనీల్‌కుమార్ యాదవ్, తెలుగుదేశంపార్టీ తరపున గుంటూరుకు చెందిన లావు శ్రీకృష్ణదేవరాయలు పోటీలో ఉన్నారు. 1952లో పార్ల మెంట్ నియోజకవర్గం ఏర్పడింది. తొలి ఎన్నికల్లో సి.ఆర్.చౌదరి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. అటు తర్వాత మూడు పర్యాయాలు కాంగ్రెస్, ఆరు పర్యాయాలు కాంగ్రెస్, నాలుగు పర్యాయాలు టిడిపి, ఒకసారి వైకాపా విజయం సాధించాయి. అదేవిధంగా ఏడుసార్లు రెడ్డి సామాజిక వర్గం వారు, ఐదుసార్లు కమ్మ సామాజికవర్గం వారు, మూడు సార్లు వైశ్య సామాజిక వర్గం వారు గెలుపొందారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిపై టిడిపి అభ్యర్థి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి 1607ఓట్లతో స్వల్ప మెజార్టీతో గెలిచారు. 2019లో వైకాపా అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు విజయం సాధించారు. మొత్తం మీద స్థానికేతరులే ఇక్కడ ఎం.పి.లుగా పదవులు పొందుతూ కొనసాగుతున్నారు. అదేవిధంగా ఉద్దండులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్రమంత్రులుగాఉన్న ఎన్.జనార్ధన్ రెడ్డి, కొణిజేటి రోశయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి, కాసు వెంకట కృష్ణారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, రాయపాటి సాంబశివరావు వంటి పెద్దలు ఇక్కడ ఎం.పి.లుగా విజయాలను అందుకున్నారు.

**హోరాహోరీగా 2024 సార్వత్రిక ఎన్నికలు..**

ప్రస్తుతం హోరాహోరీగా 2024 సార్వత్రిక ఎన్నికలు ఎం.పి. స్థానానికి జరుగుతున్నాయి. అధికారపార్టీ నుండి పోటీ చేస్తున్న అనీల్‌కుమార్ యాదవ్ నెల్లూరు జిల్లాకు శాసనసభ్యులు. ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితునిగా ఆయనకు పార్టీలోనూ, ప్రజల్లోనూ గుర్తింపు ఉంది. రాజకీయాలలో దూకుడుగాను, ప్రత్యర్థి పార్టీలపై, నాయకులపై బలమైన విమర్శలుచేసే దూకుడు స్వభావం ఉన్న అనీల్ కుమార్ యాదవ్ పల్నాడు జిల్లాకు రావడం జరిగింది. ఆయనకు నియోజకవర్గ పరిధిలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన 1,17000 వేల ఓట్లు, రెడ్డిసామాజికవర్గానికి చెందిన 2,15,000వేల ఓట్లతో పాటు బిసిలు, మైనార్టీలు, ప్రధానంగా ఎస్సీల ఓట్లు కలిసివస్తాయనే ధీమా వైకాపాలో ఉంది. కాగా ఆయన బలహీనతలకు సంబంధించి పల్నాడు జిల్లాలో ఓటర్లకు పెద్దగా తెలిసే అవకాశం లేదు. అదే విధంగా ప్రస్తుత ఎం.పి.గా తెలుగు దేశం పార్టీ నుండి పోటీ చేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలు పల్నాడు జిల్లాలో తన సొంత సామాజికవర్గం నుండి అత్యధికంగా మద్దతును, ఓట్లు ఆశిస్తున్నారు. తాను పల్నాడుకు కేంద్రంనుండి తెచ్చినపనులు, పథకాలు, తనకు విద్యాపరంగా ఉన్న పరిచయాలు ఓట్ల రూపంలో వస్తాయన్నారు.







# ఐపిఎల్‌లో మసకబారిన టి-20 టీమిండియా ప్లేయర్లు



## తాజా మ్యాచ్‌ల్లో 10 మంది పేలవ ప్రదర్శన

### ఎంపికైన వారి ఫెర్ఫార్మెన్స్‌పై ఆందోళన

**న్యూఢిల్లీ:** ఐసిసి టి-20 వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే టీమిండియా జట్టులో ఎంపికైన పలువురు ప్లేయర్లు తాజాగా జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లో పేలవ ప్రదర్శన చేస్తున్నారు. టి-20 మెగా టోర్నీలో పాల్గొనే టీమిండియా జట్టులో బెర్త్ కన్ఫార్మ్ అయ్యాక ఆ ప్లేయర్ల ఆటతీరు చర్చనీయాంశమైంది. టీమిండియా వరల్డ్ కప్ టీమ్‌ని ప్రకటించిన తర్వాత ఆడిన తొలి ఐపీఎల్ మ్యాచ్‌లో జట్టులోని దాదాపు 10 మంది సభ్యులు విఫలమయ్యారు. దీంతో టీమిండియా జట్టులో పాల్గొనే పలువురు ఆటగాళ్ల పెర్ఫార్మెన్స్ పట్ల క్రికెట్ అభిమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. టి-20 ప్రపంచ కప్‌కు ఒక్క ముంబయి ఇండియన్స్ జట్టు నుంచే 4 గురు ప్లేయర్లు ఎంపికయ్యారు. ప్రపంచ కప్‌లో పాల్గొనే టీమిండియా జట్టును ప్రకటించిన తదుపరి తొలిసారిగా కెప్టెన్ రోహిత్ 5 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 10 పరుగులతో స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరారు. కాగా రీసెంట్‌గా సన్ రైజర్స్‌తో మ్యాచ్‌లో రాజస్థాన్ ప్లేయర్ సంజు శాంసన్ కూడా విఫమయ్యాడు. శాంసన్ ఏకంగా డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇక ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్యా 2024 వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా తరపున కీలకమైన ఆల్ రౌండర్ బాధ్యత మోయనున్నాడు. అయితే ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పెద్దగా రాణించలేకపోతున్న పాండ్యా టి-20 టీమిండియా టీమ్‌ను ప్రకటించిన తర్వాత అయినా మెరుగ్గా ఆడతాడని క్రికెట్ అభిమానులు ఆశించారు. కానీ పాండ్యా ఆట తీరు మాత్రం మారలేదు.

లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో ఒక్క పరుగులు కూడా చేయకుండా డకౌట్ కాగా, బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 26 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక మరో ఆల్ రౌండర్ బ్యాటర్ శివమ్ దూబే కూడా తాజాగా పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఫెయిలయ్యాడు. ఈ మ్యాచ్‌లో దూబే కూడా ఒక్క పరుగు చేయకుండానే డకౌట్‌గా పెవిలియన్ చేరాడు. బౌలింగ్‌లో ఒక ఓవర్‌లో 1 వికెట్ తీసి 14 పరుగులు ఇచ్చాడు. మరో ప్లేయర్ రవీంద్ర జడేజాకూడా పెద్దగా రాణించలేదు. బ్యాటింగ్‌లో రెండంటే రెండే పరుగులే చేసి, బౌలింగ్‌లో 3 ఓవర్లలో వికెట్ తీయకుండా 22 పరుగులు ఇచ్చాడు. కాగా ప్రస్తుత ఐపీఎల్ 17వ సీజన్‌లో మంచి ప్రదర్శనతో టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వనున్న యజ్వేంద్ర చాహల్‌పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. కానీ టీ 20 వరల్డ్ కప్‌లో పాల్గొనే టీమిండియా జట్టులో స్థానం ఖరారు అయ్యాక చాహల్ ప్రదర్శనతో ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. తాజాగా సన్ రైజర్స్ హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో 4ఓవర్ల కోటా పూర్తి చేసి వికెట్ తీయకుండా ఏకంగా 62 పరుగులు ఇచ్చాడు. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌లో చాహల్ చెత్త రికార్డు. మరోవైపు పేసర్ అర్షదీప్ సింగ్ కూడా చెన్నై సూపర్ కింగ్స్‌త జరిగినమ్యాచ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. పెద్దగా పరుగుల వరద లేని మ్యాచ్‌లోనూ అర్షదీప్ 13ఎకనమీతో రన్స్ ఇచ్చుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 4 ఓవర్లలో 52 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ విధంగా టి-20 ప్రపంచ కప్ టోర్నీకి టీమిండియా తరపున ఎంపికైన 15 మందిలో దాదాపు 10 మంది ఆ మ్యాచ్‌లకు ముందే విఫలమవుతున్నారని క్రీడాభిమానులు విమర్శనాస్త్రాలు సధిస్తున్నారు.



## వరల్డ్ కప్ అమెరికా టీమ్‌లో భారత్ సంతతి

# 5 గురు ప్లేయర్లకు స్థానం

**న్యూఢిల్లీ:** టి-20 వరల్డ్ కప్-2024 టోర్నీలో పాల్గొనేందుకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (ఎఎస్ఎ) తమ జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టులోని ప్లేయర్లను యుఎస్ఎ క్రికెట్ బోర్డు శనివారం విడుదల చేసింది. అయితే ఈ జట్టులో 5 గురు ప్లేయర్లు భారత్ సంతతికి చెందిన వారు కావడం విశేషం. ఈ టీమ్‌కు మెనాంక్ పటేల్ కెప్టెన్సీ వహించనున్నాడు. తాజాగా కెనడాతో జరిగిన టి-20 సిరీస్‌లో 4-0 తేడాతో యుఎస్ఎ జట్టు విజయం సాధించింది. ఈ సిరీస్‌లో ఆటగాళ్ల ్రదర్శన ఆధారంగా టి-20 ప్రపంచ కప్ జట్టును యుఎస్ఎ క్రికెట్ బోర్డుకు చెందిన సెలక్టరు ఎంపిక చేశారు. కెనడా సిరీస్‌కు తొడ కండరాల గాయంతో దూరమైన అలీ ఖాన్‌ను కూడా ఎంపిక చేశారు. బౌలింగ్ విభాగానికి ఇతడు మంచి బలంగా ఉంటాడు. ఇతర దేశాలకు చెందిన లీగ్‌లలోనూ అద్భుత ప్రదర్శన చేసి ఆకట్టుకున్నాడు. అలాగే యుఎస్ఎ జట్టులో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ కోరీ అండర్స‌న్‌కు కూడా చోటు దక్కింది.

2014, 2016 టీ 20 ప్రపంచ కప్ జట్టులో న్యూజిలాండ్‌కు అతడు ప్రాతినిధ్యం వహించాడు. అయితే గత ఏడాది న్యూజిలాండ్ క్రికెట్ నుండి ఎన్ఓసీ తీసుకున్న అండర్స‌న్ అమెరికాకు షిఫ్ట్ అయ్యాడు. ఈ క్రమంలోనే ఇప్పుడతడికి సెలక్టర్లు ప్రపంచ కప్ జట్టులో అవకాశం కల్పించారు. ఇంకా ఈ జట్టులో భారత సంతతికి చెందిన ఐదుగురు ప్లేయర్లకు కూడా స్థానం లభించింది. కెప్టెన్ మెనాంక్ పటేల్‌తో పాటు, విసర్గ్ పటేల్, సౌరభ్ నేత్రవల్కర్, నితీస్ కుమార్, మిలింద్ కుమార్ భారత్ మూలాలు కలిగి ఉన్నవారే. అయితే ఈ జట్టులో భారత్ మాజీ అండర్-19 కెప్టెన్ ఉన్ముక్త్ చంద్‌కు మాత్రం చోటు దక్కలేదు. అమెరికా తన తొలి మ్యాచ్‌ను జూన్ 1న డల్లాస్ వేదికగా కెనడా క్రికెట్ జట్టుతో పోటీ పడనుంది. వరల్డ్ కప్ అమెరికా జట్టులో మొనాంక్ పటేల్ (కెప్టెన్), అరోన్ జోన్స్ (వైస్ కెప్టెన్), కోరీ అండర్స‌న్, ఆంద్రీస్ గౌస్, హర్మిత్ సింగ్, అలీ ఖాన్, మిలింద్ కుమార్, జెస్సీ సింగ్, నితీష్ కుమార్, నిసర్గ పటేల్, సౌరభ్ నేత్రవల్కర్, నోష్టుష్ కెంజిగ, స్టీవెన్ టేలర్, షాడ్లీ వాన్ షాల్క్ విక్, షయాన్ జహంగీర్‌లు ఉన్నారు.



## దక్షిణాఫ్రికాతో మూడు ఫార్మట్ల

# భారత్ మహిళా క్రికెట్

### షెడ్యూల్ విడుదల చేసిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది జూన్-జూలైలో భారత్ మహిళా క్రికెట్ జట్టు స్వదేశంలో దక్షిణాఫ్రికాతో మూడు ఫార్మాట్ల సిరీస్ ఆడనుంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. బెంగుళూరు, చెన్నైలో జరిగే ఆల్ ఫార్మాట్ సిరీస్‌ల కోసం భారత మహిళా జట్టు దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 16వ తేదీ నుండి జూలై 7వ తేదీ వరకూ మూడు వన్డేలు (ఓడీఐ), ఒక టెస్టు, మూడు టి-20లు ఈ రెండు జట్ల మధ్య జరగనున్నాయి. వన్డేలు, టీ 201లు బెంగుళూరులో జరుగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేసన్ (కెఎస్‌సిఏ) ఏర్పాట్లు చేయనుంది. అయితే టెస్ట్ మ్యాచ్ మాత్రం చెన్నైలో జరుగుతుంది. జూన్ 16 తేదీ నుండి చిన్నస్వామి స్టేడియంలో వన్డేలు జరుగనుండగా, జూన్ 28వ తేదీ నుండి ఎంఏ చిదంబరం స్టేడియంలో ఏకైక టెస్టు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ల కోసం రెండు జట్లు 5,7,9 తేదీల్లో టి-20ల కోసం బెంగుళూరుకు తిరిగి వస్తాయి. అలాగే సెప్టెంబరు-అక్టోబరులో బంగ్లాదేశ్‌తో ఆడబోయే మహిళల టీ 20 ప్రపంచ కప్‌కు ముందు ఆడతారు.

## యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు 22 పతకాలు



**న్యూఢిల్లీ:** ఆసియా అండర్-22 యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ బాక్సర్ల జోరు కొనసాగుతోంది. ఆస్తానా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో యువ బాక్సర్లు భారత్‌కు 22 పతకాలు ఖాయం చేయగా, ఇందులో 12 మహిళల కేటగిరి లోనివే కావడం విశేషం. వివిధ విభాగాల సెమీస్ పోటీల్లో ఏడుగురు బాక్సర్లు ఫైనల్స్‌కు దూరుకెళ్లారు. 48 కేజీల విభాగంలో బ్రిజేష్ 5-0 తేడాతో మంగోలియాకు చెందిన తాలైబెక్‌ను ఓడించాడు. అలాగే 75 కిలోల విభాగంలో రాహుల్, 92 కిలోల విభాగంలో ఆర్యన్‌లు చైనా, కిర్గిస్థాన్‌కు చెందిన ప్రత్యర్థులను మట్టి కరిపించి ఇరువురు విజయం సాధించారు. కాగా 60 కిలోల విభాగంలో సాగర్, 51 కిలోల విభాగంలో ఆర్యన్, 63.5 కిలోల విభాగంలో యశ్వర్ధన్, 71 కిలోల విభాగంలో ప్రియాన్షులు తుది పోరుకు అర్హత సాధించారు.

## వాణిజ్యం

# ఉల్లి ఎగుమతులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..

**న్యూఢిల్లీ, మే 4:** శనివారం కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై గతంలో ప్రకటించిన బ్యాన్ ఎత్తివేసింది. మహారాష్ట్రలో కీలక లోక్‌సభ ఎన్నికలు రెండవ దశ ముందు నిర్ణయం వచ్చింది. ప్రధానంగా ఈ ప్రాంతంలో ఎక్కువ రైతులు ఉల్లి సాగును చేస్తుం టారు. కేంద్రం విడుదలచేసిన నోటిఫికేషన్ ప్రకారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) ఉల్లిపాయ కనీస ఎగుమతి ధర టన్నుకు 550గా నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించినప్ప టికీ, ప్రభుత్వం బంగ్లాదేశ్, శ్రీలంక, యుఎఇ నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం పరిమిత ఎగుమతులను అనుమతించింది. తమ పంటకు మంచి ధర వస్తుందని ఎగమతులకు మోడీ ప్రభుత్వం అను మతించాలని ఉల్లి రైతులు, వ్యాపా రులు డిమాండ్ చేసిన విషయం విదితమే. ఇదే క్రమంలో శనగలు ఉత్పత్తితగ్గుదల సూచనల మధ్య దిగుమతిసుంకం నుంచి మార్చి 2025 వరకు మినహాయింపు ప్రకటించబడింది. గత నెలలో చనా ధరలు ఢిల్లీలో గత నెలలో క్వింటాల్ ధర రూ.5,700తో పోలిస్తే 10శాతం కంటే ఎక్కువ పెరిగి దాదాపు రూ.6,300కి చేరుకున్నాయి. ఇదే క్రమంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై 40శాతం సుంకాన్ని విధిస్తు న్నట్లు ప్రకటించింది.

# అదానీకి సెబి ఝులక్!



**ముంబై, మే 4:** దేశంలోనే రెండో అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీకి పెద్ద దెబ్బ తగిలింది. అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ స్పర్టర్ ఇప్పుడే కంపెనీలకు షాకిచ్చింది. ఇప్పుడు ఈ గ్రూపులోని 6 కంపెనీలకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులో స్టాక్‌మార్కెట్లో లిస్టింగ్‌కు సంబంధించిన కొన్ని షరతులను ఉల్లంఘించిన సందర్భంలో నోటీసులు అందించింది. ఈ నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో సెబి నోటీసు పంపింది. అందుకు కారణం కూడా అందులో పేర్కొన్నారు. దీనిప్రకారం కంపెనీలు సంబంధిత పార్టీ లావాదేవీల నిబంధనలను ఉల్లంఘించినట్లు చెబుతున్నారు. సంబంధిత పార్టీ లావాదేవీ అనేది గతంలో రెండు కంపెనీల మధ్య జరిగిన లావాదేవీ. రెండు కంపెనీల మధ్య ఇప్పటికే లావాదేవీ ఉంటే దానిని సంబంధిత పార్టీ లావాదేవీ అంటారు. అదానీ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు సెబి రెండు నోటీసులు పంపింది. దీంతో పాటు అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్‌జోన్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మర్, అదానీ టోటల్ గ్యాస్‌లకు నోటీసులు పంపారు. ఈ గ్రూపులోని మొత్తం 10 కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు రెండు నోటీసులు పంపారు. కంపెనీ లీగల్ కౌన్సిల్ ప్రకారం, నోటీసు కంపెనీపై పెద్ద ప్రభావం చూపదు. గ్రూప్ కంపెనీల కొన్ని లావాదేవీలపై సమాచారం ఇవ్వాలని సెబి నోటీసు కోరింది. కంపెనీల ఆర్థిక బ్యాలెన్స్ షీట్‌లో ఈ సమాచారం ప్రతిబింబించనందున ఈ నోటీసు పంపింది. ఈ విషయంలో ఇతర సమాచారం ఇవ్వడానికి కంపెనీ నిరాకరించింది. గత సంవత్సరం అమెరికన్ షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన నివేదిక గ్రామీణ సమూహంలో పెద్ద దుమారానికికారణమైంది. ఈ కేసులో అదానీ గ్రూపు కంపెనీలపై విచారణ జరపాలని సెబీని సుప్రీంకోర్టు ఆదేశించింది. సెబి ఆగస్టు నెలలో దీనిపై నివేదిక సమర్పించింది. అందులో 17 సంబంధిత పార్టీ లావాదేవీలను విచారించారు. ఇది హిండెన్‌బర్గ్ నివేదికతో సంబంధం కలిగి ఉంది.

**ముంబై, మే 4:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం ఐపిఒలకు మించిన కార్పొరేట్ ఫలితాల కోలాహలం కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీలు ఈ క్రమంలో బోనస్ డివిడెండ్ ప్రకటనతో ఇన్వెస్టర్లను లాభాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# ఫ్రీ షేర్లతో పాటు ఎన్ఎస్ఇ భారీ డివిడెండ్..



తాజాగా మార్చి త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ కంపెనీ తన ఇన్వెస్టర్లకు వరుస శుభవార్తలు ప్రకటించింది. ముందుగా పెట్టుబడిదారులకు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఒక్కోషేరుకు 4 బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించినట్లు బోర్డు ప్రకటించింది. దీనికి తోడు ఒక్కో షేరుపై అర్హత కలిగిన ఇన్వెస్టర్లకు రూ.90 ఫైనల్ డివిడెండ్ ప్రకటించింది. ఇది మార్చి. 2024తో ముగిసిన ఆర్థిక సంవత్స రానికి ప్రతి షేరు ముఖ విలువ 9వేల శాతం డివిడెండ్ అందించడాన్ని ఇన్వెస్టర్లు కోలాహలంలో నింపేసింది. అయితే డివిడెండ్ చెల్లింపు రాబోయే ఏజీఎంలో ఇన్వెస్టర్ల నుంచి అనుమతి పొందడంపై ఆధారపడి ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఎజిఎం నుంచి 30 రోజుల లోపు అర్హత కలిగిన వాటాదారులకు డివిడెండ్ చెల్లించబడుతుంది.

ఇదే క్రమంలో ఆర్థిక ఫలితాలను పరిశీలిస్తే, మార్చితో ముగిసిన నాలుగవ త్రైమాసికంలో కంపెనీ లాభం యేడాది ప్రాతిపదికన 20శాతం పెరిగి రూ.2,478 కోట్లుగా నమోదైంది. అలాగే ఈ కాలంలో స్టాక్ ఎక్ఛేంజ్ ఆదాయం 34శాతం పెరిగి రూ.4,625 కోట్లకు చేరుకుంది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయాలను పరిశీలిస్తే, ఎన్ఎస్ఇ లాభం 13శాతం పెరిగి రూ.8,306 కోట్లకు చేరుకోగా, ఆదాయం 25శాతం పెరిగి రూ.14,780 కోట్లకు చేరుకుంది. ఆర్థిక సంవత్సరంలో ఎన్ఎస్ఇ ఆదాయం యేడాదికి 25శాతం పెరిగి రూ.14,780 కోట్లకు చేరుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్, కమోడిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, స్టాంప్ డ్యూటీ, జిఎస్‌టి, సెబి ఫీజుల ద్వారా ఖజానాకు రూ.43,514 కోట్లు జమ అయినట్లు ఎన్ఎస్ఇ ప్రకటించింది.

AMFI
MUTUAL FUND KYC Aasaan Hai!
STEPS TO CHECK YOUR KYC STATUS
1 Visit any Mutual Fund's or Registrar & Transfer Agent's (RTA) Website where you have an investment.
2 Check for "KYC Status" link.
3 Enter your 10-digit PAN.
4 Your KYC Status will be displayed as 'Validated / Registered / On-Hold / Rejected'.
WHAT DOES EACH KYC STATUS IMPLY?
KYC VALIDATED
- Relax! You have to do nothing at all!
- You can do any transaction in any Mutual Fund, anytime.
KYC REGISTERED
- You can continue making transactions (like Purchases, Redemptions, Switches, SIPs, etc.) in all your existing Mutual Fund investments without any hassle.
- Only if you want to invest in a Mutual Fund where you don't have any investment already, you will have to do your KYC once again.
- You can get your KYC status changed to 'KYC Validated' by doing the KYC Update / KYC Modification process using PAN and Aadhaar from XML, Digi-locker or M-Aadhaar.
- Once your KYC status changes to Validated you can invest in any Mutual Fund of your choice without any requirement of re-KYC.
KYC ON-HOLD/REJECTED
- The KYC status on the Mutual Fund / RTA website, will show the reason for 'KYC On-Hold' / 'Rejected' status; it could be: Mobile or Email not validated / PAN is not linked with Aadhaar / Deficiency in the KYC documents, etc.
- You simply have to remediate the reason for KYC On-Hold / Rejected by following the steps given on the Mutual Fund Website. Once your KYC status changes to Registered / Validated you will be all set to start transacting, as per the KYC status.
The steps to resolve any KYC issues are easy and can be done from the comfort of your home in just a few minutes. In case of any difficulties, feel free to contact your Mutual Fund Distributor or the Mutual Fund's office / helpline (available on respective Mutual Fund's website) for further assistance.
MUTUAL FUNDS Sahi Hai
Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.